




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 04 శుక్రవారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 200

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







## యుఎస్ సుంకాలు
# భారత్‌కు మేలే

- భారత ఆర్థిక నిపుణుల అంచనా
- చైనాపై 65 శాతానికి మించి అమెరికా సుంకాలు
- భారత్‌పై అమెరికా సుంకాలు 27శాతమే
- భారత్‌కు అనుకూలంగా మారనున్న వాణిజ్య పరిస్థితులు
- ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారీ వృద్ధికి అవకాశం
- ఎలక్ట్రిక్ వాహన రంగంలో అవకాశాలు

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, అమెరికా సుంకాల భారం చైనాపై ఎక్కువగా పడుతోంది. దీనివల్ల భారతీయ ఎగుమతులకు కొత్త అవకాశాలు తెరుచుకోనున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. చైనాపై అమెరికా సుంకాలు 65% లేదా అంతకంటే ఎక్కువ ఉండగా,

# మిథున్‌కు లిక్కర్ ఉచ్చు!

- లిక్కర్ అమ్మకాల్లో అక్రమాలు జరిగాయంటూ
- సీఐడీకి విచారణకు అప్పగించిన టీడీపీ సర్కార్
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేసిన టీడీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయలు
- అరెస్టు భయంతో ముందస్తు బెయిల్ పిటిషన్
- మిథున్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు



అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం వైసీపీ పాలనలో అవినీతి – అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పలు కేసులు నమోదు చేసింది. వైసీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారు. లిక్కర్ అమ్మకాల్లో అక్రమాలు జరిగాయంటూ టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసారు. సీఐడీకి విచారణకు అప్పగించారు. పార్లమెంట్‌లోనూ ఈ అంశం పైన ఎంపీ లావు శ్రీ క్రిష్ణదేవరాయులు ప్రస్తావన చేసారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేసారు. ఈ కేసులో ఇప్పుడు ఎంపీ మిథున్ రెడ్డి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బెయిల్ పిటీషన్ డిస్మిస్ లిక్కర్ కేసులో వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసారు. పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత లిక్కర్ అమ్మకాల్లో అక్రమాలు జరిగాయింటూ గతేదాడి సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేనే అనుమానంతో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు. సీఐడీ విచారణలో ఈ పిటీషన్ల పైన దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. వైసీపీ హయాంలో మద్యం అమ్మకాల విషయంలో పలు ఆరోపణలు ఉన్నాయి. మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ నగదు చెల్లింపులు చేయకుండా నేరుగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని, మద్యం సరఫరాలోనూ అనేక అవకత వకలు జరిగాయని టీడీపీ నేతలు ఆరోపించారు.

## చెట్ల నరికివేతపై
# సుప్రీం సీరియస్

- తెలంగాణ హైకోర్టు, సీఎస్‌కు కీలక ఆదేశాలు 2
- అటవీ ప్రాంతాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌కు సుప్రీం ఆదేశం



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చెట్ల నరికివేత వ్యవహారం మరో మలుపు తిరిగింది. దేశ అత్యున్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇందులో జోక్యం చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి కీలక ఆదేశాలను జారీ చేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల అటవీ భూమిలో కొద్దిరోజులుగా చెట్ల నరికివేత విస్తృతంగా కొనసాగుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఫలితంగా అక్కడ తలదాచుకుంటోన్న వణ్యప్రాణులు, పక్షులు ఆశ్రయాన్ని కోల్పోయాయంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు
# ఏపీ రాజకీయాల్లో దుమారం

- ముస్లిం సామాజిక వర్గానికి చంద్రబాబు చేసిన మోసం చరిత్రలో నిలిచిపోతుందంటూ వైఎస్ఆర్సీపీ ఘాటు విమర్శ
- లక్షల ఎకరాల భూమిపై వక్ఫ్ బోర్డ్ తన హక్కులను కోల్పోయే పరిస్థితికి కారణమయ్యే బిల్లుకు చంద్రబాబు మద్దతు శోచనీయం
- ముస్లింల హక్కులను కాపాడటంపై చంద్రబాబుకు చిత్తశుద్ధి స్పష్టమైంది
- వైసీపీ నేతలు అంజాద్ భాష, మహమ్మద్ అబ్దుల్ హాఫీస్ ఖాన్ విమర్శ



2

అమరావతి-నవభూమిబ్యూరో

దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రవేశపెట్టారు. 12 గంటల పాటు అంటే అర్ధరాత్రి 12 వరకూ దీనిపై చర్చ సాగింది. అనంతరం ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. 232 మంది దీన్ని వ్యతిరేకించారు. వక్ఫ సవరణ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమౌతోంది. ముస్లిం సామాజిక వర్గానికి చంద్రబాబు చేసిన మోసం చరిత్రలో నిలిచిపోతుందంటూ వైఎస్ఆర్సీపీ ఘాటుగా విమర్శిస్తోంది. ముస్లిం మైనారిటీ విషయంలో చంద్రబాబుకు ఉన్న వ్యతిరేక వైఖరి ఈ బిల్లు విషయంలో మరోసారి బయపడిందంటూ మండిపడుతోంది. ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ అబ్దుల్ హాఫీస్ ఖాన్ వేర్వేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముస్లింల పట్ల తెలుగుదేశం నమ్మకద్రోహానికి పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ముస్లింల హక్కులను కాపాడటంపై చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందని అన్నారు. లక్షల ఎకరాల భూమిపై వక్ఫ్ బోర్డ్ తన హక్కులను కోల్పోయే పరిస్థితికి కారణమయ్యే ఈ బిల్లును చంద్రబాబు ఎందుకు వ్యతిరేకించలేదని నిలదీశారు. ఇంత కుట్ర జరుగుతుంటే 40 ఏళ్ళ అనుభవం ఉన్న చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ఎన్డీఏలో కీలకమైన సంఖ్యాబలం

## తెలంగాణలో పిడుగుపాటుకు
# ఇద్దరి మృతి

- పదర మండలం కూడన్‌పల్లిలో తీవ్ర విషాదం
- వ్యవసాయ పనులు చేస్తున్న ఇద్దరి మహిళలపై పిడుగుపాటు
- అక్కడికక్కడే దుర్మరణం..పలువురికి గాయాలు
- పలుచోట్ల వడగండ్ల వాన..హైదరాబాద్‌లో భారీవర్షం

2



నాగర్ కర్నూల్-నవభూమిబ్యూరో

తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. అయితే అనూహ్యంగా వచ్చిన ఈ వర్షాల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. పదర మండలం కూడన్‌పల్లి సమీపంలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మహిళలు మృతిచెందారు. మృతి చెందిన వారిని గురై ఈదమ్మ (55), సైదమ్మ (35)గా గుర్తించారు. మరికొందరికి సైతం గాయలవగా వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేరుశనగ పొలాల్లో కూలీ పనులు

## రాహుల్ జోక్యంతో
# విస్తరణలో మార్పులు

- తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై ఊహించని నిర్ణయం
- ఇద్దరి పేర్లపై రాహుల్ గాంధీ అభ్యంతరం
- అన్నకు మంత్రి పదవి ఉంటే తమ్ముడికి ఎలా ఇస్తారన్న రాహుల్
- రాజ్‌గోపాల్‌ను పార్టీలో చేర్చుకునే ముందు హామీ ఇచ్చామన్న రేవంత్
- సుదర్శన్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,శ్రీహరి,వివేక్‌లతో నాలుగు పేర్లు ఖరారు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు. విస్తరణ ఖాయమైన వేళ అనూహ్య పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి. పార్టీ అధినాయకత్వం తుది జాబితా ఖరారులో కొత్త ట్విస్ట్‌లు ఇస్తోంది. ఇప్పటికే నలుగురి పేర్లు ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. కాగా, అందులో ఇద్దరి పేర్ల పైన పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసారు. ఇదే సమయంలో ఢిల్లీలో మకాం వేసిన టీపీసీసీ నేతలు హైకమాండ్ తో విస్తరణ అంశం పైన చర్చించారు. దీంతో.. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ వేళ ఊహించని విధంగా కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. రాహుల్ సూచనలతో తెలంగాణ లో సుదీర్ఘ నిరీక్షణ తరువాత మంత్రివర్గ విస్తరణ కు పార్టీ అధినాయకత్వం ఆమోదం తెలిపింది. ఆరు స్థానాలు ఖాళీ ఉండగా.. అయిదుగురితో తొలుత భర్తీ చేయాలని నిర్ణయించింది. నలుగురి పేర్లు దాదాపు ఖరారయ్యాయి. సుదర్శనరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీహరి, వివేక్ పేర్లు ఖాయమైనట్లు ప్రచారం జరిగింది. కాగా, రాహుల్ గాంధీ ఇందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు పైన ప్రశ్నించినట్లు సమాచారం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా.. రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వటం ఏంటనేది రాహుల్ ప్రశ్న. పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన హామీల మేరకు వారిద్దరికీ మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్టీ నేతలు స్పష్టం చేసారు. తేల్చేసిన టీపీసీసీ చీఫ్ అయితే, తాము చర్చించి నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడాలని రాహుల్ పార్టీ రాష్ట్ర నేతలకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో, తాజాగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మంత్రివర్గ విస్తరణ పైన అసలు

## వంగవీటి రాధాకు
# చంద్రబాబు కీలక బాధ్యతలు



- పార్టీ మారాలా..కొత్త పార్టీ పెట్టాలా అన్న సంశయంలో రాధా
- సీఎం చంద్రబాబుతో భేటీ అయిన వంగవీటి రాధా
- కీలక బాధ్యతలు అప్పగిస్తానని చంద్రబాబు హామీ

అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో పదవుల పంపకాల పైన చర్చ సాగుతోంది. 2024 ఎన్నికల సమయంలో కూటమిలోని మూడు పార్టీల్లో పలువురికి పదవులపైన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇస్తామని చెప్పారు. చాలా మందికి ఇంకా అవకాశం దక్కదలేదు. 2019 నుంచి వంగవీటి రాధాకు హామీ అమలు కాలేదు. ఈ సమయంలో రాధా కీలక నిర్ణయానికి సిద్దమయ్యారు. దీంతో, చంద్రబాబు నుంచి పిలుపు వచ్చింది. సీఎంతో సమావేశం సమయంలో కీలక హామీ దక్కింది. చంద్రబాబుతో చర్చలు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా గతంలో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పని చేసారు. తరువాత ప్రజా రాజ్యం.. ఆ తరువాత వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల సమయంలో రాధా విజయవాడ సెంట్రల్ సీటు ఆశించారు. అందుకు నిరాకరించిన జగన్ మచిలీపట్నం ఎంపీ సీటు ఇచ్చేందుకు సిద్దం అయ్యారు. విజయవాడ సెంట్రల్ నుంచి మల్లాది విష్ణుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. కాగా, వంగవీటి రాధా పార్టీ వీడారు. టీడీపీలో చేరారు. ఆ సమయంలోనే వంగవీటికి ఎమ్మెల్సీ పదవి పైన హామీ దక్కింది. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. దీంతో.. ఎమ్మెల్సీగా అవకాశం దక్కలేదు. దీంతో, రాధా మౌనంగా ఉండిపోయారు. రాధాకు పిలుపు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కొడాలి నాని, వల్లభనేని వంశీ ఇద్దరూ తిరిగి వంగవీటి రాధాను వైసీపీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేసారు. కానీ, సఫలం కాలేదు. 2024 ఎన్నికల సమయంలో రాధా జనసేనలో చేరుతారనే ప్రచారం సాగింది. పవన్, మనోహర్ తోనూ రాధా ప్రత్యే కంగా సమావేశం అయ్యారు.

కూటమి ఖరారు కాగానే.. టీడీపీకి మద్దతుగా రాధా ప్రచారం చేసారు. 2024 లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలి విడతలోనే రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని భావించారు. ఇప్పటి వరకు పదవి దక్కలేదు. ఈ సమయంలోనే రాజకీయాల నుంచి రాధా తప్పుకుంటున్నారనే ప్రచారం సైతం పొలిటికల్ సర్కిల్స్‌లో జరిగింది. దీంతో, టీడీపీ నాయకత్వం అలర్ట్ అయింది.

## హైదరాబాద్‌లో
# భారీ వర్షం

- చెరువులను తలపిస్తున్న రోడ్లు..ఇబ్బందులు పడిన వాహన చోదకులు
- బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ,
- హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్‌బండ్ రోడ్లన్నీ జలమయం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షం కారణంగా వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## పరిటాల రవి హత్య కేసులో
# వైఎస్ జగన్ పాత్ర

- మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు
- రవి హత్యకేసులో జగన్‌ను విచారించిన సీబీఐ
- రాప్తాడులో ముఠా కక్షలను రెచ్చగొడుతున్న తోపుదుర్తి సోదరులు
- ఓబుల్ రెడ్డి,సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి లాగుతున్నారని మండిపాటు

2



అనంతపురం-నవభూమిబ్యూరో

మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. తన భర్త పరిటాల రవి హత్యలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ పాత్ర కూడా ఉందని ఆరోపణలు చేశారు. పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్‌ను కూడా విచారించిందని ఆమె గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఇప్పుడు సునీత చేసిన కామెంట్స్ రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. దివంగత నేత, మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 45 మంది హత్యకు గురయ్యారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రస్తుతం టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న

## కొత్తగా జలహారతి
# కార్పొరేషన్

2

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..!
- బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు, క్యాపిటివ్ పోర్టు సహా..!
- ఏపీలో డ్రోన్ కార్పొరేషను ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు
- ఏపీమీడియాఅక్రిడేషన్ నిబంధనలు-2025కి ఆమోదం

అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ రాజధాని అమరావతిలో ఇవాళ సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక అంశాలపై చర్చించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ భేటీ అనంతరం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో ఏపీలో డ్రోన్ కార్పొరేషను ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసేందుకు

# ఫేక్ వీడియోలు ప్రచారం.. ఆ పార్టీ నేతలపై కేసు నమోదు..

**హైదరాబాద్-నవభూమి:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి. నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్?గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలిగించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై 353 1(%ఏ), 353 1(ఏ),353(2), 192, 196(1), 61 (1)(ఛ%) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.



## హెచ్‌సీయూ భూములపై సుప్రీం స్టే.. ఆ ఫొటోగ్రాఫర్‌ను పట్టిస్తే రూ.10 లక్షలు



**హైదరాబాద్-నవభూమి:** మరోవైపు హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేత, ఇతర పనులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారితీశాయి. ఇటీవల సోషల్ మీడియాలో ఒక ఫోటో వైరల్ అయింది. ఆ ఫోటోలో జేసీబీలు భూమిని చదును చేస్తుండగా, అక్కడున్న జింకలు, నెమళ్లు భయంతో పరుగులు తీస్తున్నాయి. ఈ ఫోటోను అనేక మంది సెలబ్రిటీలు, ఇన్ఫ్లుయెన్సర్లు, సాధారణ నెటిజన్లు విస్తృతంగా షేర్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఫోటోను నమ్మడం లేదు. ఇది పూర్తిగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా ఎడిట్ చేసిన ఫోటో అని వారు వాదిస్తున్నారు. ఈ వివాదంపై కాంగ్రెస్ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. తాజాగా, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి ఈ విషయంపై ట్విట్టర్‌లో స్పందించారు. "ఇంత అద్భుతమైన ఫోటోను తీసిన వ్యక్తి ఎవరో గుర్తించి మాకు సమాచారం అందిస్తే రూ. 10 లక్షల రివార్డు ఇస్తాం" అని ఆయన ప్రకటించారు. ఈ ఫోటో నిజమైనదా లేదా ఎడిట్ చేసిందనే అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేత, ఇతర పనులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని ఈ భూముల్లో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి చెట్లు నరకవద్దని, ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను పరిశీలించిన అనంతరం సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇది చాలా తీవ్రమైన విషయం. చట్టాన్ని మీరెలా చేతుల్లోకి తీసుకుంటారు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అంతేకాకుండా, ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని కూడా ప్రతివాదిగా చేర్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో హెచ్‌సీయూ భూముల్లో జరుగుతున్న పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. ఈ పరిణామాలపై రాజకీయ పార్టీలు భిన్నంగా స్పందిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఫోటోను ఏఐ సృష్టిగా కొట్టిపారేస్తుండగా, ఇతర ప్రతిపక్షాలు మాత్రం పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పర్యావరణ వేత్తలు కూడా సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నారు. హెచ్‌సీయూ భూముల్లో పనులు నిలిచిపోవడంతో తాత్కాలికంగా ఊపిరి పీల్చుకున్నారు. మొత్తానికి హెచ్‌సీయూ భూముల్లో జరుగుతున్న పనులు, వాటికి సంబంధించిన వైరల్ ఫోటో, సుప్రీంకోర్టు స్టే వంటి పరిణామాలు రాజకీయంగానూ, పర్యావరణ పరంగానూ చర్చనీయాంశంగా మారాయి. ఈ అంశంపై ముందు ముందు ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో చూడాల్సి ఉంది.
బాంబు పెట్టా.. కలెక్టరేట్ పేల్చేస్తా.. రెచ్చిపోయిన దుండగుడు..

## బాంబు పెట్టా.. కలెక్టరేట్ పేల్చేస్తా.. రెచ్చిపోయిన దుండగుడు..




**నాగర్ కర్నూల్:నవభూమి:** దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు పెరిగిపోయాయి. గతేడాది వేల సంఖ్యలో ఇలాంటి కాల్స్, మెయిల్స్ తీవ్ర కలకలం రేపాయి. ముఖ్యంగా విమానాశ్రయాలు, విద్యాసంస్థలకు ఫేక్ బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువగా వస్తున్నాయి. ఇటీవల తెలంగాణ సచివాయాలనికి సైతం అటువంటి బాంబు బెదిరింపు కాల్సే వచ్చాయి. ఓ దుండగుడు ఫోన్ చేసి మరీ అధికారులను నేరుగా బెదిరించాడు. ఈ ఘటన సంచలనం సృష్టించగా.. పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేశారు. కాగా, తాజాగా అటువంటి ఘటనే ఒకటి నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో బాంబు పెట్టానంటూ ఓ గుర్తుతెలియని దుండగుడు మెయిల్ చేయడం తీవ్ర కలకలం రేపింది. కలెక్టరేట్‌లో బాంబు పెట్టానని, గురువారం మధ్యాహ్నం 03:30 గంటలకు దాన్ని పేల్చేస్తానని బెదిరిస్తూ మెయిల్ చేశాడు. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. కార్యాలయాన్ని మొత్తం క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబు స్క్వాడ్ బృందాలను రప్పించి అణువణువు తనిఖీ చేశారు. బాంబు ఎక్కడా కనిపించకపోవడంతో దీన్ని ఫేక్ బెదిరింపు మెయిల్‌గా అధికారులు తేల్చారు. ముప్పల లక్ష్మీనారాయణ అనే పేరుతో మెయిల్ వచ్చినట్లు కలెక్టరేట్ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ మెయిల్‌లో బెదిరింపుల సారాంశం అనంతరం అల్లాహు అక్బర్ అని రాసి ఉన్నట్లు వెల్లడించారు. ఘటనపై విచారణ జరిపి నిందితుడిని పట్టుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## పెద్దపల్లిలో ఎన్టీపీసీకి బిగ్ షాకిచ్చిన మున్సిపల్ శాఖ

**పెద్దపల్లి జిల్లా-నవభూమి:** జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఎన్టీపీసీ సంస్థకు మున్సిపల్ శాఖ భారీ జరిమానా విధించింది. ఎన్టీపీసీ టౌన్ షిప్‌లో ఆరు చోట్ల అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న ఎన్టీపీసీ యజమాన్యానికి రూ.99.28 కోట్ల జరిమానను జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ విధించారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. గత నెలలో ఎన్టీపీసీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది మున్సిపల్ శాఖ. నిర్ణీత గడువులోగా జరిమానా చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేసింది. నాలాలు, ప్రభుత్వ స్థలాల్లో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

# భద్రాద్రి రామయ్య భక్తులకు గుడ్‌న్యూస్..



**హైదరాబాద్-నవభూమి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీరామ నవమి సందర్భంగా రామయ్య కళ్యాణం ఏప్రిల్ 6న జరగనుంది. మార్చి 30నే కల్యాణోత్సవాలు ప్రారంభం కాగా.. ఏప్రిల్ 12 వరకు కన్నుల పండవుగా సాగనున్నాయి. రామయ్య కల్యాణం చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశంలోని వివిధ ప్రాంతాలు, విదేశాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. అయితే కొందరు భక్తులకు రామయ్య ఆలయానికి వెళ్లాలని ఉన్నా.. అనుకోని పనుల వల్ల సాధ్యం కాకపోవచ్చు. ఈ నేపథ్యంలో కళ్యాణానికి రాలేని భక్తుల కోసం పోస్టల్ శాఖ ఒక మంచి అవకాశం కల్పించింది. భక్తులు పోస్టాఫీసు ద్వారా తలంబ్రాలు, అక్షింతలు, ప్రసాదం పొందే ఛాన్స్ కల్పించింది. తెలంగాణ పోస్టల్ సర్కిల్, దేవాదాయ శాఖతో కలిసి ఈ సేవను అందిస్తోంది. రూ. 150 చెల్లించి ముత్యాల తలంబ్రాలను స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి తెప్పించుకోవచ్చు. భద్రాద్రిలో రాములోరి కళ్యాణం ప్రతి ఏడాది కన్నుల పండుగగా జరుగుతుంది. రాములోరి కళ్యాణంలో ఉపయోగించే అక్షింతలు, తలంబ్రాలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కొంతమంది భక్తులు భద్రాచలం వెళ్లలేకపోతున్నామని బాధపడుతుంటారు. అలాంటి వారి కోసం పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఈ అవకాశం తీసుకొచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. తెలంగాణ పోస్టల్ శాఖ ద్వారా అర్చన తలంబ్రాలు, అక్షింతలు సేవలను అందిస్తోంది. ఇందులో అక్షింతలు, తలంబ్రాలే కాకుండా ప్రసాదం కూడా పొందవచ్చు. ఈ సేవలు కావాలంటే దగ్గరలోని పోస్టాఫీసులో సంప్రదించవచ్చు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నుంచి ప్రసాదం, ముత్యాల కల్యాణ తలంబ్రాలను పోస్ట్ ద్వారా పంపిస్తారు. ముత్యాల తలంబ్రాల కోసం రూ. 150 చెల్లించాల్సి ఉంటుంది. రామయ్య కళ్యాణానికే కాకుండా పట్టాభిషేకం కార్యక్రమానికి కూడా భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక తెలంగాణ ఆర్టీసీ ద్వారా కూడా కల్యాణ తలంబ్రాలు ఇంటికే చేరవేస్తున్నారు. ఆర్టీసీ వెబ్‌సైట్‌లో బుక్ చేస్తే కార్గో పార్శిల్స్ ద్వారా ఇంటికే తలంబ్రాలు చేరవేస్తారు.

## మిర్చి రైతులకు అదిరే న్యూస్.. పెరుగుతున్న మద్దతు ధరలు..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ వంటి మార్కెట్‌లో మిర్చి వ్యాపారం గత కొన్ని వారాలుగా మంచి ఊపందుకున్నాయి. ఖమ్మంలో ముఖ్యంగా తేజా రకం మిర్చికి పెరుగుతున్న డిమాండ్ వల్ల ధరలు స్థిరంగా పెరుగుతూ వస్తున్నాయి. ప్రస్తుతం రోజువారీగా 19,000 నుంచి 20,000 క్వింటాళ్ల వరకు మిర్చి మార్కెట్లోకి వచ్చేస్తోంది. గత నెల వరకు కేవలం రూ. 11,000 నుంచి రూ. 12,000 వరకు పలికిన ధరలు.. ప్రస్తుతం గరిష్టంగా రూ. 13,500 వరకు చేరుకున్నాయి. మోడల్ ధరలు కూడా రూ. 11,500 నుంచి రూ. 12,000 మధ్య ఉన్నాయి. వరంగల్ మార్కెట్‌కి రోజుకు సుమారు 6,000 క్వింటాళ్ల మిర్చి చేరుకుంటోంది. అక్కడ కూడా ధరలు రూ. 12,000 నుంచి రూ. 13,000 మధ్య ఉన్నాయి. వండర్ హాట్ రకం మిర్చి 2,800 క్వింటాళ్లకు పైగా మార్కెట్‌కు చేరుకుంటున్న నేపథ్యంలో.. ధరలు రూ. 14,000 నుంచి రూ. 15,500 మధ్య ఉండడం గమనార్హం. అలాగే యుఎస్ 341 రకం మిర్చికి సుమారు 6,000 క్వింటాళ్ల డిమాండ్ ఉండగా.. ధరలు రూ. 12,000 వరకు పెరిగాయి. హైదరాబాద్ మలక్‌పేట్ మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో మాత్రం తక్కువ మొత్తంలోనే మిర్చి వస్తోంది. సుమారు 1,000 క్వింటాళ్లలోపు మాత్రమే మార్కెట్లోకి చేరుతోంది. గత కొన్ని నెలలుగా నిలకడగా కొనసాగిన మిర్చి ధరలు తాజాగా పెరుగుతుండటంతో రైతులకు కొంత ఊరట లభించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్, దేశీయంగా కూడా కొనుగోళ్ల పెరుగుదల కారణంగా మార్కెట్‌లో హై రేట్ నమోదు అవుతోంది. నాణ్యమైన మిర్చికి కొనుగోలు దారులు ఆసక్తి చూపిస్తుండటంతో.. క్వింటాల్‌కు సగటున రూ. 300 నుంచి రూ. 500 వరకు ధర పెరిగే అవకాశముంది. మిర్చి ధరల పెరుగుదల వెనుక ప్రధాన కారణంగా ఎగుమతులు సజావుగా సాగుతుండటమేనని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. దేశీయంగా కూడా ఆహార ప్రాసెసింగ్ కంపెనీలు అధిక మొత్తంలో మిర్చిని కొనుగోలు చేస్తుండటంతో మార్కెట్‌లో రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మిర్చి రైతులు ఈ కొత్త ధరలతో కొంత ఉపశమనం పొందుతున్నారు. పండించిన మిర్చికి తగిన ధర లభిస్తుండటంతో వచ్చే నెలల్లో కూడా మార్కెట్ ధరలు మెరుగవుతాయనే విశ్వాసం రైతుల్లో నెలకొంది. అయితే.. వచ్చే రోజుల్లో వాతావరణ పరిస్థితులు, దిగుబడి స్థాయిపై ఆధారపడి ధరలు ఎలా మారుతాయో చూడాలి. మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం.. మరికొన్ని వారాల పాటు ధరలు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశముందని చెబుతున్నారు.

# యుఎస్ సుంకాలు భారత్‌కు మేలే

(1వపేజీ తరువాయి) భారత్‌పై సుంకాలు 27% మాత్రమే ఉన్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ లభిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మార్కెట్ వర్గాల ప్రకారం... ముఖ్యంగా సాంకేతిక ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు వంటి రంగాల్లో భారత్ దూసుకుపోయే అవకాశం ఉంది. ఈ విషయంపై ఈవై ఇండియా ట్రేడ్ పాలసీ లీడర్ అగ్నేశ్వర్ సేన్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతీయ ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం చూపే రంగాలలో భారతదేశానికి పోటీతత్వం పెరిగే అవకాశం ఉంది అన్నారు. అంతేకాకుండా, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సప్లై చెయిన్ వ్యవస్థలను పునర్నిర్మించాలని, ఆసియాలోని ఎఫ్ టీఏ భాగస్వాములతో సహకరించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 10 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరాల్లో పాలసీ మద్దతు, అనుకూల పన్ను విధానం ఉంటే ఈ సంఖ్య 100 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఐసీఈఏ అంచనా వేసింది. భారత్, అమెరికా మధ్య సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరితే, భారత ఎలక్ట్రానిక్స్ వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మొహింద్రూ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తక్కువ ధర కలిగిన కార్ల విభాగంలో భారతదేశ ఎలక్ట్రిక్ వాహన రంగం అమెరికా మార్కెట్‌లో ఎక్కువ వాటాను పొందే అవకాశం ఉందని ఈవై ఇండియా పార్టనర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు. 2023లో చైనా ఆటో మొబైల్, విడిభాగాల ఎగుమతులు 17.99 బిలియన్ డాలర్లుగా ఉండగా, భారత్ ఎగుమతులు 2.1 బిలియన్ డాలర్లు మాత్రమే. ఈ వ్యత్యాసాన్ని అధిగమించడానికి ప్రభుత్వం పీఎల్ఐ పథకాన్ని మరింత మెరుగుపరచాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో చైనాకు ఎదురుదెబ్బ తగలడం, భారత్‌కు కలిసిరావడం అనేది ఆర్థికంగా ఒక ముఖ్య పరిణామం అని... దీనిని సద్వినియోగం చేసుకుంటే, భారతీయ ఎగుమతులు కొత్త శిఖరాలను అధిరోహించగలవని నిపుణులు పేర్కొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు

(1వపేజీ తరువాయి)ఉన్న చంద్రబాబు ప్రారంభంలోనే ఈ బిల్లును అడ్డుకుని ఉంటే- జేపీసీ దాకా బిల్లు వెళ్లేది కాదని చెప్పారు. ఒకవైపు రాష్ట్రంలో ముస్లింలకు మాయమాటలతో వక్ఫ్ సవరణలో వారికి ఎటువంటి అన్యాయం జరగదంటూ మోసపు హామీలు ఇచ్చారని, మరోవైపు కేంద్రంలో బిల్లుకు మద్దతు పలికారని గుర్తు చేశారు. రెండు నాలుకల దోరణితో ముస్లింలను మాయ చేయాలని చంద్రబాబు అనుకున్నారని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు ఇవ్వడం ద్వారా చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మండిపడ్డారు. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంకు సహకరించడం ద్వారా చంద్రబాబు ముస్లిం సమాజానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ముస్లింలను వాడుకుని, ఇప్పుడు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. లోక్‌సభలో టీడీపీ, జనసేల వైఖరితో ముస్లింలను వంచించారని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించి మైనారిటీలపై వారికి ఉన్న వ్యతిరేకతను మరోసారి నిరూపించుకున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ముస్లిం సమాజం వ్యతిరేకిస్తోన్న వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా చంద్రబాబు ద్రోహం చేశారని అంజాద్ భాష అన్నారు. 1995లో బీజేపీతో జతకట్టిన చంద్రబాబు, 2004లో ఓడిపోయిన తర్వాత మైనారిటీలకు క్షమాపణలు చెప్పారని, ముస్లిం వ్యతిరేక బీజేపీతో భవిష్యత్తులో కలిసేది లేదంటూ బహిరంగ సభలో చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. 2014లో అవసరం కొద్దీ అదే ముస్లిం వ్యతిరేక బీజేపీతో జతకట్టి అధికారంలోకి వచ్చి ఒక్క మైనారిటీకి కూడా మంత్రిగా అవకాశం కల్పించలేదని, రాష్ట్ర చరిత్రలో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేని ప్రభుత్వాన్ని నడిపిన చరిత్ర చంద్రబాబుదని ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎం అయ్యాక మైనారిటీలకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని అంజాద్ భాషా విమర్శించారు. మౌజన్లు, ఇమామ్‌లకు ఇవ్వాల్సిన 6 నెలల గౌరవ వేతనాలు పెండింగ్‌లో పెట్టాడని, 50 ఏళ్లు దాటిన మైనారిటీలకు పింఛన్లు, దుల్హన్ పథకం కింద పెళ్లి కుమార్తెకు రూ. లక్ష సాయం, మైనారిటీలకు రూ. 5లక్షల రుణాలు, హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ. లక్ష ఇస్తానని హామీ ఇచ్చాడని, వీటిలో ఏ ఒక్క హామీని కూడా చంద్రబాబు అమలు చేసిన పాపాన పోలేదని అన్నారు.

# పరిటాల రవి హత్య కేసుల వైఎస్ జగన్ పాత్ర

(1వపేజీ తరువాయి)వారు.. నాడు జరిగిన కారు బాంబు గురించి కూడా మాట్లాడాలని అన్నారు. తోపుదుర్తి సోదరులు ఇప్పుడు రాప్తాడులో ముఠా కక్షలను రెచ్చగొడుతున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబుల్ రెడ్డి, మద్దెలచెరువు సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి మళ్లీ లాగుతున్నారని మండిపడ్డారు. తోపుదుర్తి సోదరుల మాటలు నమ్మి వారి కుట్రలో భాగస్వామ్యం కావొద్దని కనుముక్కల ఉమ, గంగుల భానుమతికి విజ్ఞప్తి చేస్తున్నానని సునీత తెలిపారు. ఇప్పటికే ఫ్యాక్షన్ కారణంగా మన మూడు కుటుంబాలు చాలా నష్టపోయాయని వాపోయారు. అంతే కాకుండా తోపుదుర్తి సోదరులు ఏం చెప్పినా జగన్ నమ్మేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి నిజానిజాలు తెలుసుకోరా? అంటూ ఘాటుగా స్పందించారు. శుక్రవారం నాడు జగన్ పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తానంటున్నారని.. కానీ ఆయనకు శుక్రవారం కలిసొచ్చిందేమో అంటూ సెటైర్లు వేశారు. జగన్ వచ్చేటప్పుడు తన సూట్ కేసులో కాస్త ఏకకూయ బట్టలు తెచ్చుకోవాలని.. లింగమయ్య కుటుంబాన్నే కాకుండా.. వైసీపీ వల్ల నష్టపోయిన వారి కుటుంబాలను కూడా పరామర్శించాలన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో మళ్లీ ఫ్యాక్షన్ చిచ్చు పెట్టొద్దని కోరారు. మరోవైపు ఫ్యాక్షన్ రాజకీయాల నేపథ్యంలో కురుబ లింగమయ్య హత్యకు గురయ్యారు. ఈ మేరకు వారి కుటుంబాన్ని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటికే పరామర్శించారు. లింగమయ్య కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడారు.

## చెట్ల నరికివేతపై సుప్రీం సీరియస్

(1వపేజీ తరువాయి)హెచ్‌సీయూ విద్యార్థులు కొన్ని రోజులుగా నిరసన ప్రదర్శనలను నిర్వహించారు. తరగతులను బహిష్కరించారు. చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టారు. అర్ధరాత్రిపూట కూడా వారి ఆందోళన కొనసాగిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిణామాల మధ్య సుప్రీంకోర్టు రంగంలోకి దిగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 400 ఎకరాల అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేత అంశం సుప్రీంకోర్టు సమక్షానికి వచ్చింది. దీన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. మధ్యంతర నివేదికను అందజేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. గురువారం మధ్యాహ్నం 3:30 గంటలలోపు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) 400 ఎకరాల అటవీ ప్రాంతాన్ని సందర్శించాలని నివేదికను అందజేయాలని ఆదేశించింది. అలాగే తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, గచ్చిబౌలి ప్రాంతాల్లో చెట్ల నరికివేతకు అనుమతి లేదంటూ తెలంగాణ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

## రాహుల్ జోక్యంతో విస్తరణలో మార్పులు

(1వపేజీ తరువాయి)విషయం బయట పెట్టారు. మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని స్పష్టం చేసారు. రాష్ట్రం నుంచి పార్టీలోని అందరి అభిప్రాయాలు తీసుకున్నారని వెల్లడించారు. పార్టీలో వచ్చిన ఇబ్బందులు తొలిగిన తరువాత అధినాయకత్వం విస్తరణ పైన నిర్ణయం తీసుకుంటుంద ని చెప్పుకొచ్చారు. మంత్రివర్గ విస్తరణ ఇప్పుడు పూర్తిగా హైకమాండ్ పరిధిలోని అంశంగా మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రాంతాలు - సామాజిక సమీకరణాల ఆధారంగా పార్టీ నాయకత్వం విస్తరణ పైన తుది నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఇప్పటికే నలుగురు పేర్లు మంత్రులుగా ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. కాగా, రాజగోపాల్ రెడ్డి పేరు విషయంలో రాహుల్ గాంధీ ప్రస్తావనతో ఇప్పుడు ఆయనకు చివరి నిమిషంలో అవకాశం దక్కుతుందా లేదా అనేది సస్పెన్స్ గా మారుతోంది. రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ లేకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మరో ముఖ్య నేత పేరు లిస్టులో చేరే అవకాశం ఉంది. అదే విధంగా ఈ సారి విస్తరణ లో మైనార్టీ వర్గానికి ఖాయమని తెలుస్తోంది. జానారెడ్డి లేఖతో ఉమ్మడి రంగారెడ్డి - హైదరాబాద్ నేతలకు అవకాశం ఇవ్వాలని హైకమాండ్ ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. ఇద్దరు బీసీల కు అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. దీంతో, మంత్రివర్గ విస్తరణ.. బెర్తుల ఖరారు పైన పార్టీలో ఉత్కంఠ కొనసాగుతోంది.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

(1వపేజీ తరువాయి)బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి. రోడ్లపై వర్షపు నీరుతో వాహనదారులు, బాటసారులు చాలా ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలు పొంగిపోవడంతో పాటు ట్రాఫిక్‌కుఅంతరాయం ఏర్పడింది. భారీ వర్షం, ఈదురు గాలులకు నగరంలోని పలు చోట్ల చెట్లు నెలకొరిగాయి. దీంతో ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురుస్తుంది. గత కొన్ని రోజులతో ఎండలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు వర్షం ఉపశమనం కలిగించింది. సాయంత్రం 5 గంటల వరకు ఏకధాటిగా వర్షం పడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.

## కొత్తగా జలహారతి కార్పొరేషన్

(1వపేజీ తరువాయి)ఆమోదం తెలిపారు. అలాగే రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించాలని నిర్ణయించారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలోని డీఎల్ పురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో త్రీ స్టార్, ఆ పైబడిన హెూటళ్లకు బార్ లైసెన్స్ ఫీజుల కుదింపునకు కూడా ఆమోదం తెలిపింది. బార్ లైసెన్స్ ల ఫీజును రూ. 25 లక్షలకు కుదిస్తూ మరో నిర్ణయం తీసుకున్నారు. అలాగే యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్ కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటు రూ. 710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. అలాగే ఏపీ మీడియా అక్రిడేషన్ నిబంధనలు-2025కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు కూడా మంత్రులు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పన చేయబోతున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు భూ కేటాయింపులతో పాటు ఇతర నిర్ణయాలు కూడా ఈ భేటీలో తీసుకున్నారు.

## తెలంగాణలో పిడుగుపాటుకు ఇద్దరి మృతి

(1వపేజీ తరువాయి)చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్టు చెబుతున్నారు. పనికోసం వెళ్లిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో మృతుల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వీరి మరణంతో స్థానికంగా విషాదం నెలకొంది. ఇక తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు రాజధాని హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అవ్వగా.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి.

### కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు... కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. ఉద్యమ సమయంలో ఆయనపై నమోదైన రైల్ రోకో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. 011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్ రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉండగా, కేసీఆర్ పిలుపు మేరకు రైల్ రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు.



## ఉత్తరాన పెరగనున్న ఉష్ణోగ్రతలు.. దక్షిణ భారతంలో భారీ వానలు..

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓ వైపు దక్షిణ భారతంలో వడగళ్ల వానలు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరో వైపు ఉత్తర భారత్‌లో వేడి పెరుగుతూ వస్తున్నది. మధ్య మహారాష్ట్ర, దిగువ స్థాయి నుంయి కొమొరిన్ ప్రాంతం దిశగా ద్రోణి ప్రభావం కొనసాగుతున్నది. ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, కేరళ, మాహేలోని వివిధ ప్రాంతాల్లోనూ ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది.మధ్యప్రదేశ్, విదర్భ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడలోని వివిధ ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. మెరుపులు, వడగళ్లు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఒడిశా, కొంకణ్, గోవా, కోస్టల్ కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లోని మైదానాలు, గుజరాత్‌లోని పలు చోట్ల జల్లులుపడే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఉత్తరభారతంలో వేడి పెరుగుతోందని తెలిపింది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌తో సహా మొత్తం ఉత్తర భారతదేశంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా పగటి ఉష్ణోగ్రత పెరుగుతున్నాయని.. రాబోయే రెండు-మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంచనా వేసింది. రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే ఛాన్స్ ఉందని తెలిపింది. ఫలితంగా రాబోయే ఐదురోజుల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

## హెచ్ 1బీ వీసాదారులు అమెరికాను వీడొద్దు.. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ హెచ్చరికలు




**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా వీసాలు, ఇమ్మిగ్రేషన్ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. రోజురోజుకూ ఆ దేశంలో ఉన్న వలసదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీసా నిబంధనలు కఠినతరం చేయడమే కాకుండా బర్త్ రైట్ సిటిజన్‌షిప్‌ను రద్దు చేసిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికాలోని వలసదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే హెచ్ 1బీ వీసాదారులకు టెక్ దిగ్గజాలు కీలక సూచనలు చేస్తున్నాయి. అమెరికాలో ట్రంప్ కఠిన వీసా నిబంధనలు అమలు చేస్తున్న వేళ.. హెచ్1బీ వీసాదారులు అలర్ట్‌గా ఉండాలని హితవు పలికాయి.ఇమ్మిగ్రేషన్ పాలసీ విషయంలో డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనన్న గందరగోళం వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తోంది. ఈ సమయంలోనే టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ సహా పలు సంస్థలు హెచ్ 1బీ వీసాదారులను అలర్ట్ చేసినట్లు ఇంటర్నేషనల్ మీడియా వెల్లడిస్తోంది. హెచ్ 1బీ వీసాదారులు అమెరికాను వీడొద్దని హితవు పలికాయి. హెచ్ 1బీ వీసాదారులు ఒకసారి అమెరికా వీడి వెళ్తే.. మళ్లీ తిరిగి వెనక్కి రావడానికి అనుమతి ఉంటుందో లేదోననే ఆందోళనల మధ్య ఈ హెచ్చరికలు చేశాయి.ప్రస్తుతం నెలకొన్న భయాల నేపథ్యంలో భారత పర్యటనను కొన్నిరోజులు వాయిదా వేసుకున్నట్లు అమెరికాలో నివసిస్తున్న ఇద్దరు భారతీయులు ఇటీవల మీడియాకు చెప్పడం అక్కడి పరిస్థితి ఎలా ఉందో చెబుతోంది. మరోవైపు.. అమెరికాలో బర్త్ రైట్ సిటిజన్‌షిప్‌ను రద్దు చేయాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపైనా ఒక భారత ఉద్యోగి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే.. భవిష్యత్‌లో అమెరికాలో పుట్టే పిల్లలకు ఏ దేశం పౌరసత్వం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా పౌరులు కాని వారు ఆ దేశంలో చట్టవిరుద్ధంగా ఉంటున్నారనే భావన ఉందని ఇంకొకరు వెల్లడించారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్న వేళ.. ఎక్కడికి వెళ్లినా పాస్‌పోర్ట్, వీసా సహా సంబంధిత పత్రాలను తమ వెంట తీసుకెళ్తున్నట్లు మరికొందరు పేర్కొన్నారు.

హెచ్-1బీ, ఎఫ్-1, గ్రీన్‌కార్డు కలిగిన భారతీయులు తమ ప్రయాణాల్లో అలర్ట్‌గా ఉండాలని.. ఇటీవల అమెరికా వలస విభాగం అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. అమెరికాకు వచ్చేటపుడు, బయటికి వెళ్లేటపుడు తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని.. అందుకు ఓపిగ్గా ఉండాలని సూచించారు. విదేశాల్లో ఎక్కువ కాలం ఉండి అమెరికాకు తిరిగి వచ్చే వలసదారులు కస్టమ్స్, బోర్డర్ అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వలసదారులంతా తమ స్వదేశీ పాస్‌పోర్టుతో పాటు సంబంధిత పత్రాలన్నీ ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు. గ్రీన్‌కార్డు, వీసా, రీఎంట్రీ పర్మిట్, ఎంప్లాయ్‌మెంట్ వెరిఫికేషన్ లెటర్, ఫెడరల్ ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులు, పే స్లిప్‌లు సరిగ్గా ఉన్నయో లేవో చూసుకోవాలని హితవు పలికారు. ఇక స్టూడెంట్స్ అయితే కాలేజీ, యూనివర్సిటీ ఇచ్చిన అనుమతి పత్రంతోపాటు, యూఎస్ బ్యాంకు అకౌంట్ వివరాలు చూపించాలని పేర్కొన్నారు.

## తుర్కియేలో చిక్కుకుపోయిన 200 మంది భారతీయులు.. 20 గంటలుగా నరకం



**న్యూఢిల్లీ-నవభూమి:** లండన్ నుంచి ముంబయి వెళ్తున్న ఓ విమానాన్ని అత్యసవరంగా మధ్యలోనే ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఓ ప్రయాణికుడికి ఆరోగ్య సమస్యలు రాగా తుర్కియేలోని ఓ మారుమూల ప్రాంతంలో విమానాన్ని ల్యాండ్ చేశారు. అయితే అందులో 200 మందికి పైగా భారతీయులు ఉండగా వారంతా అక్కడే చిక్కుకుపోయారు. బుదవారం రోజు రాత్రి ఈ ఘటన చోటు చేసుకోగా.. ఇప్పటికీ వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు సదరు విమానయాన సంస్థ చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రయాణికులంతా 20 గంటలుగా అక్కడే నరకం చూస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.లండన్ నుంచి ముంబయికి రావాల్సిన ఓ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. దీంతో తుర్కియేలోని ఓ మారుమూల ప్రాంతంలో పైలెట్లు విమానాన్ని దింపారు. బుధవారం రోజు రాత్రి ఈ ఘటన చోటు చేసుకోగా.. 200 మందికి పైగా భారతీయ ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. మారుమూల ప్రాంతం కావడంతో ఎలాంటి సౌకర్యాలు లేవని.. ఇప్పటికే తాము అక్కడ దిగి 20 గంటలు అవుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే విమానయాన సంస్థ స్పందించి తమను గమ్యస్థానాలకు చేర్చాలని కోరుతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.లండన్ నుంచి వర్జిన్ అట్లాంటిక్ విమానం ముంబయికి బయలు దేరింది. మార్గమధ్యంలో తుర్కియే వరకు రాగానే అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. మెడికల్ ఎమర్జెన్సీ వల్లే తుర్కియేలోని మారుమూల ప్రాంతంలో ఉన్న దియార్‌బకిర్ విమానాశ్రయంలో ల్యాండ్ చేసినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. అయితే విమానం ల్యాండ్ అయ్యే సమయంలో సాంకేతిక సమస్య తలెత్తిందని విమాన సిబ్బంది తమతో చెప్పినట్లు ప్రయాణికులు వెల్లడించారు.సాంకేతిక సమస్య పరిష్కారం కాకపోవడంతో బుధవారం రాత్రి నుంచి అంటే దాదాపు 20 గంటలుగా ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. సదరు విమానంలో 200 మందికిపైగా భారతీయ ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రయాణికుల సంఖ్యపై, వారు ఎప్పుడు అక్కడి నుంచి బయల్దేరుతారు అనే దానిపై అధికారుల్లోనూ సరైన సమాచారం లేదు. విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్య పరిష్కారం అయ్యాక అక్కడి నుంచి బయల్దేరే అవకాశాలు ఉన్నాయి. అది ఎప్పుడు పరిష్కారమవుతుందనే దానిపై స్పష్టత లేదు.మరో విమానం ఏర్పాటు చేసి ప్రయాణికులను తరలించే ఏర్పాట్లపై సదరు విమానయాన సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే ప్రయాణికులకు సౌకర్యాలు లేకపోవడంతో పాటు, విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు కూడా కావాల్సిన సాంకేతికపరమైన సౌకర్యాలు ఆ విమానాశ్రయంలో లేవని ఓ ప్రయాణికుడు వెల్లడించారు. సాధ్యమైనంత వేగంగా సమస్యను పరిష్కరించి లేదా ఇతర ఏర్పాట్లు చేసి తమను తరలించాలని కోరుతున్నారు. తుర్కియే దియార్‌బకిర్ ఎయిర్‌పోర్టులో మిలిటరీ బేస్ కావడంతో కనీసం బయటకు కూడా వెళ్లనివ్వడం లేదని వాపోతున్నారు.

## 50 ఏళ్ల వయసులో 14వ బిడ్డకు జన్మనిచ్చిన మహిళ.. క్రికెట్ టీమ్‌ను దాటేసిన ఫ్యామిలీ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** మారుతున్న జీవన విధానంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎక్కువ మంది ఎదుర్కొంటున్న సమస్య సంతానలేమి. పెళ్లి అయిన ఎన్ని ఏళ్లు అయినా చాలా మంది జంటలు పిల్లలు పుట్టడం లేదని మనోవేదనకు గురవుతున్నారు. పిల్లలు పుట్టాలని.. తిరగని ఆస్పత్రి, ఎక్కని కొండ, మొక్కని దేవుడు లేకుండా ఉన్న అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఫెర్టిలిటీ సెంటర్లు పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్నాయి. పిల్లలు లేని వారికి పిల్లలు పుట్టేలా చేస్తామని.. లక్షలకు లక్షలు వసూలు చేస్తూనే ఉన్నారు.ఇక బాబాలు, మంత్రాలు, యంత్రాలు అంటూ కొందరు అటు వైపు కూడా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. పిల్లలు పుట్టని వారు.. ఇక ఈ జీవితానికి ఇంతే అనుకుంటూ సర్దుకుని జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితుల మధ్య ఓ మహిళ మాత్రం ఏకంగా 14 మంది పిల్లలకు తల్లి అయింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ తాజాగా తన 14వ బిడ్డకు జన్మనిచ్చింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాకు చెందిన 50 ఏళ్ల గుడియా అనే మహిళకు ఇటీవల 14వ బిడ్డగా ఒక ఆడపిల్ల జన్మినిచ్చింది. ఆమె భర్త పేరు ఇమాముద్దీన్. గుడియ, ఇమాముద్దీన్ జంటకు ఇప్పటివరకు ఆమెకు 13 మంది పిల్లలు ఉండగా.. 14వ సంతానంగా ఆడ శిశువు పుట్టడంతో ఆ ఇంట ఆనందం ఉప్పొంగింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగానే ఉన్నారు. ఇప్పుడు గుడియా వయసు 50 ఏళ్లు కాగా.. ఆమె పెద్ద బిడ్డ వయసు 22 ఏళ్లు. ఇటీవల గుడియాకు 9 నెలలు నిండక ముందే పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే అంబులెన్స్‌లో స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి చేరుకునే లోపే గుడియాకు ప్రసవం జరిగి ఆడపిల్ల పుట్టింది.తాజాగా గుడియా తనకు పుట్టిన 14వ బిడ్డతో కలిసి ఉన్న ఫోటో, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటో, వీడియోల్లో గుడియా పక్కన ఆమె పెద్ద బిడ్డ కూర్చుని ఉండటం గమనార్హం. అయితే గుడియా మాత్రం తనకు మొత్తం 9 మంది పిల్లలు మాత్రమే ఉన్నారని తెలిపింది. నలుగురు అబ్బాయిలు.. ఐదుగురు అమ్మాయిలు మాత్రమే తనకు పుట్టారని చెప్పింది. అందులో ముగ్గురు చనిపోయారని స్థానిక మీడియాకు వెల్లడించింది. తనకు 14 మంది పిల్లలు ఉన్నారని ఎవరు చెప్పారని.. అది అంతా అబద్ధమని గుడియా కొట్టిపారేశారు.కానీ గుడియాకు ఇటీవల 14వ బిడ్డ పుట్టిందని.. ఇంతకు ముందు 13 మంది పిల్లలు ఉన్నారని.. ఆ ప్రభుత్వ ఆస్పత్రి అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యం క్షేమంగా ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు.

## నటి రన్యారావు పెళ్లి పెటాకులు విడాకుల కోసం కోర్టుకెక్కిన భర్త జతిన్, 4 నెలలకే..!





**బెంగళూరు - నవభూమి:** కర్ణాటకతోపాటు దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారిన కన్నడ నటి రన్యారావు బంగారం అక్రమ రవాణా వ్యవహారంలో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. రన్యారావుకు పెద్ద పెద్ద వారితో సంబంధాలు ఉన్నాయని.. ఆమె వెనుక వాళ్లు ఉండి ఈ గోల్డ్ స్మగ్లింగ్ బిజినెస్ నడిపించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో రన్యారావు ఇంకా కస్టడీలోనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఆమెకు మరో ఎదురుదెబ్బ తగిలింది. కొన్ని నెలల క్రితమే రన్యారావుకు పెళ్లి కాగా.. తాజాగా ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసు బయటికి రావడంతో ఆమె భర్త జతిన్ హుక్కేరీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పెళ్లి బంధాన్ని తెగదెంపులు చేసుకునేందుకు సిద్ధమైన జతిన్ హుక్కేరీ.. విడాకుల కోసం అప్లై చేశాడు. రన్యారావు-జతిన్ హుక్కేరీకి 4 నెలల క్రితమే వివాహం అయింది. అయితే ఆమె ఏ రోజు కూడా తనతో సంసారం చేయలేదని.. వ్యాపారాలు పేరుతో తరచూ విదేశాలకు వెళ్తూ ఉండేదని.. డీఆర్ఐ అధికారుల ముందు జతిన్ హుక్కేరీ వాపోయినట్లు వార్తలు వినిపించాయి. తనతో ఒక్క నెల కూడా సరిగ్గా లేదని ఇటీవల విచారణ సందర్భంగా పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలోనే రన్యారావుతో విడాకులు తీసుకోవాలని కోర్టును కోరనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం జతిన్ హుక్కేరీ లాయర్‌ను కలిసినట్లు తెలిపాడు.

2024 అక్టోబర్ 6వ తేదీన రెస్టారెంట్‌లో రన్యారావు-జతిన్ కలిశారు. అదే నెల 23వ తేదీన నిశ్చితార్థం జరగ్గా.. నవంబర్ 27వ తేదీన పెళ్లి చేసుకున్నారు. ఈ పెళ్లికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు హోంశాఖ మంత్రి జి.పరమేశ్వర సహా చాలా మంది సెలబ్రిటీలు హాజరై ఖరీదైన గిఫ్ట్‌లు అందించారు. ఆ తర్వాత ఖరీదైన ఫ్లాట్‌లో కొత్త ప్రయాణం ప్రారంభించారు. అదే నెలలో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. తరచూ వ్యాపారాలు అంటూ దుబాయ్ వెళ్తుండేదని.. చెప్పినా వినకపోవడంతో రన్యారావుకు జతిన్ హుక్కేరీ దూరంగా ఉంటున్నట్లు పోలీసులకు తెలిపాడు. ఇటీవల డీఆర్ఐ అధికారుల విచారణలో బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో తన ప్రమేయం లేదని జతిన్ హుక్కేరీ వెల్లడించాడు.

మార్చి 3వ తేదీన కర్ణాటక రాజధాని బెంగళూరులోని కెంపెగౌడ ఎయిర్‌పోర్టులో దుబాయ్ నుంచి రూ.12 కోట్ల బంగారాన్ని తీసుకువస్తూ రన్యారావు డీఆర్ఐ అధికారులకు పట్టుబడింది. తన ఫ్రెండ్ తరుణ్ రాజుతో కలిసి ఆమె ఈ గోల్డ్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం ఆమె నివాసాన్ని తనిఖీ చేయగా రూ.3 కోట్ల విలువైన ఆభరణాలు, నగదు లభించాయి. ఇక ఇదే కేసులో రన్యారావు తండ్రి, ఐపీఎస్ అధికారి రామచంద్రరావును కర్ణాటక ప్రభుత్వం విధుల నుంచి తప్పించింది. తన తండ్రి పేరు చెప్పుకుని రన్యారావు ఎయిర్‌పోర్టులో వీఐపీ ప్రొటోకాల్ ఉపయోగించుకున్నట్లు అధికారులు తేల్చారు.

## రాజ్యసభలో పుష్ప సీన్.. మల్లికార్జున ఖర్గే నోటి నుంచి అల్లు అర్జున్ డైలాగ్



**న్యూఢిల్లీ-నవభూమి:** సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన పుష్ప, పుష్ప 2 సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్‌లో హిట్ అయ్యాయో మనందరికీ తెలిసిందే. ఈ రెండు సినిమాల్లో అల్లు అర్జున్ తన యాక్టింగ్‌తో పాన్ ఇండియా హీరో అయిపోయారు. ఇక పుష్ప సినిమాల్లోని డైలాగ్‌లు ఇప్పటికీ వినిపిస్తూనే ఉన్నాయి. క్రికెట్, రాజకీయాలు, యాడ్స్ అని తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడే.. ఎప్పుడు పడితే అప్పుడే పుష్ప డైలాగ్‌లు వాడేస్తున్నారు. అయితే తాజాగా ఏకంగా రాజ్యసభలోనే పుష్ప డైలాగ్ వినిపించడం మరోసారి ఆ సినిమా క్రేజ్‌ను వెల్లడించింది. అది కూడా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే ఈ పుష్ప డైలాగ్‌తో అధికార పార్టీ ఎంపీకి కౌంటర్ ఇవ్వడం సభలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ తనపై చేసిన విమర్శలకు దీటుగా స్పందించిన మల్లికార్జున ఖర్గే సినిమాటిక్ స్టైల్‌లో గట్టిగా కౌంటర్ ఇచ్చారు. గురువారం రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే.. వక్ఫ్ భూమిని కబ్జా చేశారంటూ అనురాగ్ ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తీవ్ర స్థాయిలో మండిపడిన మల్లికార్జున ఖర్గే.. తనపై అసత్య ఆరోపణలు చేసినందుకు అనురాగ్ ఠాకూర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా తనపై చేసే దాడులకు తాను ఎప్పుడూ బెదిరిపోనని చెబుతూ.. పుష్ప సినిమాలోని తగ్గేదేలే అనే డైలాగ్ చెప్పడంతో సభలోని కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

వక్ఫ్ సవరణ బిల్లును బుధవారం లోక్‌సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. దీనిపై జరిగిన చర్చ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ.. మల్లికార్జున ఖర్గేపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు బాధ్యతారహితంగా ఉపయోగిస్తు న్నాయని ఆరోపణలు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా వక్ఫ్ భూములను కబ్జా చేశారంటూ మల్లికార్జున ఖర్గేపై ఆరోపణలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు.ఈ నేపథ్యంలో గురువారం రాజ్యసభలో జీరో అవర్‌లో ఈ విషయాన్ని మల్లికార్జున ఖర్గే లేవనెత్తారు. తనపై అనురాగ్ ఠాకూర్ బుధవారం అసత్య, నిరాధార ఆరోపణలు చేశారని.. తమ పార్టీ ఎంపీలు ఆయన వ్యాఖ్యలను ప్రశ్నించడంతో వెంటనే ఆయన ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. అయితే జరగాల్సిన నష్టం అంతా అప్పటికే జరిగిపోయిందని తెలిపారు. సోషల్ మీడియా, మీడియాల్లో బీజేపీ ఎంపీ చేసిన ఆరోపణలే వైరల్ అవుతున్నాయని వెల్లడించారు. అందుకే తాను అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలను ఖండించాల్సి వస్తోందని తెలిపారు. బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలకు గానూ సభాపక్ష నేత క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఖర్గే డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఖర్గే తీవ్ర భావోద్వేగంతో ప్రసంగించారు. తన జీవితం తెరిచిన పుస్తకమని.. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని.. అయినప్పటికీ ప్రజా జీవితంలో తలెత్తుకుని నిలబడినట్లు చెప్పారు. అలాంటి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను అనురాగ్ ఠాకూర్ నిరూపించగలరా అని ప్రశ్నించారు. ఒకవేళ తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే.. తాను రాజీనామా చేస్తానని.. లేదంటే ఆయనకు పార్లమెంట్‌లో ఉండే అర్హత లేదని.. రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టారు. ఇలాంటి రాజకీయ దాడులతో బీజేపీ నేతలు తనను భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. గుర్తుంచుకోండి.. తాను ఎవరికీ భయపడనని.. తలొగ్గనని ఖర్గే తేల్చి చెప్పారు.

## జస్టిస్ వర్మ నోట్ల కట్టల వివాదం.. జడ్జీల ఆస్తులపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక బంగ్లాలో కరెన్సీ కట్టలు బయటపడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులపై సర్వోన్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. న్యాయమూర్తుల తన ఆస్తుల వివరాలను వెల్లడించాలని, కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో వీటిని పొందుపరచాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమావేశంలో చీఫ్ జస్టిస్ చేసిన ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం న్యాయమూర్తులు పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాన న్యాయమూర్తికి తమ ఆస్తుల వివరాలను అందజేయాల్సి ఉంటుంది.

అయితే, బహిరంగంగా వెల్లడించడం తప్పనిసరి కాదు. సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికే న్యాయమూర్తుల ఆస్తుల వివరాలకు సంబంధించిన విభాగం ఉంది, కానీ ఇటీవలి కాలంలో ఈ విభాగం అప్‌డేట్ చేయడం లేదు. జస్టిస్ యశ్వంత్ వర్మ వివాదం తర్వాత న్యాయవ్యవస్థ సమగ్రతపై అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో సుప్రీంకోర్టు నిర్ణయం వెలువడటం గమనార్హం. నోట్ల కట్టల వ్యవహారం బయటకు వచ్చిన తర్వాత.. ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మను బదిలీచేసిన సుప్రీంకోర్టు.. ఆయనకు ఎటువంటి కేసుల విచారణ అప్పగించొద్దని ఆదేశించింది.జస్టిస్ వర్మను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీచేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం గతవారం ఆమోదం తెలిపింది. జస్టిస్ వర్మ అధికారిక బంగ్లాలో మార్చి 14న హోలీ రోజు అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. అక్కడ స్టోర్‌రూమ్‌లో సగం కాలిన నోట్లకట్టలను అగ్నిమాపక సిబ్బంది గుర్తించారు. దీనికి సంబంధించిన వీడియో వెలుగులోకి రావడంతో తీవ్ర దుమారం రేగింది. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. దీనిపై నివేదిక ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టును ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ్ ఇచ్చిన నివేదికను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచిన సుప్రీంకోర్టు.. జస్టిస్ వర్మ నివాసంలోని కాలిన నోట్ల కట్టల వీడియోలు, ఫోటోలు కూడా అందులో పెట్టింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే సుప్రీం కొలీజియం నియమించిన త్రిసభ్య కమిటీ అంతర్గత విచారణ కొనసాగుతోంది.కాగా, న్యాయవ్యవస్థ పారదర్శకంగా ఉండాలని కోరుకుంటోన్న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా.... కొలీజియంలోని న్యాయమూర్తులతో సంప్రదించిన అనంతరం జస్టిస్ వర్మ వివాదంపై ఢిల్లీ హైకోర్టు సీజే అందించిన నివేదికను వెబ్‌సైట్‌లో ఉంచినట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. పారదర్శకతతో పాటు తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా ఉండేందుకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడానికి అంగీకరించారని తెలిపాయి.

## చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం: సీఎం స్టాలిన్



**చెన్నై-నవభూమి:** జర్మన్ తత్వవేత్త, సోషలిస్టు నేత కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్టించనున్నట్లు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. ఇవాళ రాష్ట్ర అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. కార్ల్ మార్క్స్ కాలంలోనే లేబర్ ఉద్యమం ఓ శతాబ్దం పాటు సాగింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు పీకే మూకియా థేవర్ స్మారక భవనాన్ని మధురై జిల్లాలో నిర్మించనున్నట్లు సీఎం స్టాలిన్ చెప్పారు.అసెంబ్లీలో రూల్ 110 కింద సుమోటో ప్రకటన చేశారు. ప్రపంచ నేత కార్ల్ మార్క్స్‌కు ద్రవిడ మోడల్ ప్రభుత్వం నివాళి అర్పించనున్నట్లు తెలిపారు. మార్క్స్ ఓ విజనరీ నేత అని, ఉద్యమకారుడని, కమ్యూనిజం ఫిలాసఫీని రూపొందించారని, ప్రపంచ కార్మికులను ఏకం చేశారని ఆయన అన్నారు.

## సహజీవనం చేస్తున్న వ్యక్తిని కిడ్నాప్ చేసి.. డబ్బులు డిమాండ్ చేసిన మహిళ




**న్యూఢిల్లీ-నవభూమి:** భువనేశ్వర్: సహజీవనం చేస్తున్న వ్యక్తిని కొందరితో కలిసి మహిళ కిడ్నాప్ చేసింది. అతడి కుటుంబానికి ఫోన్ చేసి పది లక్షలు డిమాండ్ చేసింది. ఆ వ్యక్తి కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆ మహిళతోపాటు మరో నలుగురిని అరెస్ట్ చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఈ సంఘటన జరిగింది. 28 ఏళ్ల సోమనాథ్ స్వైన్, 23 ఏళ్ల ప్రాప్తి శర్మ గత మూడేళ్లుగా జర్పాడాలో సహజీవనం చేస్తున్నారు. అయితే ఆమెకు మరో వ్యక్తితో సంబంధం ఉందన్న అనుమానంతో మార్చి 30న వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ సందర్భంగా ప్రాప్తిని సోమనాథ్ కొట్టాడు. ఈ నేపథ్యంలో ఆమె తన అక్కకు ఈ విషయం చెప్పి విలపించింది.కాగా, ప్రాప్తి అక్క ఈ సంగతిని తన ప్రియుడు ఆకాష్‌కు చెప్పింది. దీంతో తన అనుచరులైన ముగ్గురితో కలిసి రెండు కార్లలో సోమనాథ్ ఇంటికి చేరుకున్నారు. అతడ్ని కిడ్నాప్ చేసి ఒక హోటల్‌లో బంధించారు. సోమనాథ్ సోదరికి ఫోన్ చేసి పది లక్షలు డిమాండ్ చేశారు. ఆందోళన చెందిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోదరుడితో సహజీవనం చేస్తున్న ప్రాప్తిపై ఆమె అనుమానం వ్యక్తం చేసింది.మరోవైపు కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ ఫోన్ కాల్స్ ఆధారంగా ఆరు గంటల్లో నిందితులను ట్రేస్ చేశారు. వారి చెర నుంచి సోమనాథ్‌ను విడిపించారు. ప్రాప్తి, మరో నలుగురిని అరెస్ట్ చేశారు. కిడ్నాప్ కోసం వినియోగించిన రెండు కార్లు, 8 మొబైల్ ఫోన్లు, కత్ర వంటివి వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## జిబ్లీ ఫొటోను ఎలా చేయాలో నేర్చుకోవాలి: ఆనంద్ మహీంద్రా



**న్యూఢిల్లీ-నవభూమి:** సాంకేతికంగా ఏదైనా కొత్తది వచ్చిందంటే చాలు నెటిజన్లు దాన్ని అంత ఈజీగా వదలరు కద.. మొన్నటి వరకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫొటోలను సృష్టించి వైరల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు జిబ్లీ వంతు వచ్చింది. ప్రస్తుతం ఏ సోషల్ మీడియా ఖాతా ఓపెన్ చేసినా జిబ్లీ స్టైల్ ఇమేజ్‌లే దర్శనమిస్తున్నాయి.చాట్‌జీపీటీలో ఇటీవలే అందుబాటులోకి తీసుకొచ్చిన ఇమేజ్ జెనరేటర్ 'జీబ్లీ' స్టూడియో. దీనికి ప్రపంచవ్యాప్తంగా అనూహ్యమైన ఆదరణ లభిస్తున్నది. దీంతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్.. ఇలా దేంట్లో చూసినా జిబ్లీ ఫొటోలే కనిపిస్తున్నాయి. యూజర్లు తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, ఇతరుల ఏఐ జనరేటెడ్ చిత్రాలతో సామాజిక మాధ్యమాలను నింపేస్తున్నారు. తాజాగా ఓ నెటిజన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా ఫొటోను జిబ్లీ స్టైల్‌లో సృష్టించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అందులో మహీంద్రా ఓ బైక్‌పై వెళ్తున్నట్లు సృష్టించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ పోస్ట్‌పై ఆనంద్ మహీంద్రా స్పందించారు. ఆ ఫొటోను షేర్ చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఎలా చేయాలో నేర్చుకోవాలి అంటూ ఫొటోకు క్యాప్షన్ రాసుకొచ్చారు. ఆ ఫొటోపై మీరూ ఓ లుక్కేయండి.ఎడారి వేడి గాలిని సూచించే లిబియన్ అరబిక్ పదం నుంచి జిబ్లీ అనే పదం వచ్చింది. జపనీస్ యానిమేషన్ స్టూడియో జిబ్లీని 1985లో హయావో మియాజకి, ఇసావో టకహట, తోషియో సుజుకి స్థాపించారు. చేతితో గీచే యానిమేషన్, సంక్లిష్టమైన బ్యాక్‌గ్రౌండ్స్, భావోద్వేగపూరితమైన కథనాలకు ఈ స్టూడియో ప్రసిద్ధి పొందింది. ఈ యానిమేషన్ చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఫాలోయింగ్ ఉంది. ఈ ఫీచర్ వల్ల యూజర్లు తమ సృజనాత్మకతతో సృష్టించే కంటెంట్ ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలను ముంచెత్తుతున్నది.ఇక దీని ట్రెండ్ విపరీతంగా కొనసాగుతుండటంతో ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్.. నెటిజన్లకు కీలక విజ్ఞప్తి చేశారు. దయచేసి దీని వాడకాన్ని తగ్గించుకోవాలని నెటిజన్లను ఆయన కోరారు. యూజర్లు అత్యధికంగా జిబ్లీని వాడుతుండటంతో తమ కంపెనీ వనరులు ప్రభావితమవుతు న్నాయని చెప్పారు. జీపీయూలు కరిగిపోతున్నాయన్నారు. ఈ ఫీచర్‌కు తాత్కాలికంగా స్పీడ్ లిమిట్స్ పెడుతున్నట్లు తెలిపారు. 'జిబ్లీ వినియోగం చాలా ఎక్కువగా ఉంది. ఈ విషయంలో యూజర్లు కాస్త కూల్‌గా ఉంటే బాగుంటుంది. మా

## గుడ్ న్యూస్.. ఈపీఎఫ్ విత్‌డ్రా మరింత సులువు.. ఎలాగంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉద్యోగ భవిష్య నిధి సంస్థ ఆన్‌లైన్‌లో నగదు ఉపసంహరణను మరింత సులభతరం చేసింది. ఇకపై ఆన్‌లైన్‌లో నగదు విత్‌డ్రా చేసుకోవాలంటే.. క్యాన్సిల్ చేసిన చెక్కు అప్‌లోడ్ చేసే అవసరం లేదని స్పష్టం చేసింది. అలాగే బ్యాంక్ అకౌంట్‌ను యజమానులు ధృవీకరించాల్సిన అవసరం కూడా లేదంది. ఈ ఫాస్ట్ ట్రాక్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియ వల్ల దేశంలో ఎనిమిది కోట్ల మందికి ప్రయోజనం కలుగుతోందని తెలిపింది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది.ప్రస్తుతం ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతాలో నగదు తీసుకోవాలంటే.. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలంటే యూఏఎన్ లేదా పీఎఫ్ నంబర్‌తో లింక్ అయిన బ్యాంక్ పాస్ బుక్‌కు సంబంధించిన చెక్కు ఫొటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంది.అనంతరం దరఖాస్తుదారుడు బ్యాంక్ ఖాతా వివరాలను యజమాన్యం ధృవీకరించాల్సి ఉంది. ఈ తతంగం మొత్తం పూర్తయితేనే కానీ.. ఆ తర్వాత దరఖాస్తుదారుడుకి నగదు చేతికి అందదు. ఈ అవసరాన్ని ఈపీఎఫ్‌వో తొలగించినట్లు కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియ వేగవంతం చేయడంతోపాటు క్లెయిమ్ తిరస్కరణలను తగ్గించేందుకు ఇది సహాయ పడుతోందని కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కేవైసీ అప్ డేట్ చేసిన వారికి ఈ నిబంధనను పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఇది వరకే తొలగించిన సంగతి తెలిసిందే.2024, మే 28న పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఈ మార్పుల వల్ల ఇప్పటికే 1.7 కోట్ల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరిందని కార్మిక శాఖ తెలిపింది. ఇది విజయవంతం కావడంతో.. దీనిని సభ్యులందరికి ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది.



## ధనిక రాష్ట్రంలో 84శాతం పేదలా?

తెలంగాణ ధనిక రాష్ట్రమని, తలసరి ఆదాయం లెక్కన దేశంలో మొదటిస్థానంలో ఉందని మన నాయకులు గొప్పగా చెపుతుంటారు. అయితే ఇంతవరకు 90 లక్షల రేషన్ కార్డులు మంజూరు కాగా, కొత్తగా ఇంకా 10 లక్షల కార్డులు ఇవ్వబోతున్నారు. ప్రభుత్వం ప్రకారం తెలంగాణలో 84శాతం జనాభాకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా ఉగాదినాడు ఆరంభమైంది. ఈ లెక్కన రాష్ట్ర జనాభాలో 84శాతం మంది పేదవారే.స్వాతంత్ర్యం వచ్చి దేశ విభజన జరిగినప్పుడు పంజాబ్ రాష్ట్రంలో మంచి పంటలు పండే భూములు పాకిస్తాన్‌కు వెళ్లాయి. దానితో దేశంలో తిండిగింజల కొరత ఏర్పడింది. మొదటి పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ భాక్రానంగల్ వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టులు నిర్మించడంతో ఆహారధాన్యాల దిగుబడి పెరిగింది. అయినా, పెరుగుతున్న జనాభాకు అది సరిపోక ఆహార కొరత నెలకొంది. అప్పటి పరిస్థితుల్లో పేదలకు ఆహారభద్రత కల్పించడానికి 1955లో ప్రజాపంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేసి, పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సబ్సిడీపై ఆహారధాన్యాలు పంపిణీ చేశారు. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా, పేదలకు ఆహారధాన్యాలు సరిగా అందలేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం 2013లో ప్రజలకు ఆహారధాన్యాలు సబ్సిడీపై అందించడానికి నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (జాతీయ ఆహార భద్రత చట్టం) తీసుకొచ్చింది. దీనితో రాష్ట్రాలకు కావలసిన ఆహారధాన్యాలు, కిరోసిన్ వంటివి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నది.%తెలంగాణ ఏర్పడ్డాక, రాష్ట్రానికి ప్రతినెలా ఒక లక్ష ఆరువేల టన్నుల బియ్యం, 4,300 టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల చక్కెర వంటివి కేంద్రం ఇచ్చింది. 2015 ఏప్రిల్ నుంచి కేంద్రం ఇచ్చిన బియ్యం, గోధుమలకు అదనంగా రాష్ట్రం మరో 56 వేల టన్నుల బియ్యం, 8 వేల టన్నుల గోధుమలు ప్రతి నెల ప్రజా పంపిణీ వ్యవస్థకు అందజేసింది. అదీకాక కేంద్రం ఇచ్చే కార్డు ఉన్న కుటుంబంలో ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం ఇవ్వగా, రాష్ట్రం ఇంకో కిలో బియ్యం తన వంతు వాటాగా కలిపి ఆరు కిలోలు ఇస్తున్నది. ఈ చర్య రాజకీయ లబ్ధి కోసం తీసుకున్నదే కాని, నిజంగా అవసరం ఉన్నదా అని చూడలేదు.కరోనా సమయం నుంచి కేంద్ర ప్రభుత్వం దేశంలోని 80 కోట్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలు సరఫరా చేస్తున్నది. అందులో భాగంగా తెలంగాణలో కేంద్రం తరపున 55 లక్షల కార్డుల ద్వారా కోటి 92 లక్షల జనాభాకు ఉచితంగా రేషన్ అందజేస్తున్నది. దీనికి అదనంగా రాష్ట్రం 35లక్షల రేషన్ కార్డుల ద్వారా 90 లక్షల మందికి రేషన్ అందజేస్తున్నది. అంటే మొత్తం 90 లక్షల రేషన్ కార్డులతో సుమారు 2కోట్ల 82లక్షల మందికి రేషన్ అందిస్తున్నారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకో 10 లక్షలు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నది. దానితో రాష్ట్రంలో మొత్తంగా ఒక కోటి రేషన్ కార్డులతో సుమారు 3.12 కోట్ల జనాభాకు రేషన్ ఇస్తున్నారు. ఇంతకు పూర్వం దొడ్డు బియ్యం ఇవ్వగా, ఉగాది నుంచి సన్నబియ్యం ఇస్తున్నారు.దేశంలో నీతీఆయోగ్ లెక్కల ప్రకారం జనాభాలో 3.74శాతం ప్రజలు అతి పేదలుగా ఉన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా ఏ లెక్కన చూసినా 20శాతం లోపే. అటువంటి పరిస్థితిలో ఉచితంగా సన్నబియ్యం 84శాతం ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందజేయడమంటే ప్రజాధనాన్ని వృధాచేయడమే. బోగస్ రేషన్ కార్డులు తొలగించినా కేంద్రం ఇచ్చే ఆహారధాన్యాలు సుమారు 2 కోట్ల మందికి అంటే జనాభాలో 50శాతం మందికి సరిపోతాయి. అదనంగా రాష్ట్రం ప్రజాపంపిణీ వ్యవస్థపై ఏ విధమైన ఖర్చు చేయాల్సిన పని లేదు.గత సంవత్సరం ప్రజాపంపిణీ వ్యవస్థ కొరకు 3 వేల కోట్లు ఖర్చు అయింది. ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నారు కాబట్టి ఈ ఖర్చు 5 వేల కోట్ల వరకు చేరవచ్చు. రేషన్ కార్డు కొరకు అర్హత మొదట్లో గ్రామీణ ప్రాంతాలలో 2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట, అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 1.5 లక్షల లోపుగా నిర్ణయించగాబీ దానిని 3.5 ఎకరాల మాగాణి, 7.5 ఎకరాల మెట్టకు పెంచారు. అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 2 లక్షలకు పెంచారు. ప్రభుత్వ, ప్రైవేటు, పొరుగుసేవ ఉద్యోగులు, సెల్ఫ్ ఎంప్లాయిడ్ వ్యక్తులు, ప్రభుత్వ పెన్షన్‌దారులు వంటివారు రేషన్ కార్డు పొందడానికి అనర్హులు. నేడు తెలంగాణలో 90శాతం ఇళ్ళలో టీవీ, మోటారుసైకిల్ వంటివి ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో సేవారంగం, పొరుగు సేవలలో చాలామంది ఉపాధి పొందుతున్నారు.ఈ మధ్య సుప్రీంకోర్టు... ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ప్రజాధనం ఖర్చు చేస్తూ ప్రజలను సోమరిపోతులుగా చేస్తున్నది అన్నది. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదులో స్థానికులు పనిచేయకపోవడంతో చాలామంది కూలీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు. అంటే సుప్రీంకోర్టు వారు చెప్పింది తెలంగాణకు వర్తిస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బోగస్ రేషన్ కార్డులు ఏరివేసి, రాష్ట్ర జనాభాలో 50శాతం జనాభాకు మాత్రమే రేషన్ అందేటట్లు చర్యలు తీసుకోవాలి. తెలంగాణలోని 84శాతం జనాభాకు కోటి రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం ఇవ్వడమంటే రాష్ట్ర ఖజానాపై పెనుభారం పడుతుంది. ప్రజలను సోమరిపోతులుగా మారుస్తుంది. ప్రస్తుతం కేంద్రం కోటి 92 లక్షల మందికి ఉచితంగా ఇచ్చే బియ్యం సరిపోతుంది. నేడు బియ్యం కన్నా పప్పు దినుసులు, వంట నూనె కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఈ రెండూ కూడ తక్కువ ధరలో ఈ 50శాతం జనాభాకు ఇచ్చినా మేలే. ప్రభుత్వం ప్రజల ధనానికి ఒక కస్టోడియన్ మాత్రమే. రాజకీయ లబ్ధికై ప్రజాధనాన్ని ఖర్చు చేయడాన్ని ప్రజలు సమర్థించరు.

# తెలంగాణ సాయుధ పోరాట జ్వాల దొడ్డి కొమురయ్య



నిజాం నిరంకుశత్వాన్ని, దొరల దాష్టీకాలను మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధపోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని సముపార్జించుకుని నిత్యనూతన చైతన్యస్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి'అనే నినాదం మార్మోగిపోయింది. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీచేయబడ్డాయి. 'బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం దొరల,భూస్వాముల, పెత్తందారుల అరాచకాలను అంతమొందించారు. వేలాది గ్రామాలు వెట్టిచాకిరి నుండి విముక్తి పొందాయి.తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అనగానే మొట్టమొదటగా స్ఫురించే విప్లవ జ్వాల దొడ్డి కొమురయ్య. అందువలన తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం 'భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం' అనే నినాదాలుగా మారుమోగి ఉద్యమం సాయుధ పోరాటంగామారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణం అని చెప్పవచ్చు. జనగామజిల్లా లోని కడివెండి గ్రామంలో కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల



కుటుంబములోదొడ్డి కొమురయ్య 1927 ఏప్రిల్ 3 నాడు జన్మించాడు.తెలంగాణలో భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య. విస్నూర్ గ్రామంలోని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ప్రజల పట్ల అతి క్రూరంగావ్యవహరించేవారు. ఆయన తల్లి జానకమ్మ దొరసాని కడివెండి గ్రామంలో ఉండి ప్రజల చేత 'దొరసాని' అని పిలిపించుకునేది. ఆమె కడివెండి గ్రామాన్ని తన చెప్పుచేతల్లోపెట్టుకొని ప్రజానీకం పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించేవారు. అలాగే నిజాంకు తొత్తులుగాఉన్న దొరలు, భూస్వాములు ప్రజలపై జులుం చెలాయించేవారు.ఈ అణచివేతలని ఎదుర్కోవడానికి 1944 భువనగిరి ఆంధ్ర మహాసభ ఆశాకిరణంగానిలిచింది. దొరలు - భూస్వాములు కొనసాగిస్తున్న దోపిడి - దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆరుట్ల రాంచంద్రారెడ్డి కడివెండి గ్రామ ప్రజలకి చైతన్యాన్ని రగిలించారు. గొల్ల, కురుమలనాయకుడు గాను, ఆంధ్ర మహాసభలో సభ్యుడిగాను ఉన్న తన అన్న దొడ్డి మల్లయ్యప్రభావంతో దొడ్డి కొమురయ్య ఆ సంఘంలో చేరి దొరలకు వ్యతిరేకంగా పోరాడాడు. తెలంగాణప్రాంతం అంతా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో సంఘాన్ని ఏర్పరుచుకొని వెట్టిచాకిరి రద్దుకోసం ఉద్యమబాట పట్టింది. దీనిని సహించని దొరలు ఉద్యమాన్ని అణచడం కోసం అనేకపన్నాగాలు పన్నారు.వందలాది మంది ప్రజలు రైతులు సంఘం పిలుపు అందుకొని 1946 జూలై 4సాయంత్రం కడివెండి గ్రామంలో దొడ్డి మల్లయ్య నేతృత్వంలో ఊరేగింపుతో బయలుదేరారు.విస్నూరు రామచంద్రారెడ్డి రౌడీలు 40 మంది ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులుజరిపారు. ఆ కాల్పులలో దొడ్డి కొమురయ్య కడుపులోకి తూటా దిగడంతో ఆయనకుప్పకూలి 'ఆంధ్రమహాసభకు జై', 'కమ్యూనిస్టు పార్టీకి జై' అని నినదిస్తూ వీర మరణం పొందాడు. తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తిగా దొడ్డి కొమురయ్యతెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.దొడ్డి కొమురయ్య మరణ వార్తతో చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలంతా ఆవేశపూరితులైకడివెండి గ్రామానికి చేరుకుని ప్రతీకార చర్యలలో భాగంగా కర్రలు, బడిశెలు, గునపాలుఅందుకుని దొర గూండాలను తరిమికొట్టారు. దొడ్డి కొమురయ్య బలి దానం తెలంగాణ
సాయుధ పోరాటానికి ఆజ్యం పోసింది. క్రమంగా సంఘం పిలుపుతో ప్రజలు సాయుధ మార్గందిశగా ఉద్యుక్తులు అయ్యారు. ఆ రకంగా దొడ్డి కొమురయ్య హత్యతో శాంతియుతంగాసాగుతున్న రైతాంగ ఉద్యమం సాయుధ విప్లవోద్యమంగా మారింది. తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడుగా ప్రజా హృద యాలలో చిరస్మరణీయమైన స్థానాన్ని పదిలపరచుకున్న దొడ్డి కొమురయ్య జయంతి (ఏప్రిల్ 3) మరియు వర్ధంతి (జూలై 4)లను అధికారికంగా నిర్వహించ డానికి తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2 నాడు ఉత్తర్వులు జారీ చేసి అందుకు అనుగుణంగా ముందు కు సాగుతుండడాన్ని 'ప్రజాపోరాటాల విజయాలను సమున్నతంగా ఎత్తిపడుతుంది' అని సగర్వంగా చెప్పవచ్చు.అదేవిధంగా జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరుని పెట్టాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

**( ఏప్రిల్ 3 దొడ్డి కొమురయ్య జయంతి )**

**- జె.జె.సి.పి. బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్**
**సెల్: 94933 19690**

## భక్తులపాలిట కల్పతరువు యాదగిరిగుట్ట





మన పూర్వీకులు ప్రకృతి శక్తినే దేవుడిగా భావించారు. అందుకే మనుషుల ఆవాసాలకు దూరంగా కొండలపైన గుట్టల పైన, సముద్ర నది తీరా ప్రాంతాలలో, అడవులలో ప్రశాంతంగా ప్రార్థించాలని అనుకున్నారు. అందుకే ఆ ప్రదేశాల్లో గుళ్ళు కట్టారు. ఇలా కీర్తికెక్కినదే తెలంగాణలోని గొప్ప పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట.
యాదగిరిగుట్ట పూర్వం నల్లగొండ జిల్లాలో ఉండేది. ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో ఉన్నది. అక్కడ వెలసిన స్వామి నరసింహ స్వామి. యాదర్శి తపస్సు చేసి ప్రత్యక్షమైన స్వామిని కోరడంతో ఆ స్వామి అక్కడ వెలసినట్లు తెలుస్తున్నది. యాదర్శి పేరు మీదుగా ఆ గుట్టను యాదగిరిగుట్టగా పిలవబడు తున్నది. నరసింహస్వామి భక్తుల కోరికలు తీరుస్తాడని, దుఃఖాలను దూరం చేస్తాడని భక్తులు నమ్ముతారు. నరసింహస్వామి మీద కొంతమంది కవులు శతకాలు కూడా రచించారు. యాదగిరిగుట్ట మీద విష్ణుగుండం, ఆంజనేయ స్వామి దేవాలయం, రామలింగేశ్వర స్వామి, ఆలయం గుట్ట మీద ఉంటాయి. స్వామివారికి ప్రతినెల స్వాతి నక్షత్రం రోజున అష్టోత్తర శతక, కలశాభిషేకం, జరుగుతుంది. మార్చి,మరియు ఏప్రిల్ నెలలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఆ సందర్భంగా శ్రీవారి కల్యాణం, రథోత్సవం కన్నుల పండుగగా జరుగుతాయి. ఎందరో భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారు.
యాదగిరిగుట్ట మీదికి వెళ్లడానికి రెండు దారులు ఉంటాయి. కొండపైన భక్తుల కోసం గదులు కూడా ఉంటాయి. భక్తులు స్వామికి తల నీలాలు సమర్పించి, దర్శనం చేసుకుని స్వీకరించి, కొండపై నుండి కిందికి వచ్చిన తర్వాత కూడా పాత నరసింహ స్వామిని భక్తుల దర్శించుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దూరదర్శన్ ఛానల్ కు"యాదగిరి" అని పేరు పెట్టారు. ఆ ప్రాంతంలో చాలామంది భక్తులు యాదగిరి అని పేరును పెట్టుకుంటారు. దీన్నిబట్టి యాదగిరిగుట్ట, ఆధ్యాత్మికత తెలుస్తుంది. పుణ్యక్షేత్రంలో ఉత్సవం జరిగేటప్పుడు భక్తులు ఎక్కువగా వస్తారు. ఆలయంలో విశేష పూజలు చేస్తారు. భక్తులతో పుణ్యక్షేత్రమంతా హడావిడి అంగరంగ వైభవంగా కన్నుల పండుగ ఉంటుంది.

**దేవులపల్లి రమేశ్,**
**సిద్దిపేట, నంగునూర్,**

# స్వేచ్ఛకు సమాధి



ఏ విలువలను చూసి అమెరికాకు ఆ ప్రతిమను బహూకరించామో, ఇప్పుడు అవి అక్కడ లేవు, ఇక అది కూడా అక్కడ ఉండకూడదు, మా విగ్రహాన్ని మాకు ఇచ్చేయండి అంటూ పక్షంరోజుల క్రితం ఫ్రాన్స్ నాయకుడు ఒకరు అమెరికాలోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ మీద ఓ పదునైన వ్యాఖ్య చేశారు. విదేశీ విద్యార్థుల గెంటివేత విషయంలో ట్రంప్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న ఈ సందర్భంలో, న్యూయార్క్ నగరంలో ఆకాశాన్ని తాకుతూ కనిపించే ఆ స్వేచ్ఛా ప్రతిమ ట్రంప్ ఏలుబడిలో అక్కడ ఉండటం నిజంగానే సరికాదనిపిస్తోంది. అమెరికా అంటే స్వేచ్ఛ, హక్కులకు పెద్ద దిక్కు అనే నమ్మకం ఇప్పుడు క్రమంగా నశిస్తున్నది. వందలాదిమంది విదేశీ విద్యార్థులమీద ట్రంప్ ఇంత కక్షకట్టడానికి వారు చేసిన తప్పల్లా ఏడాదిన్నరకు పైగా సాగుతున్న ఒక భయానకమైన యుద్ధాన్ని ఆపమనడం, మారణకాండను నిరసించడం. నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉన్నందుకు వీరంతా ట్రంప్ దృష్టిలో దేశద్రోహులైనారు. భావస్వే?చ్ఛకు పుట్టినిల్లని అంటున్నచోట ఏకంగా ఉగ్రవాదుల మద్దతుదారులుగా ముద్రపడ్డారు.తమ రాజ్యాంగం హక్కుల గురించి ఏమంటున్నదో ట్రంప్‌కు అనవసరం. భావస్వేచ్ఛను భంగపరచే చర్యలనూ, చట్టాలనూ అది సహించదన్నదీ ఆయనకు పట్టదు. తొలి విడత పాలనలోనే ఆయన తన నిజస్వరూపాన్ని చూపించాడు. అధికారం దక్కనందుకు ఏకంగా చట్టసభలమీదకే కార్యకర్తలను ఉసిగొల్పాడు. మలివిడతలో మరింత బలంగా అధికారంలోకి రావడంతో ఏకంగా విశ్వరూపాన్నే ప్రదర్శిస్తున్నాడు. వందలాదిమంది విదేశీ విద్యార్థులను వేకువనే తట్టిలేపి, తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచిపెట్టిపోవాలంటున్నాడు. ఈ విద్యార్థులు ట్రంప్ అభిమానుల మాదిరిగా విధ్వంసాలు ఎరిగినవారు కాదు. రోడ్లమీదకు వచ్చి దొరికినవాటిని తగలబెట్టిందీ లేదు. మిగతా ప్రపంచం గురించీ, సమాజం గురించీ, మనుషులూ మనుగడ పోరాటాల గురించీ ఎక్కడైతే నేర్చుకుంటున్నారో, అక్కడే వాటి పరిరక్షణకోసం వారు నినదించారు. గాజా ఘోరకలిని ప్రశ్నించడం, ఆకలిదప్పికలతో అల్లాడుతున్న లక్షలాది మందిని రక్షించమంటూ ఎత్తైన ఆ విశ్వవిద్యాలయాల గోడలలోపల ఘోషించడం తిరుగుబాటు ఎలా అవుతుందో తెలియదు. మానవహక్కుల గురించి మాట్లాడటమే ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంగా, విద్యార్థుల నిరసనలను హమాస్ అనుకూల, యూదు వ్యతిరేకత చర్యలుగా నిర్వచించి, శిక్షించడంలో ట్రంప్ వ్యూహం సుస్పష్టం.యూనివర్సిటీల్లో సుదీర్ఘకాలం సాగిన ఈ ఉద్యమాలు, అంతవరకూ నిర్లజ్జగా ఇజ్రాయెల్ కొమ్ముకాస్తున్న అమెరికా ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడవేసి, కాస్తంత తగ్గేట్టు చేశాయి. మరింత శక్తిమంతమైన ఆయుధాలను సమకూరుస్తూ మారణకాండకు సహకరిస్తున్న అమెరికా పాలకులు ఈ ఉద్యమం కారణంగా ఇజ్రాయెల్‌ను నాలుగు మాటలు అనవలసి వచ్చింది, మానవతాసాయం గురించి మాట్లాడవలసి వచ్చింది. యూనివర్సిటీలు సైతం తమ నడవడికను, గతకాలపు విలువలను తడిమిచూసుకోవలసి వచ్చింది. యుద్ధాలు ఆపిన చరిత్ర విద్యార్థులకు ఉన్నదనీ, వియత్నాంలో తమ ప్రభువులను కాలువెనక్కుతీసుకొనేట్టు చేసిన ఘనులు వారని ట్రంప్‌కు తెలుసు. కాల్పుల విరమణను నీరుగార్చి, గాజాను ఖాళీచేయించే క్రమంలో నెతన్యాహూతో కలసి తిరిగి మారణకాండను అమలుచేస్తున్న ట్రంప్‌కు స్వదేశంలో ఒక్క అసమ్మతిస్వరం ఉన్నా మళ్ళీ నిప్పురాజుకొనే ప్రమాదం ఉన్నదని తెలుసు.
ఒక హంతకుడినో, ఉగ్రవాదినో వెతుకుతున్న, వేటాడుతున్న భాష ఈ విదేశీవిద్యార్థుల విషయంలో వాడుతున్నారు. కృత్రిమమేధతో సామాజిక మాధ్యమాలను జల్లెడపట్టి, కలుగులో దాక్కున్నవారిని వెతికిపట్టి మరీ దేశంనుంచి గెంటేస్తారట. విద్యార్థులకు వివరణలు ఇచ్చుకొనే అవకాశం లేదు, సమాధానం చెప్పుకొనే చోటూ లేదు. కేవలం ఓ ఆరోపణ, ఒకే ఒక్క ఈమెయిల్ సందేశంతో దేశ బహిష్కరణ జరిగిపోతోంది. ఉదారవాదాలు, ఉన్నతాశయాలు వెనక్కుపోయిన అగ్రరాజ్య దురహంకారమిది. వీసాలు రద్దయినంతమాత్రాన విద్యార్థులు వెనక్కుపోనవసరం లేదని, యూనివర్సిటీల దయాదాక్షిణ్యాలున్నంతవరకూ ఉండవచ్చునని కొందరు భరోసా ఇస్తున్నారు. కానీ, అమెరికా తన ఆదర్శాలను అటకెక్కించేస్తూ, విలువలకు, విజ్ఞానానికీ నెలవుగా ఉండాల్సిన విద్యాలయాలు మిలటరీ క్యాంపులుగా మారుతున్నప్పుడు ఉండికూడా ప్రయోజనమేమిటన్నది ప్రశ్న.

## ఖురాన్ చూపిన బాటలో..

భక్తి



అల్లాహ్ ద్వారా మానవాళి కోసం అవతరించిన దివ్య గ్రంథం.. 'ఖురాన్'. ఇహ, పరాల్లో జీవిత సాఫల్యతకు దారిచూపే నైతిక సూక్తుల భాండాగారం ఈ గ్రంథరాజం. ఖురాన్‌లోని విషయాలు సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంటాయి. మనుషులు ఎలా జీవించాలి? స్త్రీ, పురుషులకు ఉండే వేర్వేరు బాధ్యతలు ఏమిటి? మానవత్వానికి అర్థం ఏమిటి? ధైర్యానికి నిర్వచనం ఏమిటి? వివాహ ధర్మాలేమిటి?.. ఇలా మనిషి జీవితానికి సంబంధించిన సమస్త అంశాలకు మార్గ నిర్దేశం చేసే అంశాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ గ్రంథంలోని ముఖ్యాంశాలను మననం చేసుకుని మనసా, వాచా, కర్మణా ఆచరిద్దాం.

**మన నైతికత..**

ఎప్పుడూ సత్యాన్నే మాట్లాడాలి. ఎక్కువమంది చెప్పిందే సత్యమని భ్రమపడకుండా ప్రవక్తలు చెప్పిన సత్యాలనే నిజమని నమ్మాలి. ఎదుటివారికి నీతులు బోధించే ముందు మనం వాటిని ఆచరించాలి. ఇచ్చిన మాట మీద నిలబడాలి. ఇతరులు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. ఎవరినీ గుడ్డిగా అనుసరించకూడదు. వడ్డీకి అప్పు ఇవ్వరాదు. పాపపు పనులు, దౌర్జన్యాలు చేసే వారికి సహకరించకూడదు.

**సమాజంతో..**

ఇతరులతో మృదువుగా మాట్లాడాలి. పరిచయస్తులతో ఆప్యాయంగా మెలగాలి. ఇతరుల సంపదను అయాచితంగా ఆశించకూడదు. ఒకరి ఉన్నతిని చూసి అసూయ చెందకూడదు. వీలైతే మంచిపనుల్లో ఇతరులకు తోడ్పాటు అందించాలి. ఇతరుల రహస్యాలు వినకూడదు. ఒకరి గురించి ఇంకొకరికి చాడీలు చెప్పకూడదు. ఇతరుల తగాదాలకు తీర్పు చెప్పాల్సి వచ్చినప్పుడు న్యాయం ఎటువైపు ఉందో వారికి అనుగుణంగా తీర్పునివ్వాలి. తప్పు చేసినవారికి తగిన శిక్షను విధించాలి. ఇతర మతాల విశ్వాసాలనూ గౌరవించాలి. వారితో సామరస్యంగా మెలగాలి. అన్న పానీయాలను వ్యర్థం చేయకుండా తగినంత మాత్రమే తీసుకోవాలి.

**దైవారాధన..**

అల్లాహ్ ప్రసన్నత కోసం పాటుపడాలి. నిరుపేదలకు సాయం చేయడం కూడా దైవారాధనే అని తెలుసుకోవాలి. అల్లాహ్ కారుణ్యం ఆలస్యమైనా నిరాశ చెందకుండా నిరీక్షిస్తూ ఉండాలి. సన్యాసం జోలికి పోకుండా సంసార బాధ్యతలను నిర్వహిస్తూనే దైవాన్ని ప్రార్థించాలి. పరిశుద్ధతను పాటిస్తూ ఖురాన్ పఠించాలి. తరచూ సంప్రదాయ వస్త్రధారణలో మసీదుకు వెళ్లి నమాజ్ చేయాలి. మసీదులకు వెళ్లే వారికి అడ్డు పడకుండా దారి ఇవ్వాలి. పరిశుభ్రతను పాటించాలి.

**పౌరుల విధులు..**

లంచగొండితనానికి పాల్పడకూడదు. శత్రు దేశంతో యుద్ధం వచ్చినప్పుడు వెన్ను చూపకూడదు. శత్రువులతో చేతులు కలిపి మనం ఉంటున్న రాజ్యానికి ద్రోహం చేయకూడదు. రాజ్యాధికారానికి అర్హత కలవారినే పాలకులుగా ఎన్నుకోవాలి. మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదు, వాటిని అమ్మకూడదు. జూదానికి దూరంగా ఉండాలి. వ్యాపారం చేస్తున్నట్టయితే కొలతలు, తూనికలలో మోసాలకు పాల్పడకూడదు. నిస్సహాయులు ఎవరైనా శరణు కోరితే, వారికి కొంతకాలం మన ఇంట్లో ఆశ్రయమివ్వాలి. ఇతరులతో పని చేయించాల్సి వచ్చినప్పుడు వారి సామర్థ్యానికి మించి భారం వేయకూడదు.



# నవతార

## స్నానం ఎలా చేయాలి?

శరీరం పరిశుభ్రంగా ఉండాలంటే స్నానం తప్పనిసరి. ప్రతిరోజూ సరైన పద్ధతిలో స్నానం చేయని పక్షంలో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. స్నానం చేయాల్సిన విధానం గురించి ఇలా తెలియజేస్తున్నారు. స్నానానికి మరీ చల్లటి నీళ్లు, మరీ వేడి నీళ్లు ఉపయోగించకూడదు. నీళు ఒంటిపై పోసుకోగానే హాయి కలిగే విధంగా ఉండాలి. ఏ కాలంలో నైనా గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది. ముందుగా ముఖం, కాళ్లు, చేతులను నీటితో తడపాలి. తరవాత మిగిలిన శరీర భాగాలు తడిసేలా నీరు పోసుకోవాలి. స్నానానికి సబ్బు తప్పనిసరి. అయినప్పటికీ శరీరాన్ని ఎక్కువగా సబ్బుతో రుద్దకూడదు. అలా చేస్తే చర్మం పొడిబారుతుంది. ముందుగా చేతులతో సబ్బు నురుగు తీసుకుని దాంతో ముఖాన్ని రుద్దుకొని వెంటనే నీటితో శుభ్రం చేసుకోవాలి. తరవాత మెడ, భుజాలు, చేతులు, ఛాతీ, వీపు, పొట్టను సబ్బుతో రుద్దుకోవాలి. ముఖం మీదనుంచి నీళ్ల పోసుకుంటూ సబ్బు పూర్తిగా వదిలేలా శరీర భాగాలను తోముకోవాలి. చివరగా కాళ్లు, పాదాలు, వేళ్లను సబ్బుతో రుద్ది అది పూర్తిగా వదిలేవరకు నీళు పోసుకుంటూ తోముకోవాలి. తలస్నానం చేసేటప్పుడు ముందుగా శరీర భాగాలను నీళ్లతో తడిపి ఆ తరవాతనే తలపై నీళ్లు పోసుకోవాలి. అలా కాకుండా ఒక్కసారిగా తలపై నీళ్లు కుమ్మరించుకుంటే తలనొప్పి వస్తుంది. ముందుగా తలకు షాంపూ పట్టించి రెండు నిమిషాలు ఆగాలి. తరవాత తలపై నీళ్లు చిలకరించుకుంటూ శిరోజాలకు అంటిన షాంపూను వదిలించాలి. తల మొత్తాన్ని నీళ్లతో శుభ్రం చేసుకున్న తరవాతనే శరీర భాగాలకు సబ్బు పట్టించాలి. ప్రతిరోజూ తలస్నానం చేయడం మంచిది కాదు. వారానికి

# శిక్షణ ఇస్తే వాళ్లూ మెరికలే



ఆదివాసీ పిల్లల దుర్భర పరిస్థితులను చూసి ఆమె చలించిపోయారు. సరైన దిశానిర్దేశం ఉంటే వారూ మెరికల్లా తయారవుతారని భావించారు. అందుకు ఒక సంస్థను నెలకొల్పి... దాని ద్వారా వేలమంది అణగారిన వర్గాలవారికి ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. 'బొల్లినేని మెడ్‌స్కిల్స్' వ్యవస్థాపకుల్లో ఒకరు, సంస్థ అకడమిక్ డైరెక్టర్... లక్ష్మీపద్మజతో 'నవ్య' మాటామంతి. "సరిగ్గా పదేళ్ల కిందట... అప్పుడు మేం హైదరాబాద్‌లో ఉండేవాళ్లం. మా అమ్మాయి ఇంటర్ పూర్తయింది. ఎంసెట్ రాస్తే శ్రీకాకుళం మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. మాకు ఒక్కతే అమ్మాయి. తనను ఒంటరిగా పంపడం ఇష్టంలేక మేం కూడా శ్రీకాకుళం వచ్చాం. ఇక్కడకు వచ్చాక ఆదివాసీలు, అణగారిన వర్గాలవారి జీవన స్థితిగతులు ప్రత్యక్షంగా చూశాం. ముఖ్యంగా బంగరు భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలు ఆరంభంలోనే మసిబారిపోతున్నాయి.

ఇది నన్ను కలచివేసింది. దీనికి కారణాలు అన్వేషిస్తున్న క్రమంలో ప్రధానంగా నేను గమనించింది ఏంటంటే... వాళ్లల్లో నైపుణ్యానికి కొదవలేదు. కానీ కెరీర్‌కు సంబంధించి సరైన మార్గనిర్దేశం లేక వెనకబడిపోతున్నారు. ఎవరో ఏదో కోర్సు చేస్తున్నారంటే ఆ ప్రాంతంలో మిగిలినవారు కూడా మరో ఆలోచన లేకుండా అటే పరుగెత్తేవారు. అలా కాకుండా వారిలోని నైపుణ్యాన్ని బయటకు తీసి, సరైన దారిలో నడిపించగలితే మంచి ఫలితాలు వస్తాయనిపించింది. దీని కోసం ఒక సంస్థను నెలకొల్పాలని నేను, మావారు నాగేశ్వరరావు అనుకున్నాం. మా ఆలోచనను 'కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్' ఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు గారితో పంచుకున్నాం. ఆయన మార్గదర్శకత్వంలో 'బొల్లినేని మెడ్‌స్కిల్స్'ను 2016లో నెలకొల్పాం. హెల్త్‌కేర్ కోర్సులు అందించే ఉద్దేశంతో ఏర్పాటైన సంస్థ ఇది. దీని ద్వారా ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. బతుకు బండి నడవడానికి ఉద్యోగం చేసుకొంటూనే చదువుకొనేలా ఇక్కడ కోర్సులు డిజైన్ చేశాం.

**ఉద్యోగాలు వదిలేసి...**

మా స్వస్థలం కృష్ణాజిల్లా చినఓగిరాల. అయితే నా చిన్నప్పుడే మా కుటుంబం బళ్లారి జిల్లా కంప్లీకి వెళ్లిపోయింది. అమ్మ ధనలక్ష్మి, నాన్న వీరచందర్‌రావు... ఇద్దరూ వ్యవసాయం చేసేవారు. నాకు ఇద్దరు అన్నలు. నా పాఠశాల విద్యాభ్యాసం అంతా సందూరు రెసిడెన్షియల్ హాస్టల్‌లోనే సాగింది. ధార్వాడ్‌లో బీఎస్సీ బీజెడ్‌సీ చదివాను. గోల్డ్ మెడల్ సాధించాను. మా గ్రామంలో మొట్టమొదటి గ్రాడ్యుయేట్‌ను నేనే. సివిల్స్ సాధించాలన్న లక్ష్యంతో, కోచింగ్ కోసం ఢిల్లీ వెళ్లాను. మా అమ్మ ధనలక్ష్మి మద్దతు లేకపోతే అది సాధ్యమయ్యేది కాదు.

ఐఎఫ్‌ఎస్ మెయిన్స్ వరకు వెళ్లాను. కానీ ఇంటర్వ్యూలో పోయింది. కోచింగ్ తీసుకొంటూనే ఢిల్లీ వర్సిటీలో ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ కోర్సు చదివాను. పీజీ అయ్యాక నాకు పెళ్లి చేశారు. నేను, మావారు మంచి ఉద్యోగాల్లో ఉన్నాం. కానీ ఎందుకో అందులో మాకు సంతృప్తిగా అనిపించలేదు. నేర్చుకున్నది తిరిగి ఈ సమాజానికి ఇవ్వాలనే తపన నాది. ఆయన ఆలోచనలు కూడా కలవడంతో 'మెడ్‌స్కిల్స్' సంస్థ పురుడు పోసుకుంది. ప్రస్తుతం దానికి నేను అకడమిక్ డైరెక్టర్‌గా ఉన్నాను. మార్కెటింగ్ లాంటివి మావారు చూస్తారు.

**వర్సిటీలకు అనుబంధంగా...**

మా సంస్థ ద్వారా దాదాపు 52 హెల్త్‌కేర్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నాం. తదనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. నాలుగు నెలల నుంచి నాలుగున్నర ఏళ్ల వరకు పారామెడికల్ డిప్లమో, పీజీ కోర్సులు, హెల్త్‌కేర్ రంగానికి సంబంధించిన నైపుణ్య శిక్షణ తరగతులు ఇందులో ఉన్నాయి. ఎన్‌టీఆర్, కాళోజీ నారాయణ, ఆంధ్రా, అంబేద్కర్ తదితర విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా కోర్సులు అందిస్తున్నాం. అలాగే టాటా, టెక్ మహీంద్రా, జీఈ హెల్త్‌కేర్, ఏపీ పారామెడికల్ కౌన్సిల్‌తో కూడా కలిసి పని చేస్తున్నాం. శ్రీకాకుళంలో ప్రారంభమైన 'మెడ్‌స్కిల్స్' ఇప్పుడు దేశ వ్యాప్తంగా పదకొండు ప్రాంతాల్లో విస్తరించింది.

**విదేశాల్లో స్థిరపడ్డారు...**

ఇప్పటివరకు పన్నెండు వేల మందికి పైగా శిక్షణ తీసుకున్నారు. వారిలో తొంభై శాతం మంది హెల్త్‌కేర్ రంగంలో స్థిరపడ్డారు. నాలుగు వేల మంది ఆదివాసీ యువతకు శిక్షణ ఇచ్చాం. సంపాదిస్తూ చదువుకోవాలనేది మా కోర్సుల ప్రధాన ఉద్దేశం. ఆర్థికంగా వెనకబడినవారికి నైపుణ్య శిక్షణ ఉచితంగానే అందిస్తున్నాం. ఇటీవలే మా విద్యార్థులు ఇద్దరు లండన్ వెళ్లారు. నెలకు మూడు లక్షల జీతం పొందుతున్నారు. ఇంకొక అమ్మాయి సింగపూర్‌లో పని చేస్తోంది.

ఇలా చాలామంది ఉన్నారు. కొబ్బరికాయలు కొట్టే ఒక వ్యక్తి వచ్చి... 'మా అమ్మాయి మంచి ఉద్యోగంలో స్థిరపడిందండి' అని చెబుతుంటే నా గుండె ఆనందంతో ఉప్పొంగుతుంది. ఇదే మేం కోరుకున్న మార్పు. ఇంతకుమించిన సంతృప్తి, సంతోషం ఏముంటుంది!

**మహిళా సాధికారతకు...**

ప్రస్తుతం అన్ని కేంద్రాలలో కలిపి రెండు వేల మందికి పైగా విద్యార్థులున్నారు. వాళ్లల్లో మహిళలు 73 శాతం, గిరిజనులు యాభై శాతానికి పైగా ఉంటారు. మహిళలను సాధికారత దిశగా అడుగులు వేయించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. అలాగే అనీమియా, పీసీఓడీ, నెలసరి సమయంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం. పెళ్లయిన మహిళలకు వారి సౌకర్యాన్నిబట్టి శిక్షణ ఇచ్చి, ఇంటి వద్ద నుంచే పని చేసే వెసులుబాటు కల్పిస్తున్నాం. పదేళ్ల కిందట ఇక్కడ మా కార్యకలాపాలు ప్రారంభించేనాటికి... గిరిజనుల అమ్మాయిలు ఉద్యోగాల కోసం వేరే ఊళ్లకు వెళ్లేందుకు వెనుకాడేవారు. కానీ ఇప్పుడు నిస్సంకోచంగా వెళ్లగలుగుతున్నారు. మేం గమనించిన అతి పెద్ద మార్పు ఇది."

**ఉన్నతంగా తీర్చిదిద్దాలి...**

ఎంత పని ఒత్తిడి ఉన్నా... నేను కూడా పాఠాలు చెబుతుంటాను. ఇక్కడకు రాకముందు 'ఫిట్జీ'లో బోధించేదాన్ని. అలాగే కౌన్సెలింగ్, కెరీర్ గైడెన్స్ ఇస్తాను. వేరే కళాశాలలకు కూడా వెళుతుంటాను. ఇక మా అమ్మాయి 'యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా'లో పీజీ చేస్తోంది. సైన్స్‌కు సంబంధించి మూడు పుస్తకాలు కూడా రాశాను. బయాలజీ, కెమిస్ట్రీ టెస్ట్ పేపర్స్ చేశాను. పలు పబ్లిషింగ్ హౌస్‌ల కోసం కంటెంట్ ఇచ్చాను. ఎన్సీఈఆర్టీ తదితర పరీక్షలకు ప్రశ్నపత్రాలు తయారు చేశాను. కొన్ని సంస్థలు గౌరవ సత్కారాలు, పురస్కారాలూ ఇచ్చాయి. ఈ సంస్థను మరింత విస్తరించి, మరింతమంది పేదలు, మహిళలకు ఉన్నతమైన కెరీర్ అందించాలనేది నా లక్ష్యం.

# పీచుతోనే పక్కా ఆరోగ్యం



పీచు ఎక్కువగా ఉండే ఆహారంతో పలు తీవ్రమైన జబ్బుల నుంచి తప్పించుకోవచ్చని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ శుద్ధి చేసిన పదార్థాలు, పిండిపదార్థాలతో నిండిన ఆధునిక ఆహారాల్లో పీచు కొరవడుతోంది. ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవచ్చో తెలుసుకుందాం!

పేగుల ఆరోగ్యం పెరగడానికీ, రక్తంలో చక్కెర మోతాదులు స్థిరంగా ఉండడానికీ, గుండె పనితీరు మెరుగ్గా ఉండడానికీ పీచు తోడ్పడుతుంది. ఓట్స్, బీన్స్, అవిసె గింజల్లోని నీటిలో కరిగే పీచు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. తృణధాన్యాలు, విత్తనాలు, కూరగాయల్లోని నీటిలో కరగని పీచు జీర్ణ శక్తిని పెంచుతుంది. ఇన్ని ప్రయోజనాలున్నప్పటికీ ఆధునిక ఆహారంలో పీచు పాత్ర అంతంతమాత్రంగానే ఉంటోంది. అయితే పీచుతో ఒరిగే ప్రయోజనాలను సొంతం చేసుకోవాలంటే, తీసుకునే ఆహారంలో స్వల్ప మార్పులు చేసుకోవాలి. తెల్ల బ్రెడ్‌కు బదులుగా పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్ తినొచ్చు.

తెల్ల బియ్యానికి బదులుగా దంపుడు బియ్యం ఎంచుకోవచ్చు. అలాగే శుద్ధి చేసిన, ఉప్పు జోడించిన స్నాక్స్‌కు బదులుగా నట్స్, సీడ్స్ తినొచ్చు. వంటకాల్లో అవిసెగింజల పొడిని చల్లుకుని తినడం ద్వారా సరిపడా పీచును భోజనంతో పాటు పొందవచ్చు. అంతే కాకుండా...

సలాడ్స్‌లో, భోజనంలో తప్పనిసరిగా అరకప్పు బీన్స్ ఉండేలా చూసుకోవాలి

పండ్లు, కూరగాయలు తొక్క తీయకుండా వాడుకోవాలి. బంగాళాదుంపలు, యాపిల్స్, క్యారట్‌లను తొక్కతీయకుండా తినొచ్చు

వేయించిన వేరుశెనగలు, మఖ్‌నా, తాజా పండ్లను స్నాక్స్‌గా తినొచ్చు.

# మెడ బిగుసుకుపోతోందా?

కొంతమంది వాత శరీరుల్లో మెడ బిగుసుకుపోయే సమస్య తరుచూ తలెత్తుతుంది. ఈ సమయంలో వాళ్లు మెడను కదపలేక బాధపడుతుంటారు. అయితే శరీరంలో ఏ వాతమూ లేకుండా కూడా కొందరికి మెడ భాగం ఒక్కటే బిగుసుకుపోతుంది. ఇలాంటి వారికి తక్షణ ఉపశమనం కోసం నీటిలో వావిలాకు వేసి ఉడికించి ఆ నీటిని మెడ మీద ధారగా పోస్తే ఎంతో మేలు కలుగుతుంది.

గృహ ఔషధంగా.... రేకుల్లాంటి రస కర్పూరాన్ని గంటసేపు తేనెలో నానబెట్టి, ఆ తర్వాత ఒక తులానికి, రెండు నిమ్మకాయలంత బెల్లం, అరచెంచా ఇంగువ కలిపి, నూరి, బటానీ గింజలంత మాత్రలు చేసుకుని రోజూ వేడినీటితో వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

లేపన తైలం: వాము పూవు, పుదీనా పువ్వు, ముద్ద కర్పూరం, రెండేసి తులాల చొప్పున ఒక సీసాలో వేసి ఉంచాలి. అరగంటలోగా అది ఘాటైన తైలంగా మారుతుంది. ఆ తైలంలో కొద్దిగా సారాయి చేర్చి, నొప్పితో బిగుసుకుపోయిన నరాలపైన ప్రతి రాత్రీ గట్టిగా మర్దన చేయాలి. ప్రతి రోజూ ఉద యం వేళ వావిలాకు నీటితో స్నానం కూడా చేయాలి.

అప్పటికీ తగ్గకపోతే...వావిలాకు రసం అరగ్లాసు, పెద్దమాను చెక్క కషాయం అరగ్లాసు, దిరిశన చెక్క కషాయం అరగ్లాసు, ములకవేర్ల కషాయం అరగ్లాసు, వేపచెక్కరసం అరగ్లాసు నెమలి చెక్క రసం అరగ్లాసు, వీటికి తేనె చేర్చి అందులో 5 పిడికిళ్ల త్రికటు చూర్ణం, పిడికెడు ఎల్లిపాయల గుజ్జు వేసి కలయబెట్టి బాగా మర్ధించి గట్టిపడితే మరింత తేనె చేర్చి ఒక సీసాలో భద్రపరుచుకోవాలి. ఆముదంలో అనిపించే ఈ కల్కాన్ని వేడి నీటిలో మూడు చెంచాలు కలిపేసుకుని ఉదయం, సాయంత్రం అరగ్లాసు చొప్పున 60 రోజులు వాడాలి. దీనితో ఎంతటి తీవ్రమైన మెడనొప్పి అయినా తగ్గిపోతుంది.

# ఐరన్ లోపం ఇలా దూరం!



పిల్లల మెదడు పిండ దశలో 90% మిగతా 10% పుట్టిన తర్వాత రెండేళ్లలోపు పరిపూరంగా ఎదుగుతుంది. ఇందుకోసం గర్భిణీగా ఉన్నప్పుడే కాదు పుట్టిన రెండేళ్ల వరకూ పిల్లలకు ఆహారం ద్వారా ఐరన్ తగినంత అందిస్తూ ఉండాలి. లేదంటే బుద్ధిమాంద్యం తలెత్తవచ్చు. మన దేశంలో పిల్లల ఆహార అలవాట్ల మీద చేపట్టిన పరిశోధనలో మూడేళ్లలోపు పిల్లలు తమకు అందాల్సిన పూర్తి ఐరన్‌లో పావువంతు పరిమాణాన్నే పొందుతున్నట్టు తేలింది. శరీర జీవక్రియలకు సరిపడా ఐరన్‌ను పదార్థాల నుంచి శరీరం శోషించుకోలేకపోయినప్పుడు ఐరన్ లోపం తలెత్తుతుంది. ఈ స్థితి ఆరు నెలల పసిపిల్లలు మొదలుకుని మూడేళ్ల చిన్నారుల వరకూ కనిపిస్తోంది. పిల్లల మెదడు పరిపూర?ంగా ఎదిగి, ఐక్యు లెవెల్స్ పెరగాలంటే తగినంత ఐరన్ అందించాలి. ఇందుకోసం పిల్లలకు విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉన్న పదార్థాలను, ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. వీటి ద్వారా 27% ఐరన్ లోపాన్ని అరికట్టవచ్చని చెబుతున్నారు. ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలను ఆహారంలో చేర్చడం తప్పనిసరని వారు సూచిస్తున్నారు.

# జాపత్రి ఉపయోగాలేంటో తెలుసా..!



జాపత్రి అని పిలిచే ఇది జాజికాయ విత్తనం. మిరిస్టికా ఫ్రాగ్రాన్స్ ఈ కాయం ఎర్రటి బయటి పొరను తీసి సుగంధ ద్రవ్యాలలో వాడతారు. చాలా రకాల వంటకాల్లో మసాలాగా వినియోగిస్తారు. దీనితో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.

**జీర్ణక్రియలో సహాయపడుతుంది..**

జాపత్రి జీర్ణ లక్షణాలున్నాయి. కొన్ని సార్లు అజీర్ణం, అపాన వాయువు వంటి జీర్ణ సమస్యలను తగ్గించేందుకు దీనిని ఉపయోగిస్తారు. అలాగే జీర్ణ క్రియను ఉత్తేజ పరచడంలో కూడా జాపత్రి సహకరిస్తుంది. ఇది కడుపు నొప్పి, అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది. జాపత్రి ప్రేగులలో మంటను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలలో సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది..**

జపత్రిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాదు, ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ కాలం యవ్వనంగా ఉండే విధంగా సహకరిస్తాయి.

**ఇందులో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు...**

కొన్ని సాంప్రదాయ పద్దతుల్లో జాపత్రిలో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలలో ముఖ్యంగా వాపు తగ్గించే లక్షణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే జావిత్రి వంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల, శరీరానికి ఆరోగ్యంగా బలంగా ఉండటానికి అవసరమైన అదనపు రక్షణను ఇస్తాయి.

**రక్త ప్రసరణ మెరుగు...**

రక్త ప్రసరణను మెరుగుపరచడంలో జాపత్రి కూడా అద్భుతమైనది. ఈ మసాలాను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మ నిగారింపుకు ఇది చాలా ముఖ్యం. సరైన గుండె పనితీరుకు మంచి రక్త ప్రసరణకు కూడా చాలా ముఖ్యమైనది. బలమైన రక్త ప్రసరణను అందించడంలో ఆరోగ్యకరమైన గుండెకు జపత్రి సహాయం చేస్తుంది. జపత్రిలో రక్తనాళాలను విస్తరించేందుకు, రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడే సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**దంత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..**

జాపత్రి దంతాలకు మంచిది. ఇది చిగుళ్ళ నొప్పి, పంటి నొప్పులు,నోటి దుర్వాసనతో సహాయపడుతుంది. ఇది నోటి దుర్వాసనతో పోరాడుతుంది. అంతే కాదు జపత్రిలో బ్యాక్టీరియాను చంపి, నోటిలో మంటను తగ్గించే సమ్మేళనాలు ఉన్నాయి.

జలుబు, దగ్గుకు చికిత్స..రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో జావిత్రి ఎంతో శక్తివంతమైనది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు, వైరస్‌ల వల్ల వచ్చే ఇతర అనారోగ్యాల నుండి కాపాడుతుంది. శరీరం, సహజ రక్షణను బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి పని చేస్తుంది.

# బుజ్జాయికి బొజ్జనిండుగా!

పసిపిల్లలకు ఏం పెట్టవచ్చు.. ఏం పెట్టకూడదు అనే విషయంలో బోలెడు సందేహాలు. పెట్టే ఆహారం సరైంది కాకపోతే చిన్నారి ఆరోగ్యానికే ఇబ్బంది. అందుకే వారికి ఏడాది నిండేవరకు ఎప్పుడు ఎలాంటి ఆహారం అందివ్వాలో తెలుసుకోవడం మంచిది. లిపసిపిల్లలకు తల్లిపాలు ఎంత అవసరం. అవి అందనప్పుడు ప్రత్యామ్నాయం ఏంటి? పసిపిల్లలు తల్లిపాలు ఎంత తాగితే అంత తాగించడం మంచిది. ఒకవేళ తల్లిపాలు అందకపోతే వారికి పాల పొడులు ఉత్తమం. గేదె, ఆవు పాలలో ప్రొటీన్, ఫ్యాట్.. ఎక్కువగా ఉంటాయి. నిజానికి వీరికి ప్రొటీన్ మరీ అంత అవసరం ఉండదు. పైగా కొందరు శిశువులకి ప్రొటీన్ అలర్జీ ఉండొచ్చు. జీర్ణవ్యవస్థ సమస్యలు రావచ్చు. అందుకే ఏడాది నిండాకే గేదె, ఆవు పాలు పట్టాలి.

**ఎన్నో నెల నుంచి ఇతర ఆహార పదార్థాలను పెట్టొచ్చు?**

ఆరు నెలల తరవాత ఘన పదార్థాలను ఇవ్వడం మొదలుపెట్టాలి. బియ్యం జావ మొదట అలవాటు చేయాలి. అది తేలిగ్గా అరుగుతుంది. దాన్ని ఎలా తయారు చేయాలంటే... ముందుగా బియ్యాన్ని ఓ ఆరు గంటలు నానబెట్టి... తరువాత నీడలో ఆరబెట్టి పొడి చేయాలి. బియ్యం నానడం వల్ల త్వరగా అరుగుతుంది. ఈ పొడిలో నీళ్లు కలిపి జావలా కాయాలి. ఇది ఎంత పల్చగా ఉంటే అంత మంచిది. ఉగ్గు అనేది ఎనిమిది నెలల తరువాత పెట్టాలి. దీనికోసం మూడు కప్పుల బియ్యానికి కప్పు పప్పు తీసుకోవాలి. వీటిని రాత్రంతా నానబెట్టి ఆతరువాత ఆరబెట్టి పొడి చేసుకోవాలి. దీన్ని ఉడికించి పెట్టొచ్చు. దీంతోపాటు పసిపిల్లలకు రాగులు చాలా మంచివి. వీటిని మొలకలు కట్టించి... కాస్త వేయించి పొడి చేసి జల్లించాలి. దీన్ని జావలా చేసి అందివ్వాలి. ఇలా ఇవ్వడం వల్ల ఆకలి పెంచే ఏఆర్ఎస్ అనే ఎంజైము జీర్ణాశయంలో విడుదలవుతుంది. అలానే చిన్నారులకు ఏ చిరుధాన్యాలు పెట్టినా ఇలానే మొలకలు కట్టించి ఇవ్వాలి. అన్నీ ఒకేసారి కాకుండా ఒకదాని తరువాత మరొకటి పెంచుకుంటే మంచిది. అలానే ఎనిమిదో నెల నుంచీ పొట్టుతీసి సన్నగా తురిమిన బంగాళాదుంప, క్యారెట్ వంటివీ ఈ జావలో కలపొచ్చు. బాగా పండిన అరటి, సపోట, బొప్పాయి మంచివి. ఏడో నెల నుంచి ఈ పండ్లు అలవాటు చేయొచ్చు. తొమ్మిదో నెల రాగానే ఉడికించిన గుడ్డులోని పసుపు సొన పెట్టాలి. తొలిసారి రెండు చెంచాలు తినిపించాలి. వారికి పడుతుందో లేదో ఓ రెండుమూడు రోజులు గమనించాలి. పన్నెండు నెలలు నిండాక పూర్తిగా గుడ్డును పెట్టొచ్చు. అలానే చేపలు కూడా ఏడాది నిండాకే అలవాటు చేయాలి.

డీహైడ్రేషన్ రాకుండా నీళ్లు తాగించమంటారు ఎప్పట్నుంచీ అలవాటు చేయాలి? ..తల్లిపాలు తాగే పిల్లలకు ఆరు నెలల వరకూ నీళ్లేమీ తాగించాల్సిన అవసరం లేదు. పోత పాల పిల్లలకు కాచి చల్లార్చిన నీళ్లు మధ్య మధ్యలో ఇస్తూనే ఉండాలి. ఏడో నెల నుంచైతే ఏ చిన్నారులకైనా పప్పులు, కూరగాయలు ఉడికించిన నీళ్లు తాగించడం అలవాటు చేయాలి. వాటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.

వీటిని అంత త్వరగా ఇష్టపడరు కానీ.. తప్పనిసరిగా తాగించాలి.



# మంచూరియా గ్రేవీ..

ఇంట్లో వెజ్ మంచూరియా చేయడం తెలుసు. అయితే దానికి సంబంధించిన గ్రేవీ తయారీ మాత్రం సరిగ్గా కుదరడంలేదు. ఇందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి?

మంచూరియా గ్రేవీ కోసం సన్నగా తరిగిన ఉల్లికాడలూ, అల్లం, వెల్లుల్లీ, పచ్చిమిర్చీ, సోయా సాస్, వెనిగర్, కూరగాయలు ఉడికించిన నీరూ, మిరియాల పొడీ, తగినంత ఉప్పు తీసుకోవాలి. ప్రత్యేకమైన రుచి కావాలనుకుంటే సాధారణ వెనిగర్‌కు బదులు బాల్సమిక్ వెనిగర్ వాడుకోవచ్చు. మొదట ఉల్లికాడలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని నూనెలో వేయించుకోవాలి. తరవాత నీళ్లూ, సోయాసాస్, ఉప్పు, మిరియాల పొడీ వేసుకోవాలి. తరవాత చెంచా మొక్కజొన్న పిండిని కొద్దిగా నీళ్లలో కలిపి ఈ గ్రేవీలో వేయాలి. ఇది మనకు ఎంత చిక్కగా కావాలనుకునేదాన్ని బట్టి అంతసేపు ఉడికించుకోవాలి. గ్రేవీ రుచికరంగా రావాలంటే నీళ్లకు బదులు కూరగాయలు ఉడికించిన నీరు వాడుకోవచ్చు. ఇది చిక్కగా అయ్యాక ముందుగానే వేయించుకున్న మంచూరియా వేసి, రెండు నిమిషాల పాటు ఉడకనివ్వాలి. ఇప్పుడు చిటికెడు ఉప్పూ, పంచదారతోపాటు చెంచా వెనిగర్ వేసుకుంటే సరిపోతుంది. ఒకవేళ గ్రేవీ పలచబడినట్లు అనిపిస్తే ఇంకొంచెం మొక్కజొన్నపిండిని నీళ్లలో కలిపి అందులో వేస్తే చాలు.

అలాగే మంచూరియా ఉండల తయారీలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. సన్నగా తరిగిన కూరగాయ ముక్కలకు రెండు చెంచాల చొప్పున మైదా, మొక్కజొన్నపిండీ, ఉప్పూ, మిరియాల పొడి కలిపి 15 నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. కూరగాయల ముక్కల నుంచి వచ్చిన నీటితో చక్కగా ఉండలు చేసుకోవచ్చు. ఒకవేళ మైదా మొక్కజొన్నపిండి తక్కువైతే నీరు ఎక్కువగా వచ్చి ఉండ కట్టడానికి వీలుకాదు. అంతేకాదు ఉండలు నూనెలో వేయగానే విడిపోతాయి. అలాంటి సందేహం ఉన్నప్పుడు కోడిగుడ్డు తెల్లసొన రెండు చెంచాలు కలుపుకోవచ్చు. ఉండలను ఓ అర నిమిషం పెద్ద మంటపై ఉంచి.. తరవాత మంట తగ్గించి వేయించుకుని తీసుకుంటే చాలు.

# ట్రంప్ ప్రతీకార సుంకాలు.. నష్టాల్లో మొదలైన స్టాక్ మార్కెట్లు..



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. భారత్‌పై 26శాతం ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ సుకాల ప్రభావం గురువారం భారత స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడింది. దాంతో మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ప్రారంభంలోనే మార్కెట్లు నష్టాలతో మొదలయ్యాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ప్రస్తుతం సెన్సెక్స్ 343.75 పాయింట్లు పతనమై.. 76,273.69 పాయింట్ల వద్ద ట్రేడ వుతున్నది. నిఫ్టీ 88.15 పాయింట్లు తగ్గి.. 23,244.20 వద్ద కొనసాగుతున్నది. ట్రేడింగ్‌లో దాదాపు 106 షేర్లు లాభపడగా.. 234 షేర్లు పతనమయ్యాయి. సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ లాభాల్లో కొనసాగుతున్నాయి. ఇక బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, విప్రో, టాటా మోటార్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే వరుస నష్టాలతో లక్షల కోట్ల సంపద ఆవిరి కాగా.. గురువారం సైతం భారీగా నష్టాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే, అంతర్జాతీయ మార్కెట్లు సైతం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. సుమారు నాలుగు శాతం నాస్డాక్ ఫ్యూచర్స్ డౌన్ అయ్యాయి. స్ట్రెయిట్ టైమ్స్, హంగ్‌సెంగ్, నిక్కీ225 నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికాకు ముఖ్యమైన భాగస్వామి అయినప్పటికీ.. ట్రంప్ రెండో 'టారిఫ్ కింగ్' భారత్‌ను అభివర్ణించారు. ట్రంప్ నిర్ణయం 50శాతం బేసిస్ పాయింట్లకుపైగా ప్రభావితం చేయగలదని అంతర్జాతీయ బ్రోకింగ్ సంస్థ మాక్వేరీ పేర్కొంది. 26 శాతం సుంకం భారతదేశ జీడీపీపై 30 బిలియన్ల మేర ప్రభావం చూడపే అవకాశం ఉందని పేర్కొంది.




## జాబ్ మార్కెట్‌లో నీరసం
## మార్చిలో వైట్-కాలర్ హైరింగ్ తగ్గుముఖం




**ముంబై- నవభూమి:** దేశీయ జాబ్ మార్కెట్‌ను నీరసం ఆవహించింది. గత నెల మార్చిలో వివిధ రంగాల్లో వైట్-కాలర్ హైరింగ్ తగ్గుముఖం పట్టినట్టు ఓ తాజా నివేదికలో తేలింది. గత ఏడాది మార్చితో పోల్చితే ఈసారి 1.4 శాతం మేర నియామకాలు పడిపోయినట్టు బుధవారం విడుదలైన నౌకరీ.కామ్ రిపోర్టు చెప్తున్నది. దేశ, విదేశాల్లో నెలకొన్న పలు ప్రతికూల పరిస్థితులు.. ఆయా రంగాలను నిస్తేజంలోకి నెడుతున్నాయి. ఈ క్రమంలోనే కొత్తగా ఉద్యోగ-ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో రిటైల్, చమురు-గ్యాస్, విద్యా రంగాల్లో వైట్-కాలర్ కొలువుల్లోకి రిక్రూట్‌మెంట్లు పడిపోయాయి. నిరుడు మార్చితో పోల్చితే రిటైల్‌లో 13 శాతం, చమురు-గ్యాస్‌లో 10 శాతం, విద్యా రంగంలో 14 శాతం చొప్పున కొత్త నియామకాలు దిగజారాయని జాబ్‌స్పీక్ ఇండెక్స్ డాటా ఆధారంగా నౌకరీ.కామ్ రూపొందించిన నివేదికలో తేటతెల్లమైంది. నౌకరీ జాబ్‌స్పీక్ అనేది ఓ నెలవారీ సూచీ. ఇది నౌకరీ.కామ్ డాటాబేస్ రెజ్యూమ్‌పై రిక్రూటర్లు చేసే ఉద్యోగ సంబంధిత అన్వేషణలు, కొత్త ఉపాధి అవకాశాల ఆధారంగా భారతీయ జాబ్ మార్కెట్, నియామక కార్యకలాపాలను ప్రతిబింబిస్తుంది. కాగా, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఎన్నికైన దగ్గర్నుంచి.. మారిన దేశ, విదేశీ మార్కెట్ పరిస్థితులు నియామకాలను పెద్ద ఎత్తునే ప్రభావితం చేస్తున్నట్టు విశ్లేషకులు పేర్కొంటున్నారు. కఠిన వీసా నిబంధనలు, ప్రతీకార సుంకాలు, వాణిజ్య ఆంక్షలు.. కంపెనీలను దెబ్బతీస్తున్నాయంటున్నారు.

**హైదరాబాదీ యునికార్న్‌లు వెనుకంజ**

ఈ ఏడాది మార్చిలో యునికార్న్ హైరింగ్ పవర్‌హౌజ్‌గా చెన్నై నిలిచింది. చెన్నైకి చెందిన స్టార్టప్ సంస్థలు రిక్రూట్‌మెంట్లలో 29 శాతం వృద్ధిని కనబర్చాయి. ఈ విషయంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్ 23 శాతంతో రెండో స్థానంలో ఉన్నాయి. ఇక హైదరాబాద్‌లోని యునికార్న్‌లు 17 శాతంతో సరిపెట్టుకున్నాయి. కాగా, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ యునికార్న్‌లు దూకుడు మీదున్నాయి. నియామకాల్లో ఈ రంగాల సంస్థలు 36 శాతం వృద్ధిని చూపాయి. రూ.8,500 కోట్లు విలువ కలిగిన స్టార్టప్ కంపెనీలనే యునికార్న్‌లుగా పిలుస్తారన్న సంగతి విదితమే.

## తులం బంగారం లక్ష?



**న్యూఢిల్లీ-నవభూమి:** రేపోమాపో తులం బంగారం ధర లక్ష రూపాయలను చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్‌లో ఇప్పటికే ఆల్‌టైమ్ హైలో కదలాడుతున్న గోల్డ్ రేట్లను.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు మరింత పరుగులు పెట్టించే వీలుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి మరి. ఇదే జరిగితే 24 క్యారెట్ 10 గ్రాములు లక్ష రూపాయలను దాటేసే రోజు ఎంతో దూరంలో లేదనే అంటున్నారంతా. బుధవారం స్పాట్ మార్కెట్‌లో డిమాండ్ అంతగా లేకపోవడంతో ఫ్యూచర్ ట్రేడింగ్‌లో తులం విలువ రూ.154 తగ్గి రూ.90,721గా నమోదైంది. అయితే మంగళవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌పై జూన్ డెలివరీకి గోల్డ్ కాంట్రాక్ట్స్‌కుగాను ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.91,400 పలకడం గమనార్హం. అలాగే స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ తులం తొలిసారి రూ.94,150గా పలికిన సంగతి విదితమే. మరోవైపు గ్లోబల్ మార్కెట్‌లో పసిడి ధర ఔన్స్ 3,100 డాలర్లను అధిగమించింది.

**స్టాక్ నష్టాలతో..** ట్రంప్ టారిఫ్‌లు, ఆర్థిక మందగమనం భయాల నడుమ భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. దీంతో మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం పసిడివైపు చూస్తున్నారు. దీనికితోడు హోల్‌సేల్, రిటైల్ జ్యుయెల్లర్స్ నుంచి డిమాండ్ కూడా ఉండటంతో మార్కెట్‌లో పుత్తడి ధరలు వేగంగా పెరుగుతూపోతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా (జనవరి-మార్చి) 10 గ్రాముల పసిడి ధర దేశీయంగా రూ.15,200 పెరిగింది. దీంతో 1986 జూలై-సెప్టెంబర్ త్రైమాసికం తర్వాత కేవలం 3 నెలల వ్యవధిలో 18.64 శాతానికిపైగా గోల్డ్ రిటర్న్ నమోదు కావడం ఇదే తొలిసారి అయినైట్టెంది. మొత్తానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు గోల్డ్‌ను మించి సురక్షిత పెట్టుబడి సాధనం కనిపించట్లేదు. ఈ ఏడాది మొదలు బంగారం ధరలు దేశ, విదేశీ మార్కెట్లలో కొత్త రికార్డుల్ని సృష్టిస్తున్నాయి. దీని వెనకున్న ప్రధాన కారణాలను విశ్లేషిస్తే.. ట్రంప్ టారిఫ్ హెచ్చరికలతో ప్రపంచ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత వాతావరణం ఒకటి. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు, మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఆందోళనలు కూడా గోల్డ్ రేట్లను ఎగదోస్తున్నాయి. సెంట్రల్ బ్యాంక్‌లు పసిడి నిల్వలను పెంచడం, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారంపై పెడుతుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమే.

## అంబానీకే మళ్లీ ఫోర్బ్స్ కిరీటం

**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాదికిగాను ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 205 మంది భారతీయులకు చోటు దక్కింది. గత ఏడాదితో పోలిస్తే మనోళ్ల సంఖ్య మరో ఐదు పెరిగింది. భారత కుబేరుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ 9,250 కోట్ల డాల ర్ల (సుమారు రూ.7.91 లక్షల కోట్లు) సంపదతో అగ్రస్థానంలో నిలిచారు. ఆసియాలో ఆయనే నం.1 కాగా ప్రపంచ లిస్ట్‌లో మాత్రం 18వ స్థానంలో నిలిచారు. అదానీ గ్రూప్ అధిపతి గౌతమ్ అదానీ 5,630 కోట్ల డాలర్ల (రూ.4.81 లక్షల కోట్లు) ఆస్తితో దేశంలో రెండో అత్యంత ధనికుడిగా ఉన్నారు. ప్రపంచ జాబితాలో ఆయనకు 28వ స్థానం దక్కింది. జిందాల్ గ్రూప్ చైర్‌పర్సన్ సావిత్రి జిందాల్ 3,550 కోట్ల డాలర్ల (రూ.3.04 లక్షల కోట్లు) నెట్‌వర్త్‌తో మూడో స్థానంలో ఉన్నారు. అంతేకాదు, దేశంలో ఆమే అత్యంత సంపన్న మహిళ కూడా. వరల్డ్ ర్యాంకింగ్స్‌లో సావిత్రి జిందాల్ 48వ స్థానంలో ఉన్నారు. హెచ్‌సీఎల్ టెక్ వ్యవస్థాపకులు శివ్ నాడార్ (3,450 కోట్ల డాలర్లు), సన్ ఫార్మా చైర్మన్ దిలీప్ సంఘ్వీ (2,490 కోట్ల డాలర్లు) వరుసగా 4, 5 స్థానాల్లో ఉన్నారు. సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సైరస్ పూనావాలా, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా, స్టీల్ టైకూన్ లక్ష్మీ మిట్టల్, డీమార్ట్ సూపర్ మార్కెట్ల అధిపతి రాధాకిషన్ దమానీ, డీఎల్‌ఎఫ్‌కు చెందిన కేపీ సింగ్ వరుసగా టాప్-10లోని మిగతా స్థానాలను దక్కించుకున్నారు.

## అభ్యాస భవిష్యత్తుకు మార్గదర్శనం చేసేందుకు కేంబ్రిడ్జ్ దక్షిణాసియా పాఠశాలల సమావేశం




**న్యూఢిల్లీ-నవభూమి:** కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ - అసెస్‌మెంట్ లోని అంతర్జాతీయ ఎడ్యుకేషన్ సమూహం తన రెండవ వార్షిక దక్షిణాసియా కేంబ్రిడ్జ్ పాఠశాలల సమావేశాన్ని నిర్వహించింది. ఇది ఇండియా, నేపాల్, శ్రీలంక, భూటాన్, బంగ్లాదేశ్ మరియు మాల్దీవుల నుంచి 400 మంది విద్యావేత్తలు, పాఠశాలు మరియు మేధావులను ఒక్క చోటుకు చేర్చింది. ఈ ప్రాంతం మొత్తంలో కేంబ్రిడ్జ్ అర్హతలకు డిమాండ్ వృద్ధి చెందుతూ ఉండడంతో, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎడ్యుకేషన్ ల్యాండ్‌స్కేప్‌కు మార్గదర్శకత్వం చేయడంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు మరియు అభ్యాసకులకు మద్దతు ఇచ్చేందుకు కేంబ్రిడ్జ్ నిబద్ధతను ఈ సమావేశం మరింత బలోపేతం చేసింది. అదే విధంగా, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 44 మిలియన్ల కొత్త ఉపాధ్యాయులకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అవసరాన్ని గుర్తించి, కేంబ్రిడ్జ్ కొత్త ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, అర్హతలు, నైపుణ్యాలను పెంచే కోర్సులు, ప్రీ-సర్వీస్ టీచర్ శిక్షణ మరియు స్వల్పకాలిక ఇ-లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా ఈ ప్రాంతంలోని విద్యావేత్తలకు సాధికారత కల్పించేందుకు తన నిబద్ధతను చాటి చెప్పింది.

కేంబ్రిడ్జ్‌లోని ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రాడ్ స్మిత్ తన ప్రారంభ ప్రసంగంలో, పాఠ్యాంశాలు, వనరులను రూపొందించేందుకు మరియు ప్రపంచ అవసరాలకు సిద్ధంగా ఉండేలా అభ్యాసకులను సిద్ధం చేసే నూతన, వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు కేంబ్రిడ్జ్‌తో కలిసి పనిచేస్తున్నందుకు ఈ ప్రాంతాల్లోని పాఠశాల నాయకులను ప్రశంసించారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ: "కేంబ్రిడ్జ్‌లో, వేగంగా మారుతున్న ప్రపంచానికి అభ్యాసకులను సిద్ధం చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాము. దీన్ని సాధించేందుకు, మేము వృత్తిపరమైన అభివృద్ధితో ఉపాధ్యాయులకు మద్దతు ఇస్తున్నాము. అంచనాలను ముందుకు తీసుకెళ్లడానికి మేము డిజిటల్ పరీక్షలను ప్రవేశపెట్టడంతో పాటు, అభ్యాసాన్ని మెరుగుపరచేందుకు మేము కృత్రిమ మేధస్సును ని ఏకీకృతం చేస్తున్నాము. దక్షిణాసియా విద్యా నైపుణ్యానికి కేంద్రంగా మారుతుండగా, ఈ ప్రాంతంలో, అంతకు మించి విద్యా భవిష్యత్తును రూపొందించే కేంబ్రిడ్జ్ ఎర్లీ ఇయర్స్ మరియు క్లైమేట్ క్వెస్ట్ వంటి కొత్త కార్యక్రమాలను రూపొందించేందుకు పాఠశాలలతో సహకరించడం మాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. దక్షిణాసియాలోని అంతర్జాతీయ ఎడ్యుకేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ శర్మ ఇలా అన్నారు: "అత్యున్నత నాణ్యత ప్రమాణాలను కొనసాగిస్తూ, అంతర్జాతీయ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధత అచంచలమైనది. నేర్చుకోవడం, బోధన మరియు మూల్యాంకనం చుట్టూ బలమైన పునాదిని నిర్మించేందుకు మేము మా పాఠశాలలను శక్తివంతం చేస్తాము. ఈ సమావేశం ద్వారా, వేగవంతమైన సాంకేతిక, సామాజిక మరియు ఆర్థిక మార్పులతో గుర్తించబడిన యుగంలో అభ్యాసకులను సన్నద్ధం చేయడానికి- స్వీకరించడానికి మాత్రమే కాకుండా రాణించేందుకు- మనం కలిసి పనిచేయగల కొత్త మార్గాలను అన్వేషించడమే మా లక్ష్యం" అని వివరించారు. భారతదేశంలోని అభ్యాసకుల కోసం కేంబ్రిడ్జ్ ఇతర కీలక చొరవలలో, వాతావరణ స్థితిస్థాపకతను రూపొందించేందుకు క్లైమేట్ క్వెస్ట్, జాతీయ ఉన్నత స్థాయి పరీక్షల అవసరాలను తీర్చేందుకు ఒక కార్యక్రమం కేంబ్రిడ్జ్ కనెక్ట్, స్థానిక ప్రవేశ అవసరాలకు అనుగుణంగా మార్చి పరీక్షా సిరీస్, ఇంగ్లీషును నైపుణ్యంగా అభివృద్ధి చేసేందుకు ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ - అసెస్‌మెంట్ మరియు వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడానికి యంగ్ పయనీర్స్ ఉన్నాయి. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మార్క్ వింటర్‌బాటమ్, కేంబ్రిడ్జ్ అంతర్జాతీయ విద్య పరిశోధన విభాగాధిపతి సారా హ్యూస్, ఇండియా ఫర్ ఎడ్యుకేషన్ హెడ్ సంజయ్ జైన్, ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ డిజిటల్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ డైరెక్టర్ లిండ్సే నాడిన్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్య ఫ్యాకల్టీ డాక్టర్ సూ బ్రిండ్లీ, కేంబ్రిడ్జ్ 3-19 కరికులం డైరెక్టర్ అబిగైల్ బార్నెట్, సియుపిఎ (%జఖూూ%) సీనియర్ ఇంపాక్ట్ ఎవాల్యుయేటర్ అయినూర్ ఇస్మాయిల్లి కరాకోక్, ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ పాత్‌వేస్ అండ్ ప్రోగ్రెషన్ డైరెక్టర్ కెవిన్ ఎబెనెజర్ వంటి ప్రముఖ వక్తలు ప్యానెల్ చర్చలలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు సేవలు పునఃప్రారంభంతో భారతదేశంతో
## కాథే పసిఫిక్ సంబంధాలను వృద్ధి చేసుకుంటోంది




**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలోని తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ నుంచి మార్చి 31, 2025న నాన్-స్టాప్ ప్రయాణికుల సేవను పునఃప్రారంభించడంతో కాథే పసిఫిక్ భారతదేశంలో తన నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సేవలు సోమ, గురు మరియు ఆదివారాల్లో వారానికి మూడు సార్లు అందుబాటులో ఉంటాయి. హాంకాంగ్, వెలుపల వినియోగదారులకు మెరుగైన ప్రయాణ సంబంధాలను ఇది నిర్ధారిస్తుంది.

ఈ సేవలు తిరిగి ప్రారంభం కావడం ద్వారా, కాథే పసిఫిక్ ఇప్పుడు ఐదు భారతీయ నగరాలు- ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్‌ల నుంచి సేవలు అందిస్తోంది. భారతదేశం నుంచి తన స్వస్థలమైన హాంకాంగ్‌కు అనుసంధానించే కీలక క్యారియర్‌గా తన పాత్రను పటిష్టం చేస్తుంది. కాథే దక్షిణాసియా, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా రీజినల్ జనరల్ మేనేజర్ రాకేష్ రైకర్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌కు విమానాలను తిరిగి ప్రారంభించడం మా భారతదేశ విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, భారతీయ ప్రయాణికులకు మరిన్ని ఎంపికలు, ఎక్కువ కనెక్టివిటీ, ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని వివరించారు.

"ఆర్థికంగా వృద్ధి చెందుతున్న హైదరాబాద్, పెరుగుతున్న అవుట్‌బౌండ్ ప్రయాణ డిమాండ్ దీనిని మా నెట్‌వర్క్‌కు కీలకమైన అడిషన్‌గా చేస్తుంది. మేము మా కార్యకలాపాలను మెరుగుపరుచుకుంటూనే, కనెక్షన్‌లను పెంపొందించడంపైనే మా దృష్టి ఉంటుంది- ప్రజలు, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థలను దగ్గరకు తీసుకురావడం, అదే సమయంలో ప్రముఖ అంతర్జాతీయ విమానయాన కేంద్రంగా హాంకాంగ్ స్థానాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించాము" అని వివరించారు. ఈ కీలక మార్గంలో సేవలు తిరిగి ప్రారంభించడం గురించి జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పనికర్ ఇలా అన్నారు: "కాథే పసిఫిక్‌ను హైదరాబాద్‌కు తిరిగి స్వాగతించేందుకు మేము సంతోషిస్తున్నాము. హైదరాబాద్, హాంకాంగ్ మధ్య ప్రత్యక్ష విమాన సేవలను తిరిగి ప్రారంభించడం మా అంతర్జాతీయ కనెక్టివిటీలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ అభివృద్ధి ఈ రెండు డైనమిక్ ప్రాంతాల మధ్య బలమైన వ్యాపార సంబంధాలు, పర్యాటకాన్ని, సాంస్కృతిక మార్పిడిని సరళం చేస్తుంది. అదనంగా, సేవలు తిరిగి ప్రారంభం కావడం ద్వారా విలువైన బెల్లీ కార్గో సామర్థ్యాన్ని పరిచయం చేస్తుంది. ఇది హైదరాబాద్ మార్కెట్ కోసం మరింత సమయ-పరిమిత పరిష్కారాలను అందించేందుకు మాకు వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా పాడైపోయే వస్తువులు, మెయిల్ మరియు కొరియర్ సేవలు వంటి టైమ్-సెన్సిటివ్ ఉత్పత్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది" అని వివరించారు.

## పెట్రోల్ పంప్స్ దగ్గర క్రెడిట్ కార్డు వాడుతున్నారా.. జాగ్రత్త.. ఈ 5 టిప్స్ తెలియకపోతే మోసపోతారు..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలోని పెట్రోల్ పంపులు క్రెడిట్ కార్డ్ మోసానికి హాట్‌స్పాట్‌లుగా మారుతున్నాయి. కార్డ్ స్కిమ్మింగ్, మోసపూరిత లావాదేవీలు పెరుగుతున్నాయి. అందుకే ఆర్థిక సమాచారం సురక్షితంగా ఉండేలా చూసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా పెట్రోల్ పంపులు, గ్యాస్ స్టేషన్లలో క్రెడిట్ కార్డులను ఉపయోగించేటప్పుడు వినియోగదారులు ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మర్చంట్ లొకేషన్స్‌లో మీరు డెబిట్ లేదా క్రెడిట్ కార్డులు ఉపయోగించినపుడు వారు మీ వ్యక్తిగత డేటాను దొంగిలించడానికి అవకాశముంది. ఈ పద్ధతినే కార్డ్ స్కిమ్మింగ్ అంటారు. అందుకే అలాంటి ప్రదేశాలలో క్రెడిట్ కార్డును ఉపయోగించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. పెట్రోల్ పంపుల వద్ద క్రెడిట్ కార్డ్ మోసాలు నివారించడానికి 5 ముఖ్యమైన చిట్కాలు.

**1. కార్డ్ రీడర్ తనిఖీ**

మీ కార్డును స్వైప్ చేసే ముందు కార్డ్ రీడర్‌ను తనిఖీ చేయండి. అనవసర అటాచ్‌మెంట్‌లు లేదా వదులుగా ఉన్న భాగాలు ఉన్నాయేమో గమనించండి. ఎందుకంటే కొందరు మోసగాళ్లు కార్డ్ వివరాలను దొంగిలించడానికి స్కిమ్మింగ్ పరికరాలను ఇన్‌స్టాల్ చేస్తారు. అందుకే సింపుల్ "జిగల్ టెస్ట్" చేయండి. అంటే కార్డ్ రీడర్‌ను సున్నితంగా కదిలించి చూడండి. అలాగే కార్డ్ రీడర్ వంగి లేదా తారుమారు చేసినట్టు అనిపించినా అనుమానించాల్సిందే. రూల్స్ ప్రకారం రీడర్‌లు కదలకుండా స్థిరంగా ఉంటేనే సురక్షితంగా ఉన్నట్టు లెక్క.

**2. కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్**

సాధ్యమైనంతవరకూ ట్యాప్-టు-పే కార్డులు లేదా మొబైల్ వాలెట్లు వంటి కాంటాక్ట్‌లెస్ చెల్లింపు పద్ధతులను ఎంచుకోండి. ఈ పద్ధతులు స్కిమ్మింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎందుకంటే మీ కార్డ్ ఎప్పుడూ టెర్మినల్‌తో డైరెక్ట్ గా కనెక్ట్ కాదు. కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ ప్రధానంగా భారతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు విస్తృతంగా అంగీకరిస్తాయి. ఈ పద్ధతిలో లావాదేవీలను సురక్షితంగా, వేగంగా చేయవచ్చు. మోసం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి పెట్రోల్ పంపుల దగ్గర ఈ ఆప్షన్ ఉందేమో అడగండి.

**3. లావాదేవీల తనిఖీ**

ఏవైనా అనధికార లావాదేవీలను గుర్తించడానికి మీ బ్యాంక్, క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా సమీక్షించండి. ఏదైనా తేడాగా అనిపిస్తే వెంటనే మీ బ్యాంకు లేదా సంబంధింత ఆర్థిక సంస్థకు తెలియజేయండి. ఈమెయిల్ లేదా %ూమీూ% ద్వారా లావాదేవీ హెచ్చరికలను సెటప్ చేసుకోవడం ద్వారా ట్రాన్సాక్షన్స్ ట్రాకింగ్ చేసుకోవచ్చు. మోసాన్ని అరికట్టేందుకు, పరిమితం చేసేందుకు ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

**4. అప్రమత్తంగా ఉండండి**

చెల్లింపు చేసేటప్పుడు మీ కార్డును నిశితంగా పరిశీలించండి. లావాదేవీ మీ సమక్షంలోనే పూర్తయిందో లేదో.. కార్డును వెంటనే తిరిగి ఇచ్చారో.. లేదో.. నిర్ధారించుకోండి. ఇలా నిఘా పెట్టడం వల్ల కార్డ్ క్లోనింగ్ లేదా అనధికార స్వైపింగ్ వంటి మోసాల అవకాశాలను అరికట్టవచ్చు. పేమెంట్స్ మెషీన్ లోపల ఉందని చెప్తే నమ్మకండి. దానిని మీ వద్దకే తీసుకురావాలని అడగండి. అవతలి వ్యక్తి చేతిలో క్రెడిట్ కార్డు ఉన్నంతసేపు ఓ కన్నేసి ఉంచండి.

**5. పెట్రోల్ బంకులు**

సాధ్యమైనప్పుడల్లా సీసీ కెమెరాలు, శిక్షణ పొందిన సిబ్బంది ఉన్న ప్రసిద్ధి చెందిన పెట్రోల్ బంకులనే ఎంచుకోండి. ఇలాంటి స్టేషన్లు మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడే అవకాశం తక్కువ.

## నూతన ప్లెజర్ ప్రొడక్ట్ విస్తరణతో లైంగిక ఆనందపు విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకున్న స్కోర్




**న్యూఢిల్లీ-నవభూమి:** టిటికె హెల్త్‌కేర్‌కు చెందిన బ్రాండ్ స్కోర్, నూతన శ్రేణి ప్లెజర్ ఉత్పత్తులతో తన ఉత్పత్తి శ్రేణిని వ్యూహాత్మకంగా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇది 1950 నుంచి కొనసాగిస్తున్న లైంగిక ఆనందపు వారసత్వంతో, టిటికె హెల్త్‌కేర్ ఈ విభాగంలో మార్గదర్శకత్వాన్ని వహిస్తోంది. అలాగే, 2012 నుంచి అందుబాటులోకి వచ్చిన స్కోర్, అప్పటి నుంచి ఈ రంగంలో భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది. వీడియోను ఇక్కడ చూడండి: [https://youtu.be/U30WgeQSDMc]

ఈ విస్తరణతో, అభివృద్ధి చెందుతున్న సాన్నిహిత్యం, ఆనందాల విభాగంలో స్కోర్ ఉనికిని మరింత సుస్థిరం చేస్తుంది. ఎందుకంటే, మారుతున్న వినియోగదారుల వైఖరులు, వృద్ధి చెందుతున్న బహిరంగతకు బ్రాండ్ ప్రతిస్పందిస్తూనే ఉంది- ముఖ్యంగా జెన్ జీ, మిలీనియల్ యువత అవసరాలకు అనుగుణంగా ఇది స్పందిస్తోంది. భారతదేశంలో లైంగిక వెల్నెస్ విభాగం వేగంగా వృద్ధి చెందుతూ, వివేకవంతమైన ఇ-కామర్స్ అందుబాటు, పెరుగుతున్న డిజిటల్ అక్షరాస్యత ద్వారా ప్లెజర్ ఉత్పత్తులు మరింత ప్రధాన స్రవంతిలోకి వస్తున్నాయి. స్కోర్ 2019లో కపుల్ టాయ్స్‌ను విడుదల చేయడం ద్వారా ప్లెజర్ విభాగంలోకి అడుగుపెట్టింది. ఆ సమయంలో ఇంటిమసీ ఉత్పత్తులకు ఇ-కామర్స్ స్వీకరణ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. నేడు, మార్కెట్ అధిక రెండంకెల వార్షిక వృద్ధిని చూస్తుండటం, వినియోగదారులు సురక్షితమైన, వినూత్నమైన ప్లెజర్ ఎంపికలను చురుకుగా కోరుకుంటూ ఉండడంతో, ఈ విస్తరించిన లైనప్ FY25లో ఆన్‌లైన్ ఆకర్షణ, మొత్తం కేటగిరీ సహకారాన్ని గణనీయంగా పెంచుతుందని స్కోర్ అంచనా వేస్తోంది. కొత్తగా ప్రారంభించబడిన, క్యూరేటెడ్ ఎస్‌కేయుల శ్రేణి ధర 700, ?5,000ల మధ్య ఉంది. ఇది వినియోగదారులకు మూడు కీలక వర్గాలలో- సోలో ప్లే, కపుల్ ప్లే మరియు ఫోర్‌ప్లే ఎన్‌హ్యాన్స్‌మెంట్ - ప్రీమియం, ఇంకా యాక్సెస్ చేయగల ఎంపికను అందిస్తుంది. అన్ని ఉత్పత్తులు మెడికల్-గ్రేడ్ సిలికాన్‌ను ఉపయోగించి తయారు చేశారు. కఠినమైన నాణ్యత తనిఖీల అనంతరం సురక్షితమైన, ట్రావెల్- ఫ్రెండ్లీ ప్యాకేజింగ్‌లో వస్తాయి- ఇవి సురక్షితమైనవి, పరిశుభ్రమైనవి మరియు రోజువారీ వినియోగానికి అనుకూలమైనవి అని నిర్ధారిస్తాయి. ఈ ఆఫరింగ్‌లు లోతైన వినియోగదారు అవగాహనను ప్రతిబింబిస్తాయి. భావోద్వేగాలు, శారీరక అవసరాలను తీర్చడానికి కార్యాచరణ, డిజైన్, స్థోమతను మిళితం చేస్తూ భారతీయ మార్కెట్లో ప్రత్యేకంగా నిలుస్తాయి.

కొత్తగా విడుదలైన ఉత్పత్తులు:

టీషర్- లక్ష్య ఉద్దీపనను, ఉల్లాసభరితమైన అన్వేషణ కోసం రూపొందించబడిన ఎర్గోనామిక్‌గా రూపొందించబడిన, వేలి ఆకారపు ఫోర్‌ప్లే మసాజర్.

విభర్- ఎల్ఇడి డిస్‌ప్లేతో వాండ్-స్టైల్ మసాజర్. ఇది వినియోగదారులకు మల్టిపుల్ ఇంటెన్సిటీస్ మరియు బ్యాటరీ స్థాయిలను సులభంగా నావిగేట్ చేయడానికి అనుమతిస్తుంది. ఆనందాన్ని సహజంగా, అనుకూలీకరించదగినదిగా చేస్తుంది.

ఆర్మర్- ఫుల్-కాంటాక్ట్ స్టిమ్యులేషన్, అధిక సెన్సిటివిటీ కోసం రెండు వైపులా మరియు పైభాగాన్ని కవర్ చేసే 360-డిగ్రీ సెన్సేషన్‌ను అందించే రీఛార్జబుల్ మసాజ్ స్లీవ్.

ట్రెమర్స్- ఇద్దరు భాగస్వాములకు ఆనందాన్ని పెంచడానికి రూపొందించిన డ్యూయల్-మోటార్ వైబ్రేటింగ్ రింగ్.

వేవ్స్- పరస్పర సంతృప్తి కోసం రూపొందించిన స్టిమ్యులేటర్.

## పుప్పొడి అలెర్జీలను ఎదుర్కోవడం నుంచి ముక్కు కారడాన్ని అడ్డుకునే పరిష్కారాల వరకు





**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలో అలెర్జీలు పెరుగుతుండగా, 22% మంది కౌమారదశలో ఉన్నవారు గవద జ్వరంతో బాధపడుతున్నారు అలాగే, 34 మిలియన్లకు పైగా ఆస్తమాతో పోరాడుతున్నారు. వాతావరణంలో మార్పు, పుప్పొడి స్థాయి పెరగడం, అలెర్జీ సీజన్లను కొనసాగడం ద్వారా సమస్యను మరింత తీవ్రం చేస్తుంది. పుప్పొడి, అలర్జీని ప్రేరేపించే ఒక ప్రధాన అంశం కాగా, ప్రపంచవ్యాప్తంగా 12-40% మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో పుప్పొడి సీజన్లు సున్నితత్వం కలిగిన వ్యక్తులలో తీవ్రమైన పరిణామాన్ని చూపిస్తుంది. పుప్పొడి వాతావరణంలో మరింత బహిర్గతం అవుతున్న నేపథ్యంలో, ఎక్కువ అవగాహన, సకాలంలో రోగ నిర్ధారణ మరియు ప్రభావవంతమైన నిర్వహణ అవసరం కూడా పెరుగుతుంది. దీనికి సంబంధించి డైసన్ ఇంజనీర్ ఒమర్ అలీ కీలకమైన అంశాలను వివరిస్తూ, "నిరంతర తుమ్ములు, ముక్కు కారటం, కళ్ల నుంచి నీరు కారడం, గొంతు దురద వంటి సమస్య ఏడాదిలోని కొన్ని సీజన్లతో ముడిపడి ఉంటే, మీకు పుప్పొడి అలెర్జీ లేదా సున్నితత్వం ఉందని అర్థం చేసుకోవచ్చు. పుప్పొడి సీజన్ వసంత కాలంలో మాత్రమే ఉంటుందనేది ఒక సాధారణ అపోహ. అయితే, మీరు ఉంటున్న ప్రాంతం, వాతావరణానికి అనుగుణంగా, వివిధ మొక్కలు వేర్వేరు సీజన్లలో, వివిధ వ్యవధులలో వృద్ధి చెందుతాయి మరియు పరాగసంపర్కం చేస్తాయి. కనుక, పుప్పొడి ఇప్పటికీ ఏడాది పొడవునా ఉంటుంది" అని వివరించారు. వెంట్రుకలకు అంటుకున్న పుప్పొడి కణాలను సూక్ష్మదర్శినిలో చూడవచ్చుమీ అలెర్జీ ట్రిగ్గర్‌లను అర్థం చేసుకోవడం ద్వారా మీరు సమస్యను బాగా అంచనా వేసుకోగలగడంతో పాటు అవసరమైన జాగ్రత్తలు తీసుకోగలుగుతారు.

అలెర్జీ సమస్యను ముందుగానే అంచనా వేయడం రుతువులకు మించి, ఉష్ణోగ్రత, రోజులో సమయం, తేమ మరియు వర్షం పుప్పొడి కౌంట్‌ను ప్రభావితం చేస్తాయి. చాలా మొక్కలు ఉదయాన్నే, వాతావరణం ఎండగా మరియు వేడిగా ఉన్నప్పుడు పుప్పొడిని విడుదల చేస్తాయి- ఈ పరిస్థితులు పుప్పొడి కౌంట్ పెరిగే అవకాశం ఉంది. పుప్పొడి గణనలు ఎక్కువగా ఉన్నప్పుడు బహిరంగ కార్యకలాపాలను నివారించడం వల్ల అలెర్జీ లక్షణాల మంటను తగ్గించడం చాలా సులభం. డైసన్ గ్లోబల్ డస్ట్ స్టడీ ప్రకారం, కేవలం 10% మంది మాత్రమే పుప్పొడిని నివాసాల్లోని ధూళి అని భావిస్తారు. పుప్పొడి కణాలు వ్యక్తుల జుట్టు, బట్టలు, పెంపుడు జంతువులకు కూడా అంటుకుంటాయి అలాగే, ఇంటికి తీసుకురావచ్చు.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

11 హైదరాబాద్ శుక్రవారం 04 । ఏప్రిల్ । 2025




# చైనా ఆక్రమిస్తోందన్న రాహుల్.. ఒక్క ఇంచు పోలేదన్న ఎంపీ ఠాకూర్

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత భూభాగానికి చెందిన 4 వేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని చైనా ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాల వల్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిననున్నట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమా ధానం ఇవ్వాలని రాహుల్ డిమాండ్ చేశారు. జీరో అవర్‌లో ఎంపీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో చైనాకు ఇంచు స్థలాన్ని కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే భారత భూభాగాన్ని చైనా ఆక్రమించినట్లు ఆరోపించారు.భారత్, చైనా మధ్య జరుగుతున్న 75వ దౌత్య వార్షికోత్సవ సంబరాలను రాహుల్ గాంధీ తప్పుపట్టారు. 4 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగంపై చైనా అడుగు వేసిందని, చైనీస్ అంబాసిడర్‌తో కలిసి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడం షాక్‌కు గురిచేసిందని, చైనా ఆక్రమించిన ఆ స్థలంలో ఏం జరుగుతోందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. మన భూభాగాన్ని మనం వెనక్కి తీసుకోవాలన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఆటో, ఫార్మా, వ్యవసాయ పరిశ్రమలపై ప్రభావం పడనున్నట్లు చెప్పారు. చైనా ఆక్రమించిన భూమి గురించి కానీ, అమెరికా విధిస్తున్న సుంకాల గురించి కానీ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నదో ప్రభుత్వం వెల్లడించాలని రాహుల్ అడిగారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ కౌంటర్ ఇచ్చారు. ఎవరి హయాంలో ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనా ఆక్రమించిందని ప్రశ్నించారు. హిందీ-చీనీ భాయ్ భాయ్ అంటూనే వెన్నుపోటు పొడిచిందెవరని ప్రశ్నించారు.

# దీదీ సర్కారుకు సుప్రీం కోర్టు బిగ్ షాక్.. ఆ 25 వేల మంది టీచర్ల నియామకాలు రద్దు



**న్యూఢిల్లీ-నవభూమి:** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నిమాయక కుంభకోణం కేసులో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. 2016 నాటి స్టేట్ లెవెల్ సెలక్షన్ టెస్ట్ నియమాక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఆ ప్రక్రియ ద్వారా ఎంపికైన 25 వేల మంది ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యోగాలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. అలాగే దీని ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లు ఇప్పటి వరకు పొందిన జీతాలను తిరిగి వాపసు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.2016 సంవత్సరంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్షను నిర్వహించింది. దీని ద్వారానే ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12వ తరగతు వరకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియమించుకోవాలనుకుంది. అయితే మొత్తంగా 24, 650 ఖాళీల భర్తీ కోసం ఈ పరీక్ష పెట్టగా.. 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఇలా తుది ఎంపికలో మొత్తంగా 25 వేల 753 మందిని సెలెక్ట్ చేసుకుని.. వారికి అపాయింట్‌మెంట్ లెటర్లను పంపించింది. అయితే ఈ నియమాక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి.దీనిపై దర్యాప్తు చేపట్టాలంటూ అనేక న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈక్రమంలోనే సుప్రీం కల్గజేసుకుని ఈ పిటిషన్లపై విచారణ నిమిత్తం కోల్‌కతా హైకోర్టులో ప్రత్యేక డివిజన్ బెంచ్ ఏర్పాటు చేసింది. అలా ఈ బెంచ్ సుదీర్ఘ విచారణ జరిపి.. నియామకాల్లో అవకతవకలు జరిగాయని తేల్చింది. అందుకే దాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా ఎంపికనై వారందరినీ ఇంటికి పంపించి వేస్తూనే.. వారు తీసుకున్న జీతాలను సైతం తిరిగి ఇచ్చేయాలని తీర్పును ఇచ్చింది. అంతేకాకుండా ఆ నిమాయకాల స్థానంలో కొత్త ప్రక్రియ ప్రారంభించాలని చెప్పింది. దీంతో సర్కారు సుప్రీం కోర్టును ఆశ్రయించింది.నేడు విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కోల్‌కతా హైకోర్టు తీర్పును సమర్థించింది. పశ్చిమ బెంగాల్ సర్కారు చేపట్టిన ఈ నియమాక ప్రక్రియలో అవకతవకలు జరగడం నిజమంటూనే వాటిని రద్దు చేస్తున్నట్లు తీర్పును ఇచ్చింది. ముఖ్యంగా సీజేఐ సంజీవ్ ఖన్నా మరియు జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం.. ఈ కేసులో వాస్తవాలను పరిశీలించామని, మొత్తం ఎంపిక ప్రక్రియలో అవకతవకలు, మోసం ఉన్నాయని పేర్కొంది. అయితే వారందరి వద్ద నుంచి వేతనాలను వెనక్కి తీసుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. అలాగే కొత్త ఎంపికను సైతం త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# గుజరాత్‌లో కూలిన జాగ్వార్ యుద్ధ విమానం.. పైలట్ మృతి..



**న్యూఢిల్లీ-నవభూమి:**గుజరాత్‌లో యుద్ధం విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయింది. జామ్‌నగర్‌లో బుధవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన పైలట్ మృతి చెందగా.. మరొకరు గాయపడ్డారు. ప్రస్తుతం ఆ పైలట్ ఆసుప్రతిలో చికిత్స పొందుతున్నాడు. నైట్ మిషన్‌లో భాగంగా జాగ్వార్ యుద్ధ విమానాన్ని పైలట్లు నడుపుతుండగా సాంకేతికలోపంతో ప్రమాదం చోటచేసుకుంది. ఘటనపై ప్రకటన చేసిన భారత వాయుసేన.. యుద్ధం విమానంలో ప్రయాణిస్తున్న పైలట్లు సాంకేతిక లోపం తలెత్తడంతో సురక్షితంగా కిందకు దింపే ప్రయత్నం చేశారు. ఎజెక్షన్ ప్రారంభించి వైమానిక స్థావరం, స్థానికులకు హాని జరగకుండా నివారించారు' అని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్టు చెప్పింది.ఈ ఘటనలో తమ పైలట్ మృతి తీవ్ర విచారకరమని, కష్టసమయంలో అయన కుటుంబానికి భారత వైమానిక దళం అండగా ఉంటుందని ప్రకటనలో పేర్కొంది. జామ్‌నగర్‌కు 12 కిలోమీటర్ల దూరంలోని సువర్ద గ్రామంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. సాంకేతికలోపంతో విమానం కూలిన తర్వాత కాక్‌పీట్, వెనుక భాగం వేర్వురు ప్రాంతాల్లో పడ్డాయి. అనంతరం చెలరేగిన మంటల్లో కాక్‌పీట్ దగ్ధమవుతున్నట్టు వీడియోలో కనిపిస్తోంది. రోజువారీ శిక్షణలో భాగంగా రెండు సీట్ల జాగ్వార్ యుద్ధ విమానాన్ని పైలట్లు నడిపినట్టు ఐఏఎఫ్ అధికారులు తెలిపారు.రెండు ఇంజిన్లు కలిగిన జాగ్వార్ యుద్ధ విమానం.. రన్‌వేతో లేకుండానే టేకాక్ కాగలదు. భారత వైమానిక దళం (%×ూఖీ%) విస్తృతంగా ఉపయోగించే ఈ యుద్ధ విమానాన్ని 70వ దశకంలో తొలిసారి చేర్చారు. గడిచిన కొన్నేళ్లలో అనేకసార్లు దీనిని అప్‌గ్రేడ్ చేశారు. లేజర్ గైడెడ్ బాంబులు, నైట్-విజన్ సామర్థ్యం దీని సొంతం. ఒకేసారి అనేక బాంబులు, మిసైళ్లను మోసుకెళ్లగలిగే జాగ్వార్.. అణు బాంబులు మోసుకెళ్లగలిగిన ఐఏఎఫ్‌లోని కొద్ది విమానాల్లో ఒకటి. అయితే, గతంలోనూ ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నాయి. జనవరి 2021లో ఉత్తర్ ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ వద్ద విమానం కూలిపోగా.. పైలట్ క్షణాల్లో ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. దీనికి ముందు 2017, 2018, 2019ల్లోనూ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

# బెంగళూరు రైల్వేస్టేషన్ సమీపంలో.. బీహార్ యువతిపై అత్యాచారం

**బెంగళూరు రైల్వేస్టేషన్ సమీపంలో.. బీహార్ యువతిపై అత్యాచారం**

**బెంగళూరు: -నవభూమి:**కర్ణాటక రాజధాని బెంగళూరు రైల్వే స్టేషన్ సమీపంలో బీహార్‌కు చెందిన యువతిపై అత్యాచారం జరిగింది. వెంట ఉన్న సోదరుడి వరుస వ్యక్తిని అడ్డుకుని ఆమెను లాక్కెళ్లారు. రైల్వే స్టేషన్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఒకడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్‌కు చెందిన 19 ఏళ్ల యువతి కేరళలోని ఎర్నాకుళంలో పని చేస్తున్నది. సొంత రాష్ట్రానికి వెళ్లేందుకు రైలులో బెంగళూరుకు బయలుదేరింది. ఏప్రిల్ 2న తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో కజిన్‌కు ఫోన్ చేసింది. అతడి సూచన మేరకు కేఆర్‌పురం రైల్వే స్టేషన్‌లో ఆమె దిగింది.కాగా, రైలు దిగిన ఆ యువతి తన కజిన్‌ను కలిసింది. ఫుడ్ కోసం అతడితో కలిసి రైల్వే స్టేషన్ బయటకు వచ్చింది. ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు వారిని అడ్డగించారు. ఒక వ్యక్తి కజిన్‌ను పట్టుకోగా, మరో వ్యక్తి ఆ యువతిని సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు.

# అండమాన్‌లో కలకలం.. నిషేధిత దీవిలో ప్రవేశించి వీడియో తీసిన అమెరికన్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**అండమాన్ దీవుల్లోని నిషేధ ప్రదేశంలోకి అమెరికా జాతీయుడు ప్రవేశించి, అక్కడ నమూనాలు సేకరించి, వీడియోలు తీయడం కలకలం రేపింది. ఉత్తర సెంటినల్ దీవిలోని గిరిజన నిషేధ ప్రాంతంలోకి ప్రవేశించిన అమెరికా పౌరుడ్ని అరెస్ట్ చేసినట్టు అండమాన్ నికోబార్ దీవుల పోలీసులు తెలిపారు. మార్చి 31న మిఖాయిల్ విక్టోరోవిచ్ పాలియాకోవ్ (24) అనే అమెరికన్ ఎటువంటి అనుమతి లేకుండా సెంటినల్ దీవిలోకి వెళ్లడంతో సీఐడీ అరెస్ట్ చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. మార్చి 26న పోర్ట్ బ్లెయిర్‌కు చేరుకున్న పాలియాకోవ్.. కుర్మా దేరా బీచ్ నుంచి నార్త్ సెంటినెల్ ద్వీపానికి వెళ్లాడని చెప్పారు.

మార్చి 29న అర్ధరాత్రి 1 గంట తర్వాత కుర్మా దేరా బీచ్ నుంచి బోటులో కొబ్బరి బొండాలు, కోకోకోలా క్యాన్లు నింపుకుని సెంటినెల్ దీవికి బయలుదేరి.. ఉదయం 10 గంటలకు అక్కడకు చేరుకున్నాడని తెలిపారు. కొబ్బరి బొండాలు, కోకోకోలాను అక్కడ సెంటినెల్స్‌కు ఇవ్వడానికి తీసుకెళ్లినట్టు గుర్తించారు. బైనాక్యులర్స్ ఆ ప్రాంతాన్ని సర్వే చేస్తూ... ఒక గంట పాటు సముద్రం ఒడ్డున ఉండి, గిరిజనుల దృష్టిని ఆకర్షించడానికి ఈల వేశాడు కానీ ఎటువంటి స్పందన రాలేదన్నారు.కేవలం ఐదు నిమిషాల పాటు తీరంలో దిగి.. తన వెంట తీసుకొచ్చిన వాటిని అక్కడ వదిలిపెట్టారు. అనంతరం ఇసుక నమూనాలను సేకరించి, ఒక వీడియో రికార్డ్ చేసి తిరిగి తన పడవలోకి ఎక్కారని పోలీస్ అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 1 గంటకు తిరుగు ప్రయాణం ప్రారంభించి, సాయంత్రం 7 గంటలకు కుర్మ దేరా బీచ్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో స్థానిక మత్స్యకారులు ఆయనను చూశారని పోలీసులు పేర్కొన్నారు. దీనిపై అండమాన్ డీజీపీ హెచ్‌ఎస్ ధలివాల్ మాట్లాడుతూ.. 'నిషేధిత గిరిజన ప్రాంతానికి ఎందుకు వెళ్లాడని తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నాం.. అండమాన్ దీవుల్లోని ఏ ఏ ప్రాంతాల్లోకి వెళ్లాడని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాం.. పోర్టు బ్లెయిర్‌లో అతడు దిగిన హోటల్ సిబ్బందిని కూడా ప్రశ్నిస్తున్నాం' అని అన్నారు.నిందితుడు తన ప్రయాణాన్ని చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. సముద్ర పరిస్థితులు, ఆటుపోట్లు, కుర్మా దేరా బీచ్ నుంచి అందుబాటులో ఉన్న మార్గాలపై పరిశోధనలు నిర్వహించాడని చెప్పారు. తన ప్రయాణానికి జీపీఎస్ నేవిగేషన్ వ్యవస్థను వినియోగించుకున్నట్టు వివరించారు. తదుపరి విచారణ కోసం కోర్టు ఆదేశాలతో ప్రస్తుతం మిఖాయిల్ పోలీస్ కస్టడీలో ఉన్నారు. అయితే, అతడు అండమాన్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి కాదని, జనవరిలో ఒకసారి, గతేడాది అక్టోబరులోనూ వచ్చాడని పోలీసులు పేర్కొన్నారు. అప్పుడు కూడా చిన్న పడవ ద్వారా సెంటినల్ దీవికి వెళ్లేడానికి ప్రయత్నించగా.. హోటల్ సిబ్బంది అడ్డుకున్నారు. జనవరిలో వచ్చినప్పుడు జరవా జాతికి చెందిన గిరిజనులను వీడియో తీసినట్టు తెలిసింది.

# మంచాన్నే కారుగా మార్చేసిన వ్యక్తి..

## రోడ్డుపై ఎలా పరుగులు పెట్టిస్తున్నాడో చూడండి!



**పశ్చిమ బెంగాల్- నవభూమి:** మనం ఇప్పటి వరకు ఎన్నో రకాల కార్లను చూశాం. ద్విచక్ర వాహనాన్ని కొందరు కారుగా మార్చగా.. మరికొందరు సైకిల్, ఇతర వాహనాలను సైతం తమ వసతులకు తగినట్లుగా కార్లుగా మలుచుకుం టున్నారు. అది మాత్రమే కాదండోయ్.. వాహనాలనే ఇల్లుగా మార్చుకుని ప్రయాణించే వాళ్లను కూడా మనం చాలానే చూశాం. కానీ మనం ఇప్పుడు చూడబోయే వ్యక్తి మాత్రం తాను ప్రతి రోజూ పడుకునే మంచాన్నే కారుగా మార్చుకున్నాడు. మంచంపై రెండు పిల్లోలు పెట్టి మరీ దాని మధ్యలో కూర్చుని నడుపుతూ.. వాహన దారులందరికీ షాక్ ఇస్తున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి చాలా విభిన్నంగా ఆలోచించి తనకు నచ్చిన రీతిలో ఓ కారును తయారు చేసుకున్నాడు. ముఖ్యంగా తాను రోజూ పడుకునే మంచాన్నే కారుగా మార్చుకున్నాడు. తల చేసే వైపు డ్రైవింగ్ సీట్ ఏర్పాటు చేసి.. కాళ్లు చాపే వైపు రెండు అద్దాలను పెట్టాడు. ఆ మంచంపై రెండు పిల్లోస్ కూడా పెట్టి ఆ కారును రోడ్డుపైకి తీసుకు వచ్చాడు. అంతేనా దాన్ని నడుపుతూ.. రోడ్డుపై రయ్యు రయ్యుమని పరుగులు పెట్టించాడు. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ షాక్ అయ్యారు.

# భారత్‌పై ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ.. ఈ రంగాలపై ఎఫెక్ట్



**వాషింగ్టన్- నవభూమి:**అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతున్నాయి. అమెరికా ఎగుమతి చేసే వస్తువులపై ఇతర దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ఆయా దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపైనా తాము కూడా సుంకాలు విధిస్తామని తేల్చి చెప్పారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఈ టారిఫ్‌లు అమలు చేస్తామని పేర్కొన్న ట్రంప్.. ఆ నిర్ణయాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. ట్రంప్ టారిఫ్‌ల ప్రకటనతో భారత్‌లోని పలు రంగాలపై తీవ్ర ప్రభావం పడనుంది. అయితే అంచనాలను మించి భారత్‌పై సుంకాల బాంబులు వేశారు. తమకు భారత్ వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే ఉన్న ట్రంప్.. సుంకాల విషయంలో మాత్రం ఏ మాత్రం కనికరం చూపించలేదు.అయితే అమెరికా ఉత్పత్తి చేసే వస్తువులపై ఆయా దేశాలు విధించే టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం వరకు మాత్రమే సుంకాలు వసూలు చేయనున్నట్లు ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ సగటున 52 శాతం సుంకాలు విధిస్తున్నండగా.. తాము మాత్రం కేవలం 26 శాతం సుంకాలు మాత్రమే వేస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ టారిఫ్‌ల నిర్ణయంతో భారత్‌లోని వ్యవసాయ అనుబంధ, ఫార్మా ఉత్పత్తులపై కీలక ప్రభావం పడనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**వ్యవసాయం, డెయిరీ, సీఫుడ్**

గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్-జీటీఆర్ఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. ట్రంప్ విధించిన టారిఫ్‌ల కారణంగా భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వ్యవసాయ రంగ వస్తువులపై ఎక్కువ ప్రభావం ఉంటుందని తెలుస్తోంది. రొయ్యలు, ఇతర సీఫుడ్ ఉత్పత్తులకు అమెరికా ప్రధాన దిగుమతిదారుగా ఉంది. గతేడాది భారత్ నుంచి అమెరికాకు చేపలు, ఇతర ప్రాసెస్డ్ సీఫుడ్ ఎగుమతుల విలువ 2.58 బిలియన్ డాలర్లుగా ఉండగా.. తాజాగా వాటిపై సుంకాలు విధించడం వల్ల అమెరికా మార్కెట్లలో వీటి ధరలు పెరిగి డిమాండ్ తగ్గిపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు.. వివిధ రంగాల వారీగా భారత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు వేర్వేరుగా ఉండనున్నాయి. తాజా నిర్ణయంతో భారత డెయిరీ ఉత్పత్తులపై టారిఫ్‌లు 38.23 శాతానికి పెరిగాయి. దీంతో అమెరికాలో భారత పాల ఉత్పత్తులైన వెన్న, నెయ్యి, పాలపొడి ధరలు కూడా భారీగా పెరగనున్నాయి. భారత్ నుంచి అమెరికాకు 181.49 మిలియన్ డాలర్ల డెయిరీ ఎగుమతులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర, కోకో ఎగుమతులపైనా ఈ టారిఫ్‌ల ప్రభావం పడనుంది.

**బంగారం, టెక్స్‌టైల్స్**

భారత్ నుంచి ప్రతీ సంవత్సరం 11.88 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి, వజ్రాలతో తయారు చేసిన ఆభరణాలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. తాజాగా టారిఫ్‌ల పెంపుతో ఈ ఉత్పత్తులపై సుంకాలు 13.32 శాతానికి చేరనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికాలో వీటి ధరలు పెరగనున్నాయి. ఇక జౌళి పరిశ్రమ పైనా అధిక ప్రభావమే పడనుంది. 2023-24 ఆర్థిక ఏడాదిలో భారత్ నుంచి అమెరికాకు 9.6 బిలియన్ డాలర్ల విలువైన దుస్తులు, ఇతర టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్స్ ఎగుమతి అయ్యాయి. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో 28 శాతం అమెరికా దిగుమతి చేసుకుంటోంది.

**ఫుట్‌వేర్**

ఫుట్‌వేర్ పరిశ్రమపైనా అమెరికా సుంకాల ప్రభావం పడనుంది. భారత్ నుంచి 457.66 మిలియన్ డాలర్ల విలువైన ఫుట్‌వేర్ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా-భారత్ మధ్య ఫుట్‌వేర్‌పై సుంకాల తేడా 15.56 శాతం ఉంది. దీంతో అమెరికాలో భారత చెప్పుల ధరలు మరింత పెరగనున్నాయి. అదే జరిగితే భారత ఫుట్‌వేర్ పక్కన పెట్టి ఇతర దేశాల వైపు చూసే అవకాశాలు ఉన్నాయి.

**ఎలక్ట్రానిక్స్**

2024లో ఎలక్ట్రానిక్స్, టెలికాం రంగాలకు సంబంధించి.. 14.39 బిలియన్ డాలర్ల ఉత్పత్తులు భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యాయి. తాజా సుంకాల పెంపుతో అమెరికా మార్కెట్‌లో భారత ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. బాయిలర్లు, టర్బైన్లు, కంప్యూటర్ల ధరలు కూడా అమెరికాలో పెరగనున్నాయి.

# బొట్టు పెట్టుకోవద్దు, కంకణం కట్టుకోవద్దు

## కార్యకర్తలకు ఆదేశాలిచ్చిన డీఎంకే నేత



**చెన్నై- నవభూమి:** తమిళనాడు డీఎంకే పార్టీకి చెందిన నాయకుడు ఏ రాజా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పార్టీ ధోతి కట్టుకున్న తర్వాత కార్యకర్తలు ఎవరూ కుంకుమ పెట్టుకోకూడదని, చేతికి కనీసం కంకణం కూడా ధరించకూడదని చెప్పుకొచ్చారు. అయితే ఇంట్లో తల్లిదండ్రులు ఎవరైనా విభూతి పెడితే మాత్రం ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుండగా అంతా షాక్ అవుతున్నారు. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తూ.. రాజాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.తమిళనాడులోని నీలగిరి జిల్లాలో రెండ్రోజుల క్రితమే డీఎంకే పార్టీకి చెందిన ఓ కార్యక్రమం జరిగింది. అయితే అక్కడకు ముఖ్య అతిథిగా వెళ్లిన నాయకుడు ఏ రాజా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తనకు దేవుడిపై నమ్మకం ఉందని.. తానేమీ హిందు వ్యతిరేకిని కాదని చెప్పారు. ఆపై పేద ప్రజల చిరు నవ్వులోనే దేవుడు ఉంటాడని తమ పార్టీ వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురై చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ బొట్టు పెట్టుకున్నా, కుంకుమ ధరించిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తల్లా కనిపిస్తామని వివరించారు. వారికి మనకీ ఉన్న తేడా ప్రజలకు అర్థం కావాలంటే.. పార్టీ ధోతీ ధరించిన తర్వాత కుంకుమ పెట్టుకోకూడదని, అలాగే కంకణం కూడా ధరించకూడదని చెప్పుకొచ్చారు.

మీరంతా ఇళ్లలో పూజలు చేసుకున్నా తనకేమీ అభ్యంతరం లేదని.. ఆ సమయాల్లో బొట్టు ధరించినా ఓకే అని అన్నారు. కంకణాలు కూడా కట్టుకోవచ్చని సూచించారు. అయితే ఇళ్లలో ఉన్నప్పుడు తల్లిదండ్రులు విభూతి పెడితే తుడుచుకోవాల్సిన అవసరం లేదని.. దాన్ని పెట్టుకోవచ్చని చెప్పారు. నుదిటిపై విభూతి పెట్టే సంప్రదాయాన్ని తమిళులు దీవెనగా భావిస్తుంటారన్నారు. ఇక్కడితో ఆగకుండా ఎలాంటి ఐడియాలజీ లేని పార్టీ నాశనం అవుతుందని.. అందుకు ఉదాహరణ అన్నాడీఎంకేని అని ఏ రాజా చెప్పారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుండగా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు.ముఖ్యంగా తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి పీకే శేఖర్ బాబు దీనిపై స్పందించారు. రాజా చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అంటూనే.. పార్టీ నేత ఎంకే స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. గంతోలనూ ఏ రాజా ఇలాంటి వివాదాస్పదన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో పోల్చి అనేక గొడవల్లో ఇరుక్కున్నారు. మరోవైపు దీనిపై స్పందించిన బీజేపీ.. ఏ రాజాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకనైనా ఆయన హిందూ మతంపై కామెంట్లు చేయడం ఆపాలని నేతలు సూచించారు. కుంకుమ ధరించకూడదని చెప్పే హక్కు ఎవరికీ లేదని.. మతసామరస్యం గురించి మాట్లాడనే డీఎంకే పార్టీ హిందువుల మనోభావాలను ఎందుకు దెబ్బతీస్తుందని ప్రశ్నించారు.

# డెలివరీ బాయ్స్‌కు శుభవార్త..

## ఇక రోడ్ల పక్కనే ఏసీ గదుల్లో హాయిగా



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ, ఈ-కామర్స్ వ్యాపారం విస్తరించడంతో పోటీ తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో సామగ్రిని కస్టమర్లకు సురక్షితంగా.. వేగంగా అనుకున్న సయమానికి అందించడానికి ఎక్కువ ఒత్తిడిలో పని చేయాల్సిన పరిస్థితి ఉంది. మధ్యలో కాసేపు విశ్రాంతి తీసుకోడానికి కూడా టైమ్ ఉండదు. అయితే, ఫుడ్, ఇ-కామర్స్ సంస్థలో పనిచేసే డెలివరీ సిబ్బంది కోసం చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ శుభవార్త చెప్పింది. పని మధ్యలో వారు అలసిపోకుండా ఉండేందుకు నగరంలోని ముఖ్యమైన రహదారుల వెంబడి ఏసీ గదులు ఏర్పాటు చేయాలని గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసీసీ) నిర్ణయించింది. మొదటి దశలో ఐదు చోట్ల ఈ గదులను అందుబాటులోకి తీసుకురానున్నారు. డెలివరీ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు జీసీసీ తెలిపింది

నగరంలో ఫుడ్, ఇ-కామర్స్ డెలివరీ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇందులో దాదాపు 10 శాతం మంది మహిళలు ఉన్నారు. నిమిషాల్లో సేవలు అందించడానికి వీరు ఎంతో కష్టపడుతున్నారు. అయితే వారికి తగిన సౌకర్యాలు లేవు. పని మధ్యలో అలసట తీర్చుకోవడానికి, ఇతర అవసరాల కోసం నగరంలో సరైన వసతులు కరువయ్యాయి.

అన్నాసాలై సెకెండ్ అవెన్యూ, ఖాదర్ నవాజ్ ఖాన్ రోడ్డు, ఉత్తమర్ గాంధీ రోడ్డు, రాయపేట హైరోడ్డు వంటి ప్రాంతాల్లో డెలివరీ సిబ్బందికి సరైన భద్రత లేదు. వర్షాకాలం, వేసవిలో వారి పరిస్థితి మరింత కష్టంగా ఉంటుంది. మహిళా సిబ్బంది పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అందుకే డెలివరీ సిబ్బందికి తగిన వసతులు కల్పించాలనే డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో డెలివరీ బాయ్స్ ఇబ్బందులను గుర్తించిన కార్పొరేషన్.. విశ్రాంతి కోసం ఏసీ గదులు ఏర్పాటుచేయాలని భావించింది.

ఫుడ్, ఇ-కామర్స్ డెలివరీ సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి నడుం బిగించింది. వారికి తాగునీటి వసతి, స్మార్ట్ ఫోన్ ఛార్జింగ్, టాయ్‌లెట్, ఏసీ వసతులతో కూడిన 24 గంటలు పనిచేసే విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ గదులను నగరంలోని ప్రధాన రహదారుల వెంబడి ఏర్పాటు చేస్తారు.తొలుత కొన్ని ప్రాంతాల్లో ఈ విశ్రాంతి గదులను అందుబాటులోకి తీసుకొస్తారు. ఆ తర్వాత వాటిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని జీసీసీ భావిస్తోంది. మొదటి దశలో అన్నానగర్, నుంగంబాక్కం, రాయపేట, మైలాపూర్, త్యాగరాయనగర్ వంటి ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఈ గదుల ద్వారా మహిళా సిబ్బందికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని భావిస్తు న్నారు. దుబాయ్ వంటి దేశాల్లో ఇలాంటి ఏసీ విశ్రాంతి గదులు ఉండటం విశేషం. ఈ విషయంపై జీసీసీ కమిషనర్ కుమరగురు భరన్ ఎక్స్ (ట్విట్టర్)లో స్పందించారు. "ఇవి అమల్లోకి వస్తే చెన్నైలో డెలివరీ సేవల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరుతుంది" అని ఆయన అన్నారు.

# టర్కీలో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్..

## చిక్కుకున్న భారతీయ ప్రయాణికులు

**న్యూఢిల్లీ-నవభూమి:** లండన్ నుంచి ముంబైకి బయలుదేరిన అట్లాంటిక్ విమానం టర్కీలోని దియార్‌బాకిర్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఆ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో సుమారు 200 మందికి పైగా భారతీయ ప్రయాణికులు అక్కడ చిక్కుకు పోయారు. 16 గంటలకు పైగా పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ విమానంలోని ఒక ప్రయాణికుడు అస్వస్థతకు గురయ్యాడు. దీంతో టర్కీ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఆ తర్వాత ఆ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది.కాగా, టర్కీలోని ఆ విమానాశ్రయం విమానాల రాకపోకలకు అనువుగా లేదు. దీంతో సాంకేతిక లోపం వల్ల ఆ విమానం అక్కడి నుంచి టేకాఫ్ కాలేకపోయింది. అలాగే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి విమాన సిబ్బంది వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ఆ విమానంలోని ప్రయాణికులు ఖాళీగా ఉన్న చిన్న టెర్మినల్ బిల్డింగ్‌లో 16 గంటలకుపైగా వేచి ఉన్నారు. చిన్న పిల్లలు, మహిళలతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారు కూడా ప్రయాణికుల్లో ఉన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | శుక్రవారం | 04 । ఏప్రిల్ । 2025



# గృహ హింస కేసు.. బాంబే హైకోర్టును ఆశ్రయించిన హన్సికా మోత్వానీ

టాలీవుడ్ నటి హన్సికా మోత్వానీ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తనపై నమోదైన గృహ హింస కేసును కొట్టివేయాలని కోరుతూ బాంబే హైకోర్టులోక్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. గతేడాది ప్రశాంత్ మోత్వానీ (హన్సికా మోత్వానీ సోదరుడు) భార్య ముస్కాన్ నాన్సీ హన్సిక కుటుంబంపై గృహ హింస కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. 2024న డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు నమోదైంది.ఇందులో హన్సికా, ఆమె తల్లి మోనా మోత్వానీ తన భర్తతో వివాహం, రిలేషన్‌షిప్ విషయంలో జోక్యం చేసుకొని మనస్పర్థలు వచ్చేలా చేశారని ముస్కాన్ ఆరోపించింది. తన భర్త గృహ హింసకు కూడా పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను బెల్ పాల్సీ అనే నాడీ సంబంధిత రుగ్మత (పక్షవాతం) బారిన పడ్డానని చెప్పింది ముస్కాన్ . హన్సిక, అత్త ఆస్తి లావాదేవీలకు సంబంధించి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపింది.అయితే ఈ కేసు విషయంలో హన్సికా, ఆమె తల్లి జ్యోతి మోత్వానీ తమపై నమోదైన సెక్షన్ 498%ూ% కేసును రద్దు చేయాలని బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సరంగ్ కోట్వాల్, జస్టిస్ %ూవీ% మోడక్‌లతో కూడిన ధర్మాసనం ముస్కాన్ నాన్సీకి నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను జూలై 3కి వాయిదా వేసింది.ముస్కాన్ నాన్సీ జేమ్స్ టీవీ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. "మాతా కీ చౌకీ" సీరియల్‌లో నటించి స్టార్ అయిన ఈ భామ 2021లో ప్రశాంత్ మోత్వానీని వివాహం చేసుకుంది. అయితే ఈ జంట 2022లోనే విడిపోవాలని నిర్ణయించుకుంది.

నవచిత్ర



# ఆ సీన్‌లో అలా చేశాడు.. చాలా బాధేసిందన్న అనుప్రియ!



పోటుగాడు, పాఠశాల వంటి టాలీవుడ్ మూవీస్‌తో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. అదే సమయంలో బీటౌన్ లో టైగర్, పద్మావత్, పాంచాలి, అసుర్, ఆశ్రమ్ ప్రాజెక్టులతో ఆడియన్స్ ను తెగ మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు బిజీ బిజీగా గడుపుతుందనే చెప్పాలి! రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో ఇంటిమేట్ సీన్ షూటింగ్ లో జరిగిన అనుభవాన్ని షేర్ చేసుకుంది అనుప్రియ. ఆ సీన్ డిమాండ్ చేయకపోయినా సదరు నటుడు తనతో కావాలనే అసభ్యకరంగా బిహేవ్ చేశారని వాపోయిన ఆమె.. పూర్తి వివరాలు మాత్రం బయటపెట్టలేదు. కేవలం తన బాధను పంచుకుంది! "ఇంటిమేట్ సీన్ షూట్ చేయడానికి మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సదరు సీన్ లో నా శరీరంపై అసౌకర్యమైన దుస్తులు ఉన్నాయి. చిత్రీకరణ సమయంలో సీన్ కోసం నా నడుము పట్టుకుని కిస్ చేస్తేనే సరిపోతుంది. మేకర్స్ రాసుకున్న స్క్రిప్ట్ లో కూడా ఉంది. కానీ ఆ యాక్టర్ మాత్రం కాస్త అతిగా ప్రవర్తించాడు" అని చెప్పింది. "నడుముపై కాకుండా మరో చోట చేయి వేశాడు. అప్పుడు చాలా బాధపడ్డాను. నేను ఎందుకు అలా చేస్తున్నావని అడగొచ్చు. కానీ నేను అలా చేయలేదు. ఒకవేళ అడిగినా పొరపాటులో జరిగిందని చెబుతాడు. అందుకే ఊరుకున్నా. ఏం తిట్టలేదు. ఆ తర్వాత టేక్ లో మాత్రం అలా చేయొద్దని చెప్పాను" అని తెలిపింది. "ఆ సీన్ షూటింగ్ లో సదరు హీరో ఉద్వేగానికి లోనయ్యాడు. నేను మాత్రం కంట్రోల్ చేసుకున్నాను. నిజానికి అలా జరగకూడదు. చాలా అసౌకర్యంగా భావించాను. నా కెరీర్ లో ఇలా రెండు సార్లు జరిగింది" అని అనుప్రియ గోయెంకా చెప్పింది. ప్రస్తుతం ఆమె కామెంట్స్.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. కొద్ది రోజుల క్రితం హీరోయిన్ షాలిని పాండే చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి. ఓ సినిమా షూటింగ్ సమయంలో తాను డ్రెస్ ఛేంజ్ చేసుకుంటూ ఉంటే.. ఒక డైరెక్టర్ ఏకంగా కారవాన్ లోపలకు వచ్చేశారని తెలిపింది. అప్పుడు కూడా ఆమె పేరు చెప్పకపోగా.. సదరు వ్యక్తిపై ఫుల్ ఫైర్ అయ్యానని, గట్టిగా అరిచేశానని చెప్పింది. కానీ ఇప్పుడు అనుప్రియ జస్ట్ తాను చెప్పానని పేర్కొంది.

# చీరలో అనసూయ గ్లామర్ మాయ.. స్టన్నింగ్ లుక్



టీవీ యాంకర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ.. ఇప్పుడు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన నటి. క్షణం, రంగస్థలం, 'పుష్ప' వంటి సినిమాల్లో విలక్షణమైన పాత్రలతో నటిగా మెప్పించింది. అలాగే జబర్దస్త్ షోతో స్టార్ యాంకర్‌గా దూసుకెళ్లిన ఆమె.. ఇప్పుడు కిరాక్ బాయ్స్ అండ్ ఖిలాడీ గర్ల్స్ సీజన్ 2తో మళ్లీ ప్రేక్షకులను అలరిస్తోంది. తాజాగా అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చీర కట్టులో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. వయిలెట్ కలర్ చీరను ట్రెండీ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో కంబినేషన్ చేస్తూ, తనదైన శైలిలో కనిపించింది. ఎల్లప్పుడూ చీర యుగంలో.. అంటూ క్యాప్షన్ పెట్టిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సింపుల్ మేకప్, ముత్యాల చెవి కమ్మలు, క్యూట్ నవ్వుతో అనసూయ అందంగా మెరిసిపోయింది. ఇప్పుడు ట్రెడిషనల్ లుక్‌లోనూ గ్లామర్ చూపించడంలో అనసూయ ప్రత్యేకత కనబరుస్తోంది. ఇంతకు ముందు ఆమె వేసిన మోడ్రన్ అవుట్‌ఫిట్లు వైరల్ అయ్యాయి. అలాగే ఈ చీర లుక్ కూడా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఎన్ని డ్రెస్‌లైనా... చీరలోనే మీరు మరింత అందంగా కనిపిస్తారు.. అంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఈ లుక్‌తో పాటు ఆమె ప్రొఫెషనల్‌గా కూడా బిజీగా ఉంది. వెబ్ సిరీస్‌లతో పాటు, సినిమాలో గెస్ట్ రోల్స్ చేస్తూ అభిమానుల మద్దతు కూడగడుతోంది. రజాకర్ సినిమాలో కూడా ఆమె పాత్ర ప్రత్యేకంగా నిలిచింది. టీవీలో కూడా యాంకరింగ్ కొనసాగిస్తూ, సోషల్ మీడియాలో గ్లామర్‌తోనూ ప్రెజన్స్ మెయింటెయిన్ చేస్తోంది. అనసూయ ఫొటోలు చూస్తే.. 'సారీ గాళ్' మూడ్‌లో ఆమె మాయ చేస్తోంది అని చెప్పాలి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్, కాంపోజర్‌తో పాటు నాజూకు ఫోజులు.. అన్నీ కలిపి ఈ ఫోటోషూట్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి. ఇకపోతే ఈ ఫోటోలకు ఇప్పటికే వేల సంఖ్యలో లైక్స్ వచ్చాయి. మరి భవిష్యత్తులో అమ్మడు చేసే పాత్రలు ఏ రేంజ్ లో క్లిక్ అవుతాయో చూడాలి.

# ఆనందంతోనే అందం.. అక్కినేని కోడలు కొత్త బ్యూటీ టిప్స్



అక్కినేని కొత్త కోడలు, హీరో నాగ చైతన్య భార్య శోభిత ధూళిపాళ ఎలాంటి డ్రెస్ వేసుకున్నా అందరినీ ఆకట్టుకుంటూ ఉంటుంది. సినీ ఇండస్ట్రీలో ఉన్నప్పుడు అందరూ మేకప్ తప్పనిసరిగా వాడుతుంటారు. కొంతమంది సౌందర్య సాధనాల కోసమే లక్షల్లో ఖర్చు పెడతారు. అయితే శోభిత మాత్రం తనకు ట్రెడిషనల్ సౌందర్య ఉత్పత్తులే ఇష్టమని, అవే తనను మరింత అందంగా ఉంచుతాయని అంటోంది. రీసెంట్ గా వోగ్ బ్యూటీ స్కోప్ తో మాట్లాడిన శోభిత తన బ్యూటీ సీక్రెట్స్, తన చర్మ సంరక్షణకు తీసుకునే జాగ్రత్తల గురించి మాట్లాడింది. ఈ సందర్భంగా శోభిత అందంగా కనిపించాలంటే ముందు మనసు ఆనందంగా ఉండాలని, అప్పుడే ముఖం మరింత అందంగా కనిపిస్తుందని, ఆత్మ విశ్వాసం కూడా మనల్ని అందంగా చూపిస్తుందని అసలైన అందం లోపల నుంచే వస్తుందని శోభిత చెప్తోంది. తాను తన చర్మ సంరక్షణ కోసం బ్యూటీ ప్రొడక్ట్స్ పై ఆధారపడనని, సాధారణంగా ఇంట్లో ఉండే వస్తువులతోనే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటానని శోభిత అంటోంది. తన చర్మం ఒక్కోసారి నార్మల్ గా, మరోసారి పొడిబారుతూ ఉంటుందని దాని వల్ల తన పెదవులు వాతావరణంతో సంబంధం లేకుండా పొడి బారుతుంటాయని చెప్పింది. మొదట్లో ఆ సమస్యను అధిగమించడానికి ఎన్నో రకాల లిప్ బామ్స్, లిప్ మాస్క్‌లు వాడానని, అయినా ఫలితం లేదని శోభిత తెలిపింది. దీంతో పెదవులకు నెయ్యి రాసుకోవడం మొదలుపెట్టానని, నెయ్యి రాసుకుంటున్న దగ్గరనుంచి తన పెదవుల్లో మార్పు మొదలైందని, అప్పట్నుంచి ప్రతీ రోజూ ఉదయం లేవగానే తాను మొదటిగా చేసే పని అదేనని శోభిత చెప్పింది. నెయ్యి రాసుకోవడం వల్ల పెదవులకు సహజంగానే తేమ అంది, మంచి రంగును అందిస్తాయని చెప్తోంది. పొడిబారిన చర్మానికి తాను కొబ్బరి నూనెను వాడతానని, దాని వల్ల దద్దుర్లు , దురద లాంటివి రావని, కొబ్బరినూనె మంచి మాయిశ్చరైజర్ గా పని చేస్తుందని శోభిత తెలిపింది. పొడిబారే చర్మతత్వం వల్ల తన జుట్టు కూడా వెంటనే పొడిబారుతుంటుందని దానిక్కూడా తాను కొబ్బరినూనెనే వాడతానని చెప్తోంది. నూనె తో కొన్ని నీళ్లు కలిపి దాన్ని జుట్టుకు స్ప్రే చేస్తే జుట్టు మళ్లీ నార్మల్ గా మారుతుందని తెలిపిన శోభిత, జుట్టుకు కొబ్బరినూనె తో మర్దనా చేసుకోవడం వల్ల తనకున్న మైగ్రేన్ సమస్య నుంచి బయటపడినట్టు తెలిపింది. తన ఐబ్రోస్ అంత ఒత్తుగా ఉండటానికి కారణం తాను చిన్నప్పటి నుంచి ఆముదం వాడటమేనని శోభిత చెప్పింది. ఎంత మేకప్ ఇష్టం లేకపోయినప్పటికీ లిప్ బామ్, ఐ లైనర్, కాటుక లేకుండా తాను ఉండలేనని, ఆ మూడు తనకు ఎంతో ఇష్టమని అంటోంది. అయితే కెమెరా ముందుకు వెళ్లినప్పుడు మాత్రం నచ్చినా నచ్చకపోయినా మేకప్ వేసుకుంటానని, అలాంటప్పుడు బ్లూ మేకప్ వేసుకోవడానికి ఎక్కువ ఇష్టపడతానని శోభిత వెల్లడించింది.

# అదే లిప్ లాక్ ఇప్పుడుంటే లాక్ చేసేదా!



మాలీవుడ్ బ్యూటీ కీర్తి సురేష్ 2.0 ని యాక్టివేట్ చేసి దూసుకుపోతుంది. స్కిన్ షో విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. సర్కారు వారి పాటతో తనలో గ్లామర్ యాంగిల్ ని ఎలివేట్ చేయడం ప్రారంభించింది. పోటీలో కొనసాగాలంటే? గేట్లు తెరవాల్సిందేనని ఆలస్యంగా రియలైజ్ అయింది. అప్పటి నుంచి చేసే సినిమాల సంఖ్యా పెరిగింది. వెబ్ సిరీస్ ల్లో సైతం నటించే అవకాశాలొస్తున్నాయి. బాలీవుడ్ దర్శకులు వెతుక్కుంటూ మరీ కళావతి కోసం దిగుతున్నారు. ప్రస్తుతం బాలీవుడ్ కెరీర్ పై ఎంతగా కాన్సంట్రేషన్ చేసి ముందుకెళ్తుందో తెలిసిందే. హిందీ సినిమాలంటే అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని గ్రహించి అన్నింటికీ ప్రిపేర్డ్ గానే ఉంది. సోషల్ మీడియాలో గ్లామర్ పిక్స్ తో గుబులు పుట్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అవకాశాలు అందుకుంటుంది. ఇదంతా నేటి కీర్తి గురించి. ఇదే కీర్తి నాలుగేళ్ల క్రితం ఇంతే తెగింపుతో ఉంటే? తెలుగులో మరెన్నో అవకాశాలు అందుకునేది. అలా కోల్పోయిన అవకాశం గురించి తాజాగా రివీల్ అయింది. నితిన్ హీరోగా నటించిన మ్యాస్ట్రో సినిమాలో ముందుగా హీరోయిన్ గా కీర్తినే తీసుకోవాలనుకున్నారుట. కానీ సినిమాలో లిప్ లాక్ ఉందనే కారణంతో ఆ ఛాన్స్ ని అమ్మడు రిజెక్ట్ చేసిందిట. అప్పటికే నితిన్ తో కీర్తి రంగ్ దేసినిమాలో నటించింది. ఇద్దరు భార్య భర్తలు పాత్ర పోషించారు. కానీ అందులో ఎలాంటి ఇంటిమేట్ సన్నివేశాలుండవ్. ఆ తర్వాత అదే హీరోయిన్ మ్యాస్ట్రోప్లాన్ చేసారు. లిప్ లాక్ సీన్ పెట్టారు. కానీ అదే లిప్ లాక్ కారణంగా కీర్తి ఎగ్జిట్ అవ్వాల్సి వచ్చింది. అదే లిప్ లాక్ ఇప్పుడుంటే కీర్తి నో చెప్పేది కాదేమో.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్‌లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓ ఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందుకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది. రింగుల జుత్తు అంతే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అవంతిక స్పీడ్ చూస్తుంటే? నటిగా తెరంగేట్రం చేయడం కోసమే ఇలా సిగ్నెల్స్ పంపించిందని తెలుస్తోంది. తల్లిదండ్రులు ఇద్దరు సినిమా రంగంలోనే కొన సాగుతున్నారు. డాడ్ డైరెక్టర్ గా..మామ్ నటిగా పని చేస్తూనే ఉన్నారు. కాబట్టి సరైన టైమ్ చూసి అవంతి కను లాంచ్ చేయడమే ఆలస్యం.

# ముంబైని వదిలేసి.. సూర్యకుమార్ కూడా గోవా వెళ్తున్నాడా?



**ముంబై-నవభూమి** టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముంబైని వదిలేసి అతను దేశవాళీ క్రికెట్‌లో గోవా జట్టు తరపున ఆడనున్నట్లు రూమర్స్ వ్యాపిస్తున్నాయి. ముంబై జట్టుకు చెందిన మరో క్రికెటర్ జైస్వాల్.. వచ్చే సీజన్ గోవా జట్టుకు ఆడనున్న విషయం తెలిసిందే. జైస్వాల్ తరహాలోనే సూర్యకుమార్ యాదవ్ కూడా వెళ్తున్నట్లు ఊహాగానాలు వినిపించాయి. అయితే ఆ వార్తలకు ముంబై క్రికెట్ సంఘం చెక్ పెట్టేసింది. ముంబై జట్టుకే ఆడేందుకు సూర్య కట్టుబడి ఉన్నట్లు ఎంసీఏ స్పష్టం చేసింది. సూర్యకుమార్ గురించి సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న రూమర్స్ గురించి తెలుసు అని ఎంసీఏ చెప్పింది. ఆ వార్తల్లో వాస్తవం లేదని ఎంసీఏ కార్యదర్శి అభయ్ హదాప్ పేర్కొన్నారు. సూర్యకుమార్‌తో ఇవాళ ఉదయం ఎంసీఏ అధికారులు ఈ అంశం గురించి చర్చించారు. గోవాకు సూర్య వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు నిరాధారమైనవని పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు అని ఎంసీఏ అధికారులు కోరారు. ప్లేయర్లకు సపోర్టు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై జట్టుకు ఆడుతున్న సూర్యకుమార్ ఇవాళ అయోధ్య రామాలయాన్ని విజిట్ చేశారు.వ్యక్తిగత కారణాల వల్ల క్రికెటర్ జైస్వాల్.. ముంబై నుంచి గోవా జట్టుకు వెళ్తున్న విషయం తెలిసిందే. జైస్వాల్ చేసిన రిక్వెస్ట్‌ను ముంబై క్రికెట్ సంఘం వెంటనే ఆమోదించింది. దీంతో 2025-26 సీజన్ నుంచి జైస్వాల్ గోవా తరపున దేశవాళీ క్రికెట్ ఆడనున్నాడు.

# అతనే నా భర్త.. నా జీవితం అతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది : మహ్‌వశ్ ఆసక్తికర పోస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమ్ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ జంట తమ వివాహ బంధానికి స్వస్తి పలికిన విషయం తెలిసిందే. గత నెల వీరికి ముంబై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. కోర్టు తీర్పుతో ప్రస్తుతం ఎవరి జీవితాల్లో వాళ్లు ముందుకు వెళ్తున్నారు. అయితే, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మహ్‌వశ్ తాజాగా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'హస్బెండ్' వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోకి చాహల్ లైక్ చేయడం ఆసక్తికరంగా మారింది.ఆ వీడియోలో మహ్‌వశ్ హిందీలో మాట్లాడుతూ.. 'నా జీవితంలోకి ఏ అబ్బాయి వస్తాడో.. అతనే నా జీవితంలో ఏకైక వ్యక్తి అవుతాడు. అతనే నాకు స్నేహితుడు. అతనే నా ప్రియుడు. అతనే నా భర్త. నా జీవితం అతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నాకు అవసరం లేని వ్యక్తులు వద్దు. ఆ సమయంలో నేను ఇతర అబ్బాయిలతో కూడా మాట్లాడలేను' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ ఆకర్షిస్తోంది. మహ్‌వశ్ షేర్ చేసిన ఈ రీల్ వీడియోని చాహల్ లైక్ చేశాడు. దీంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్ తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

నవక్రీడ

# ఐపీఎల్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి పంజాబ్ కింగ్స్.. మూడో స్థానానికి బెంగళూరు..!



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతున్నది. ప్లే ఆఫ్స్ పోరాటం ఆసక్తికరంగా మారుతోంది. నిన్నటి వరకు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రాయల్ చాలెంజర్స్ జట్టు సొంత మైదానంలో గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పాలైంది. దాంతో పాయింట్ల పట్టికలో ఆర్‌సీబీ రెండో స్థానాలు దిగజారి మూడోస్థానానికి చేరుకుంది. ఇక గుజరాత్ నాలుగో ప్లేస్‌కి చేరుకుంది. పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రమే ఇప్పటి వరకు రెండుమ్యాచుల్లో ఓటములు లేకుండా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నాయి. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ-జీటీ మధ్య బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ ఎనిమిది వికెట్ల తేడాతో ఓడిపోయింది.దాంతో అగ్రస్థానం నుంచి మూడో ప్లేస్‌కి చేరుకుంది. ఇప్పటి వరకు మూడు మ్యాచులు ఆడిన ఆర్‌సీబీ రెండు విజయాలతో నాలుగు పాయింట్లు ఉండగా.. రన్ రేట్ ం1.149తో మూడో ప్లేస్లో నిలిచింది. గుజరాత్‌లో ఆడిన మూడు మ్యాచుల్లో రెండు విజయాలు నమోదు చేసి.. నాలుగు పాయింట్లు, ం0.807 రన్ రేట్ ఉన్నది. ఇక పంజాబ్ కింగ్స్ ఆడిన రెండు మ్యాచుల్లో రెండు విజయాలతో ఆ జట్టు ఖాతాలు నాలుగు పాయింట్లు ఉండగా.. ం1.485 రన్ రేట్ ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు పాయింట్లు ఆ జట్టు ఖాతాలో ఉండగా.. ం1.320 రన్‌రేట్‌తో రెండోస్థానంలో ఉన్నది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**